సూర్య
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
శనివారం | 04 మే 2024 | పేజీలు 16

## ఫెసిలిటేషన్ సెంటర్లలో

# పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోండి

- జిల్లా ఎన్నికల అధికారి/ జిల్లా కలెక్టర్ జి.సృజన



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ జి.సృజన

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** మే 13వతేదీ జరుగున్న సార్వత్రిక ఎన్నికలలోల ఎన్నికల విధులు నిర్వహించనున్న అధికారులు,సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకునేందుకు అన్ని నియోజకవర్గాల్లో ఫెసిలిటేషన్ సెంట్లరు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి/ జిల్లా కలెక్టర్ జి.సృజన శుక్రవారం తెలిపారు. మే 6వతేదీ నుంచి 8వతేదీ వరకు అన్ని నియోజకవర్గాల్లో ఏర్పాటు చేస్తున్న ఫెసిలిటేషన్ సెంటర్లలో ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులు, సిబ్బంది పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవాలన్నారు. అన్ని రకాల ఎన్నికల విధుల్లో ఉన్న పోలింగ్ సిబ్బంది మిగతా 2లో



ప్రసంగిస్తున్న నారా లోకేష్

- ప్రజల కష్టాలు,కన్నీళ్ళ నుంచే మేనిఫెస్టో
- జగన్‌ని వదిలిపెట్టం-చట్ట పరిధిలో తప్పులకు చర్యలు
- మైనార్టీలను గుండెల్లో పెట్టుకుంటాం
- అటెండర్ నుండి గ్రూప్-1 వరకు ఒకే నోటిఫికేషన్
- నంద్యాల యువగళం సభలో టీడీపీ యువనేత నారా లోకేష్

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** రాయలసీమలో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేస్తామని టీడీపీ యువనేత నారా లోకేష్ అన్నారు. జగన్ మూడు ముక్కల రాజధానితో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారన్నారు.మూడు రాజధానులైన కర్నూలులో ఒక ఇటుక వేయలేదని, అమరావతిని సర్వనాశనం చేశారన్నారు . విశాఖలో రూ. 500 కోట్లతో ప్యాలెస్ కట్టుకున్నారన్నారు.అదే డబ్బుతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయవచ్చునన్నారు. ప్రజల కష్టాలు కన్నీళ్ళ నుంచే కూటమి మేనిఫెస్టో విడుదల చేశామన్నారు.జగన్‌ను వదలి పెట్టే ప్రసక్తే లేదని,చట్ట పరిధిలో మిగతా 2లో



ఎంపి, ఎమ్మెల్యే అభ్యర్థులు బైరెడ్డి శబరి, ఫరూక్‌లను గెలిపించాలని కోరుతున్న నారా లోకేష్

## సీమ పెండింగ్ ప్రాజెక్టులు

# పూర్తి చేస్తాం



నంద్యాల కౌన్సిలర్లతో మాట్లాడుతున్న నారా లోకేష్



యువగళం సభకు హాజరైన యువత



యువతతో లోకేష్ సెల్ఫీ

## భూ హక్కు చట్టం

# రైతులకు పెను శాపం



**డోన్,మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం రైతుల భూములను కాజేయ డానికి పన్నాగం పన్నిందని అందుకే ల్యాండ్ టైట్లింగ్‌యాక్ట్(భూహక్కుచట్టం) అమలు చేస్తోందనిడోన్ బిజెపి, జనసేన, టిడిపి ఉమ్మడి అభ్యర్థి కోట్ల జయసూర్య ప్రకాశ్ రెడ్డి ఆరోపించారు. మిగతా 2లో

- జాగ్రత్త పడకపోతే భారీ ప్రమాదం
- అధికారంలోకి వస్తే రద్దు చేస్తాం
- డోన్ టిడిపి అభ్యర్థి కోట్ల సూర్య

## కర్నూలు నగర అభివృద్ధి

# కాంగ్రెస్‌తోనే సాధ్యం

- కర్నూలు పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి పిజి. రాంపుల్లయ్య యాదవ్

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** కర్నూలు నగర అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమని కర్నూలు పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పీజీ రాంపుల్లయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం నగరంలోని 8వవార్డు దండిగేరిలో లక్కీటు పీజీ రాంపుల్లయ్య యాదవ్, కర్నూలు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జిలానీబాషతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే కర్నూలు ప్రజలకు అభివృద్ధి ఏమిటో చూపిస్తామన్నారు. మిగతా 2లో



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న పీజీ రాంపుల్లయ్యయాదవ్

## కర్నూలు ప్రజలకు ఎల్లప్పుడూ

# అండగా ఉంటా..టీజీ.భరత్

- టీజీ భరత్‌తో కలిసి ప్రచారంలో పాల్గొన్న బీటీ నాయుడు,తిక్కారెడ్డి



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న టీజీ భరత్

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** కర్నూలు ప్రజల ఆశీర్వాదంతో గెలిచి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టీజీ భరత్ అన్నారు. శుక్రవారం నగరంలోని ఎన్ఆర్.పేటలో ఆయన టీజీ భరత్ భరోసా యాత్ర కార్యక్రమం చేపట్టారు.ఈ యాత్రలో ఎమ్మెల్సీ బీటీనాయుడు, కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షుడు తిక్కారెడ్డి పాల్గొన్నారు.టీజీ భరత్‌తో కలిసి ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. మిగతా 2లో

సూర్య



# సీమ పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేస్తాం

(మొదటి పేజి తరువాయి)

తప్పులకు చర్యలు తప్పవన్నారు. మైనార్టీలను గుండెల్లో పెట్టకుంటామన్నారు. తెలుగుదేశం అధికారంలోకి వచ్చిన తర్వాత అటెండర్ నుంచి గ్రూప్ – 1 వరకు ఒకే నోటిఫికేషన్ విడుదల చేస్తామని స్పష్టం చేశారు. యువగళం ఎన్నికల సమరభేరిలో భాగంగా ఆయన శుక్రవారం నంద్యాలలో నిర్వహించిన యువగళం సభలో పాల్గొన్నారు. పట్టణంలోని రాణి మహారాణి మైదానంలో జరిగిన యువగళం సభకు ప్రముఖ జర్నలిస్టు షేక్ నిజాం వ్యాఖ్యతగా వ్యవహరించారు. నారా లోకేష్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 3132 కిలో మీటర్ల పాదయాత్రలో ప్రజల కష్టాలు, కన్నీళ్ళను చంద్రబాబు, పవన్‌కు చెప్పానన్నారు. కూటమి మేనిఫెస్టోకు బీజేపీ అమోదం లేదన్న వాదనను తిప్పి కొట్టారు. జాతీయ పార్టీగా బీజేపీకి మేనిఫెస్టో ఉంటుందన్నారు. ఎన్‌డిఏ మిత్ర పక్షాలు ఉన్న చోట ప్రత్యేక మేనిఫెస్టో ఉంటుందన్నారు. బీజేపీ అగ్రనేతలు ఇప్పటికే స్పష్టం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఆంధ్రులారా మనకు ఆత్మ గౌరవం, పట్టుదల లేవా, రాజధానిని నిర్మించుకోలేమా ఎన్నాళ్ళు కులం, మతం పేరుతో చీలికలు మనందరం గర్వ పడేలా రాజధానిని నిర్మించుకుందామని కోరారు. ఎన్నికల్లో 40 లక్షల మంది తొలిసారి ఓటర్లుగా ఉన్నారన్నారు. యువత ఓటుపైనే రాష్ట్ర భవిష్యత్తు ఆధారపడిందన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలి సంతకం మెగా డిఎస్సీ పైనే ఉంటుందన్నారు. ఐదేళ్ళలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేస్తామన్నారు. టీడీనీ అధికారంలో ఉన్నప్పుడు జగన్‌ను ఇబ్బంది పెట్టలేదన్నారు. జగన్ ఏ తప్పు చేయని చంద్రబాబును 53 రోజులు జైలులో పెట్టారన్నారు. జగన్‌ను వేటాడేందుకే సింహంలా చంద్రబాబు బయటకు వచ్చారన్నారు. ప్రజల తరుపున పోరాడిన తనపై 53 కేసులు పెట్టారన్నారు. నెల రోజుల తర్వాత అప్పుల అప్పారావు తాడేపల్లిలో ముసుగు వేసుకొని పడుకోవడం ఖాయమన్నారు. వాజ్‌పేయి హాయాంలో 2014లో బీజేపీతో కలసి పని చేశామని, మైనార్టీలు ఏనాడైనా ఇబ్బంది పడ్డారా అని ప్రశ్నించారు. నంద్యాలలో అబ్దుల్‌సలాం కుటుంబం వేధింపులు తాళలేక ఆత్మహత్య చేసుకుందన్నారు . పలమనేరులో మిస్బాను ఆత్మహత్యకు ప్రేరేపించారన్నారు. రాష్ట్రంలో వేలాది ఎస్సీ, ఎస్టీలపై దాడులు జరిగాయన్నారు. ఒక మైనార్టీ బాలికపై అత్యాచారం జరిగితే భయపడి నిందితుడు ఆత్మహత్య చేసుకున్నాడన్నారు సిఎఎ బిల్లులకు వైసీపీ ఎంపిలు ఓట్లు వేశారన్నారు. వంద రోజుల్లో గంజాయిపై ఉక్కు



ప్రముఖ జర్నలిస్టు షేక్ నిజాంతో చర్చాగోష్ఠిలో పాల్గొన్న నారా లోకేష్

పాదం మోపుతామన్నారు. రాష్ట్రంలో అనంత బాబు, విజయ సాయి, జగన్ కలసి గంజాయిని అరకులో పండించి అమ్ముతున్నారన్నారు. ఎమ్మెల్సీ దళిత డ్రైవర్‌ను చంపి శవాన్ని డోర్ డెవలరీ చేశారన్నాఉ. ప్రజల ఆస్తులను కొట్టేసేందుకు జగన్న కుట్రకు తెరలేపారన్నారు. ఇప్పటికే ప్రభుత్వానికి చెందిన సచివాలయం, అసెంబ్లీ, తదితర వాటిని తాకట్టుపెట్టారన్నారు. మన భూములను తాకట్టు పెట్టేదుకు ప్రయత్నిస్తున్నారన్నారు. యాక్ట్‌లు అనేక ఇబ్బందులు ఉన్నాయన్నారు. ఎన్నికల్లో పొరపాటున ఓటు వేస్తే ప్రజల ఆస్తులకు రక్షణ ఉండదన్నారు. చంద్రబాబు 5 కోట్ల మందిని ఒప్పించి రాజధానిగా అమరావతిని నిర్ణయించారన్నారు. పరిశ్రమలతో 6 లక్షల మందికి ఉద్యోగాలు వచ్చాయన్నారు. 15 లక్షల కోట్ల పెట్టుబడితో 35 లక్షల ఉద్యోగాలు కల్పించేలా ఒప్పందం చేసుకున్నామన్నారు. 2019లో ఒక అవకాశం మాయలో పడి ప్రజలు మోసపోయారన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఒక పరిశ్రమ, ఉద్యోగం, సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేశారా అని ప్రశ్నించారు. మొదటి హామీ 20 లక్షల ఉద్యోగాల బాధ్యత తీసుకుంటామన్నారు. నంద్యాల ప్రశాంతత కోసం ఫరూక్, శబరిలను గెలిపించాలని కోరారు. నందీశ్వరుడు తపస్సు చేసిన నేల నంద్యాల అన్నారు. నరసింహారావును ప్రధానిని చేసిన గడ్డ అన్నారు. తె లుగుదేశం హాయాంలో రూ. 1500 కోట్లతో అభివృద్ధి చేశామన్నారు. ఎంపి కల్తీ విత్తనాలతో రైతులు నష్టపోయారన్నారు. ఎంపి అభ్యర్థి శబరి డాక్టరని నంద్యాల గళాన్ని పార్లమెంట్‌లో వినిపిస్తారన్నారు. ప్రశాంతతకు మారుపేరైన నంద్యాలలో ఐదేళ్లలో 15 హత్యలు జరిగాయన్నారు. మాజీ మంత్రి ఫరూక్ మంచి నేత అని పార్టీ ఆవిర్భావం నుంచి ఉన్నారని గుర్తు చేశారు.

# భూ హక్కు చట్టం రైతులకు పెను శాపం

(మొదటి పేజి తరువాయి)

ఆయన శుక్రవారం డోన్ మండలంలోని ఎద్దుపెంట, తాడూరు, ప్యాపిలి మండలం గోపాలనగరం, జలదుర్గం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు.ఆయా సభల్లో కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ రైతులపై ప్రభుత్వం భూహక్కు చట్టాన్ని రుద్దుతోందని మండిపడ్డారు.రాష్ట్రంలోని భూములనుస్వాధీనం చేసుకోవాడానికి అన్నట్లుగా భూములను సర్వే చేసి ఆయన బొమ్మతో కూడిన రాళ్లను పాతుకోవడం, పట్టాదారు పాసు పుస్తకాలపై తన ఫోటో ముద్రించడం వంటి చర్యలు చేపట్టాడని ఆయన ఆరోపించారు. రైతులు ఇపుడు జాగ్రత్త పడి వైసిపిని ఓడిరచకపోతే మరో అయిదేళ్లలో రైతుల భూమి మొత్తం వైసిపి నేతల ఖాతాలో చేరుతుందని ఆయన స్పష్టం చేశారు. అప్పుల కోసం ప్రభుత్వ భూములను తాకట్టు పెట్టారని ఆయన మళ్లీ గెలిస్తే సంక్షేమ పథకాల కోసం ప్రైవేటు ఆస్తులు తాకట్టు పెట్టాల్సిన పరిస్థితి ఉందని వెల్లడిరచారు. రైతులు జాగ్రత్త పడాలని సూచించారు. అలాగే గ్రామ పంచాయితీ నిధులను దారి మళ్లించడం ద్వారా గ్రామాల అభివృద్ధి సాధ్యం కాలేదని విమర్శించారు.గ్రామీణ ప్రాంతాల్లో మౌళిక సదుపాయాలు లేకపోవడం వల్ల తాగునీటి సౌకర్యానికి కూడా నోరుకోకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే మురుగునీటి పారుదల సౌకర్యం లేకపోవడం వల్ల దోమలు విపరీ తంగా పెరిగిపోయి ప్రజలు రోగాల బారిన పడుతున్నారని దుయ్యబట్టారు. వైఎస్ జగన్‌కు ప్రజలంటే ఏ మాత్రం గౌరవాభిమానాలు లేవని కోట్ల అన్నారు. చంద్రబాబు ఆధ్వర్యంలో తెలుగుదేశం ప్రభుత్వం వస్తే భూ హక్కు చట్టాన్ని రద్దు చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే గ్రామీణ ప్రాంతాలకు చెందిన నిధులు ఆయా గ్రామాలకు కేటాయిస్తామని తెలిపారు. ముఖ్యమంత్రిగా ఆయన ప్రమాణ స్వీకారం చేసిన తరువాత మొదటి సంతకం ప్రభుత్వ ఉపాధ్యాయ ఖాలీల భర్తీ కోసం, భూ హక్కు చట్టం రద్దు చేస్తూ రెండవ సంతకం చేస్తారని ఆయన తెలిపారు. గ్యాస్ సిలిండర్ ధర పేద ప్రజలకు మించిన భారంగా మారడంతో ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా అందజేస్తామని తెలిపారు. అమ్మకు వందనం పేరుతో ఇంట్లో ఎంత మంది విద్యార్థులు ఉంటే వారందరికీ ఏడాదికి రూ.15వేలు అందిస్తామన్నారు. రైతులకు ప్రతి ఏటా రూ.20వేల ఆర్థిక సహాయం, నిరుద్యోగులకు రూ.3వేల నిరుద్యోగ భృతి వంటి సంక్షేమ పథకాలు అందజేస్తామని పేర్కొన్నారు. ఇక నియోజకవర్గ విషయానికి వస్తే సిమెంటు నగర్ సిమెంటు కర్మాగారంలో స్థానికులకు ఉద్యోగా లిప్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. మూడు మండలాల్లో సాగు, తాగు నీటికి శాస్వత పరిష్కారం చూపుతానని ఆయన ప్రజలకు వివరించారు. తెలుగుదేశం ప్రభుత్వం వస్తేనే గ్రామాలు వికసిస్తాయని ఆయన తెలిపారు. డోన్ నియోజకవర్గం నుంచి తనను నంద్యాల ఎంపిగా బ్కెరెడ్డి శబరిని గెలిపించాలని ఆయనప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ ప్రచార కార్యక్రమాల్లో ఆయా గ్రామాల నాయకులు, బిజెపి, జనసేన టిడిపి నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**టిడిపిలో చేరిన తాడూరు వైసిపి అభిమానులు:**

డోన్ మండలం తాడూరు గ్రామానికి చెందిన సుమారు 60 కుటుంబాల వారు వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. వారిని కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. తెలుగుదేశం పార్టీపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయబోమని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు.

ఫెసిలిటేషన్ సెంటర్లలో

# పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోండి

(మొదటి పేజి తరువాయి)

పోస్టల్ బ్యాలెట్ కోసం ఇప్పటి వరకు 20,365మంది దరఖాస్తు చేసుకోవడం జరిగిందన్నారు. వారందరికీ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఫెసిలిటేషన్‌సెంటర్లలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఏర్పాటు చేశామన్నారు. ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు కేంద్రాలు నిర్వహించబడతాయన్నారు. ఇందులో ఎసెన్షియల్ సర్వీసెస్‌కు సంబంధించిన ఉద్యోగులు 1,604మంది, ఇతర జిల్లాలకు చెందిన ఉద్యోగులు 3,281మంది, పీవోలు, ఏపీవోలు, ఓపీవోలు, పోలీసులు తదితర ఎన్నికల సిబ్బంది 15,480మంది ఉన్నట్లు తెలిపారు.

## కర్నూలు ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటా: టీజీ భరత్

(మొదటి పేజి తరువాయి)

టీడీపీని గెలిపించాలని నాయకులు కోరారు. అనంతరం టీజీ భరత్ మాట్లాడుతూ వైసీపీ అరాచక పాలనను చూసిన ప్రజలు తమను ఆశీర్వదించేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఐదేళ్లపాటు నరకం చూసిన ప్రజలు తెలుగుదేశం పార్టీ విజయాన్ని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు చెప్పారు. ఒక్క అవకాశం అని అధికారంలోకి వచ్చిన వైసీపీ మళ్లీ అధికారం అడగటానికి వీలు లేకుండా అరాచక పాలన సాగించిందని మండిపడ్డారు. నగరంలోని ఏ వార్డుకు వెళ్లినా తనకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందన్నారు. తమ పార్టీ మేనిఫెస్టో వల్ల ప్రజల జీవితాలు బ్రహ్మాండంగా బాగుపడతాయన్నారు.. దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో చంద్రబాబునాయుడు ప్రజల కోసం సంక్షేమ పథకాలు అమలు చేయబోతున్నట్లు తెలిపారు. రానున్న ఎన్నికల్లో కూటమి భారీ విజయం సాధిస్తుందన్నారు. కర్నూలు ప్రజల మద్ధతుతో తాను గెలిచి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్‌చార్జి దాశెట్టి శ్రీనివాసులు, కౌశిక్, నాగేంద్రసింగ్, శంకర్‌సింగ్, అనురాధ, చంద్రశేఖర్, సాయి, విజయ్, చంద్రకాత్, లక్ష్మన్న, అన్వర్, ప్రవీణ్, వినోద్, సునిల్, నవీన్, తిరుమల్‌నాయుడు, బషీరున్, మణిప్రకాష్, భాస్కర్, పుల్లయ్యనాయుడు, సాయత్‌బీ, వెంకటేశ్వర్లు, మద్దిలేటి, భవానిశంకర్ పాల్గొన్నారు.

## కర్నూలు నగర అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

(మొదటి పేజి తరువాయి)

కర్నూలు ప్రజలు పడుతున్న తాగునీటి సమస్యకు శాశ్విత పరిష్కారం చూపుతామన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు తమ ఓటును హస్తం గుర్తుకు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అనంతరత్నం, సత్యనారాయణగుప్త, వెంకటసుజాత, లోకనాథ్‌యాదవ్, ప్రదీప్‌యాదవ్, షేక్‌మాలిక్‌బాష పాల్గొన్నారు.

శ్రీశైల దేవస్థానం వైద్యశాలకు

# వివిధ పరికరాలు అందజేత

**శ్రీశైలం,మేజర్ న్యూస్:**

శ్రీశైల దేవస్థానం వైద్యశాలకు ఐ.వి.ఆర్. కృష్ణంరాజు,మేనేజింగ్ డైరెక్టర్, హెచ్.ఇ.ఎస్. ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్,హైదరాబాద్ వారు వివిధ వైద్య పరికరాలను విరాళంగా సమర్పించారు.వాటిలో వెంటిలేటర్–1,డిఫిబ్లేటర్–1,కార్డిక్ మానిటర్–2,బైపాప్ మిషన్ –2, ఇన్ఫ్యూషన్ పంపులు–2 లను ఈవో డి.పెద్దిరాజుకు అందజేశారు.కాగా వీటిని అత్యవసర చికిత్స నిమిత్తం గుండెకు సంబంధించిన పరీక్షలు చేయవచ్చునని,వాటి విలువ సుమారురూ.16 లక్షలకు పైగా ఉంటుందని దాతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వసతివిభాగం సహాయ కార్యనిర్వహణాధికారిఐ.ఎన్.వి. మోహన్,ప్రజాసంబంధాల అధికారి టి.శ్రీనివాస రావు,పర్యవేక్షకులు అయ్యన్న,సహాయ ప్రజాసంబంధాల అధికారి ఎన్.శివారెడ్డి,దేవస్థాన వైద్యశాలలో విధులు నిర్వహిస్తున్న అపోలో డాక్టర్లు పి.సాయికిషన్,పి. శశిధర్,సంబంధిత గుమాస్తా కె. నాగేంద్రం,దేవస్థానం వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



శ్రీ వాసవీ మాత దేవాలయంలో

# 102 మంది మహిళలతో లక్ష కుంకుమార్చన

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైలం ప్రాజెక్టులోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శుక్రవారం 102 మంది మహిళలచే లక్ష కుంకుమార్చనను శాస్త్రోక్తంగా జరిపించారు.శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారి ప్రతిష్ఠ చేసి 40 వసంతాలు పూర్తి అయిన సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి కుమార్తె బుడ్డా మేఘనా రెడ్డి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఆలయ కమిటీ తరపున ఆమె సన్మానించారు.ఆవోపా, యువజన సంఘం,మహిళ విభాగం సభ్యులు పాల్గొన్నారు.



FORMAT C-1
(For Candidate to publish in news papers, TV)

**Declaration about Criminal Cases**
(As per the judgment dated 25th September, 2018 of Hon'ble Supreme court in WP (Civil) No.536/2011 (public interest foundation and Ors Vs. Union of India & Anr.)

Name of the Address of the Candidate: BUTTA RENUKA,
**W/o Butta Siva Neelakanta,**
**H.No.1/2355-11, Silpa Estate,**
**Near Ayyappa swamy Temple,**
**Yemmiganur 518 360**
**Kurnool Dist.**

Name of the Political Party: Yuvajana Sramika Rythu Congress Party

Name of the Election: 2024 General Elections

Name of the Constituency **: 144 Yemmiganur Assembly**

| Sl. No | Pending criminal Cases | | | Details about the cases of conviction for criminal offences | |
|---|---|---|---|---|---|
| | Name of the court | Case No. and status of the case | Section(s) of Acts concerned and brief description of offence(s) | Name of the court & Date(s) of order(s) | Description of offences and punishment imposed |
| 1 | Judicial First Class Magistrate court, Kurnool | Crime No. 61/2014 Pending | U/Sec. 171(F)& 188 of IPC | Nil | Nil |
| 2 | Economic Offences Court, Hyderabad | CC 55,58 and 59 of 2016 before Economic Offences Court, Hyderabad | Section 276 CC Income Tax Act, 1961 | Nil | Nil |

**sd/s.mt BUTTA RENUKA**
Yemmiganuru Constituency
**144- Yemmiganur Assembly**

# అభివృద్ధి కావాలంటే టిడిపి గెలవాలి

**వైసీపీ పార్టీని చిత్తుగా ఓడిస్తేనే ఎమ్మిగనూరుకు మంచి రోజులొస్తాయి**
**ఎన్డీఏ కూటమి అభ్యర్థి డాక్టర్ బీవీ జయనాగేశ్వరరెడ్డి**
**బీవీ సమక్షంలో 400మంది టీడీపీలోకి భారీ చేరికలు**



బీవీ సమక్షంలో టీడీపీలో చేరుతున్న దృశ్యం

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో పాటు ఎమ్మిగనూరు నియోజకవర్గం అభివృద్ధి జరగాలంటే తప్పనిసరిగా తెలుగుదేశం పార్టీ గెలవాల్సిందే అని ఎన్డీఏ కూటమి టిడిపి అభ్యర్థి డాక్టర్ బీవీ జయనాగేశ్వరరెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన నివాసంలో ఎమ్మిగనూరు పట్టణంలోని 31వ వార్డు టీడీపీ ఇంచార్జి దేవేంద్ర, సోడాలా శ్రీను, పట్టా నాగరాజుల ఆధ్వర్యంలో హరి, శ్రీకాంత్, చిన్నరాముడు, రాజశేఖర్ వారి అనుచరులు దాదాపు 400 మంది బీవీ సమక్షంలో టీడీపీలో చేరారు. అలాగే ఎమ్మిగనూరు మండలం కోటేకల్ గ్రామానికి చెందిన 60 కుటుంబాలు స్థానిక టీడీపీ నాయకులు మాజీ ఎంపీపీ శంకరయ్య, ఖాజాల ఆధ్వర్యంలో బీవీ సమక్షంలో టీడీపీలో చేరారు. పార్టీలో చేరిన కండువాలు వేసి వారిని సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా బీవీ మాట్లాడుతూ జగన్ పాలనలో అన్ని రంగాల్లో వెనుకబడి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని ధరలు పెరిగిపోవడంతో సామాన్య ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు తెలిపారు. మళ్లీ రాష్ట్ర ప్రగతి సాధించాలన్నా.. ప్రజల కష్టాలు తీరాలన్నా.. చంద్రబాబు వంటి సమర్థ నాయకుడికి పట్టం పట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు చేసిన ఎమ్మిగనూరు అభివృద్ధి గురించి వివరించారు. గత ఎన్నికల్లో మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి జగన్ ని ఈసారి ప్రజలంతా చిత్తుగా ఓడించి ఇంటికి పంపాలని, మళ్ళీ చందన్నను అధికారంలోకి రప్పించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీవీ జయనాగేశ్వరరెడ్డి పిలుపునిచ్చారు. అనంతరం పార్టీలో చేరిన వారు మాట్లాడారు. రాష్ట్రంలో సుపరిపాలన రావాలంటే టీడీపీతోనే సాధ్యమవుతుందని, చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలకు ఆకర్షితులై తాను పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. ఎమ్మిగనూరులో బీవీ గెలుపుకు సైనికుల్లా పనిచేసి విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# శ్రీశైలంలో మల్లన్నకు వైభవంగా ఊయల సేవ

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** లోక కళ్యాణం కోసం శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున శ్రీస్వామి, అమ్మ వార్లకు శుక్రవారం రాత్రి ఊయల సేవను వైభవంగా నిర్వహించారు.ప్రతి శుక్రవారం, పౌర్ణమి,మూల నక్షత్రం రోజులలో ఈ ఊయలసేవ జరిపించబడుతోంది.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోక కల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించి మహా గణపతి పూజ అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామి, అమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడశోపచార పూజ జరిపించి తరువాత చివరగా ఊయలసేవ జరిపించారు. ఊయలసేవను పురస్కరించుకుని శ్రీస్వామి,అమ్మవార్లకు విశేషంగా పుష్పాలంకరణ,పుష్పార్చనలు జరిపించబడుతాయి.పుష్పాలంకరణకు గాను పలుపుష్పాలు వినియోగించడం జరిగింది.



# విద్యతోనే బంగారు భవిష్యత్తు

**-ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బుచ్చయ్య**




**శ్రీశైలం,మేజర్ న్యూస్:** విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుంటే ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చని,విద్యతోనే బంగారు భవిష్యత్తు ఉంటుందని శ్రీశైలం ప్రాజెక్టు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.బుచ్చయ్య అన్నారు.శుక్రవారం కళాశాలలో విద్యార్థులు ప్రిన్సిపల్ అధ్యక్షతన ఫేర్వెల్ పార్టీని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీశైలంలో ఘనంగా ప్రపంచ పాత్రికేయ స్వేచ్ఛ దినోత్సవం

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** ప్రపంచ పాత్రికేయ స్వేచ్ఛ దినోత్సవాన్ని శ్రీశైలం ప్రాజెక్టు కాలనీలో ప్రజా రాజకీయ సంఘాల వారు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సీనియర్ విలేకరి,సూర్య దినపత్రిక విలేకరి విజయ్ రాయల్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఐఎఫ్టియు ఉమ్మడి కర్నూలు జిల్లా అధ్యక్షులు వై.ఆశీర్వాదం,బిజెపీ మండల ప్రధాన కార్యదర్శి సొమిశెట్టి మల్లికార్జున రావు మాట్లాడుతూ..ప్రపంచ పాత్రికేయ దినోత్సవం సందర్భంగా ఐక్యంగా పాత్రికేయులు తమ హక్కుల కోసం పోరాటం చేయాలని భారత రాజ్యాంగంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పాత్రికేయులకు కొన్ని హక్కులు కల్పించారన్నారు. అయితే ఆ హక్కులను బూర్జువాపెట్టుబడిదారీ వ్యవస్థ పాత్రికేయుల హక్కులను కాలరాసే విధంగా పాలకవర్గం అనుచివేసే దిశగా వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.పాత్రికేలందరూ ఐక్యంగా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో విలేఖర్లు బసవరాజు,మల్లారెడ్డి, అప్పారావు,రేడియం జాన్ తదితరులు వున్నారు.

# మండలంలో అకస్మాత్తుగా ప్రత్యక్షమైన ఎంపీ..అవాకైనా కార్యకర్తలు

**గతంలో మండలానికి ఎప్పుడు రాని వైనం**
**కార్యకర్తల్లో చర్చనీయాంశంగా మారిన పర్యటన**
**మండలంలో సుడిగాలి పర్యటన**



**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** ఈనెల 13వతేదీ జరగబోయే పార్లమెంటు అసెంబ్లీ జరగబోయే ఎన్నికల్లో భాగంగా నంద్యాల పార్లమెంటు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోచ బ్రహ్మానంద రెడ్డి తాగాలి మరి మండలంలోని కార్యకర్తల సమావేశానికి ప్రత్యక్షం కావడంతో కార్యకర్తలుగతంలో ఐదు సంవత్సరాల కాలంలో పార్లమెంట్ సభ్యులుగా ఉన్నా కూడా పార్టీ జరిపే ఏ సమావేశాల్లో కూడా మండలంలో గతంలో ఎమ్మెల్యే గంగుల విజయేంద్ర రెడ్డి అభివృద్ధి కార్యక్రమాల్లోపాల్గొన్న ఎంపీ మాత్రం ఎక్కడ కూడా కనబడలేదు ఈయన మండలంలోని పలు గ్రామాల్లో అకస్మాత్తుగా ప్రత్యక్షం కావడంతో కార్యకర్తలు శుక్రవారం మండలంలోని పెద్ద భోజనం మద్దూరు చాగలమర్రి చిన్న భోజనం చింతలచెరువు పెద్ద వంగలి ఏలూరు ముత్యాలపాడు చెట్టు వీడు దేవనబెంట కొత్తపల్లె తదితర గ్రామాల్లో సుడిగాలి పర్యటన నిర్వహించి ఆయా రామ వైసీపీ నాయకులు కార్యకర్తలతో సమావేశాలు ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థుల విజయం కోసం కార్యకర్తలు నాయకులు అందరూ కలిసికట్టుగా కృషి చేసి భారీ మెజార్టీ దిశగా గెలిపించాలని ఆయన కార్యకర్తలు నాయకులను కోరారు. జిల్లా జే సి ఎస్ కోఆర్డినేటర్ షేక్ బాబులాల్ మండల కన్వీనర్ కుమార్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు దస్తగిరి పత్తి నారాయణ, శేషు రమేష్,ఉపసర్పంచ్ మహమ్మద్ సోహెల్ మండల ఉపాధ్యక్షులు ముల్లా రఫీ,యమా నర్సింహారెడ్డి బాలకృష్ణారెడ్డి రమణారెడ్డి వెంకటరామిరెడ్డి చిన్న నాయుడు బొల్లవరం శ్రీనివాసరెడ్డి కందుల వెంకటరామిరెడ్డి కందుల హనుమంత రెడ్డి, దాని రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, ఎద్దుల లక్ష్మారెడ్డి, ఎంపీటీసీ రాజేశ్వరి, రాధిక,బచ్చు సుబ్రహ్మణ్యం, బంగారు షరీఫ్, పుల్లయ్య, వరికుడి సుబ్బరాయుడు, ప్రభు కాంతయ్య చాంద్బాషా గుర్రప్ప, చిన్న బికారి మహబూబ్ బాషా పెయింటర్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలి.. భూమా కిషోర్ రెడ్డి

**ఆళ్లగడ్డ,మేజర్న్యూస్ :**వైసిపి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని తాలూకా వైసిపి నాయకులు భూమా కిషోర్ రెడ్డి ఓటర్లను కోరారు.శుక్రవారం మండలంలోని డి కొట్టాల గ్రామానికి చెందిన సుమారు 15 కుటుంబాలు టిడిపిని వీడి వైసీపీ నాయకుడు భూమా కిషోర్ రెడ్డి సమక్షంలో వైసిపి పార్టీలో చేరారు. గ్రామానికి చెందిన తలపురి రఘురామిరెడ్డి, పగిడాల వీరారెడ్డి, పీక్కిలి సూరి, మంగలి నారాయణ, మంగలి నరేష్ మంగలి నరసింహ, యర్రం నరసింహ రెడ్డి, పిక్కిలి దస్తగిరి, గారితో పాటు 10 కుటుంబాలకు చెందినవారికి వైసీపీ నాయకుడు భూమా కిషోర్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే గ్రామంలో అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ఇంటింటి ప్రచార నిర్వహించి ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి ఎంపీ అభ్యర్థి, ఎమ్మెల్యే అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం ఆయన పాత కందుకూరు గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గంధం భాస్కర్ రెడ్డి, అంబటి మహేశ్వర రెడ్డి, భూమా వీరభద్ర రెడ్డి పలువురు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



వైసీపీలో చేరిన దృశ్యం

# వైసిపిని వీడి టీడీపీలో చేరికలు

**టీడీపీలో చేరిన రామిరెడ్డి పల్లి గ్రామ వైసీపీ నాయకులు, కార్యకర్తలు**



**బనగానపల్లె,మేజర్ న్యూస్:** బనగానపల్లె తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన చేరికల కార్యక్రమంలో బీసీ జనార్ధన్ రెడ్డికి మద్దతుగా బనగానపల్లెనియోజకవర్గంలోనిసంజామల మండలం, రామి రెడ్డి పల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు మంచాల వీర ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో.కౌలుపల్లె చెంద్రాయుడు, రెడ్డెం రామిరెడ్డి,రెడ్డెం జగన్మోహన్‌రెడ్డి,రెడెంమహేశ్వర రెడ్డి,పేట పుల్లయ్య, కౌలుపల్లె కిట్టు, ఉప్పలపాటి సుబ్బారాయుడు, చాకలి ప్రసాద్, తిరుమలప్పగారి గుర్రప్ప, టి.శివన్న, చిక్కేపల్లె రవి, అంపినేని వెంకటేశ్వర్లు, నాగేశ్వర రావు, సొగల రాముడు,మన్నెల విజయ్, బిరుసంటి ఓబన్న, బిరుసంటి నడిపి ఓబులేసు తదితర కుటుంబాలు వైసిపిని టీడీపీలో చేరారు.ఈ సందర్భంగా చేరిన నాయకులు మాట్లాడుతూ బనగానపల్లె నియోజకవర్గం అభివృద్ధి బాట పట్టాలి అంటే అది బీసీ జనార్దన్ రెడ్డితోనే సాధ్యమని వైసిపిని వీడి టీడీపీలో చేరడం జరిగింది అని తెలిపారు. వచ్చే ఎన్నికలలో తప్పకుండా బీసీ జనార్ధన్ రెడ్డిని గెలిపించుకుంటామని తెలిపారు. అనంతరం బీసీ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం మరియు గౌరవం కల్పిస్తాము అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలొ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, బీసీ అభిమానులు పాల్గొన్నారు.

# తెలుగుదేశంతోనే అభివృద్ధి సాధ్యం.. మాండ్ర శివానందరెడ్డి

**పాములపాడు, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని నంద్యాల పార్లమెంట్ ఇన్చార్జి మండల శివానందరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన ఇస్కాల చెలిమిళ్ళ లింగాల గ్రామాలలో ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలతో డబ్బులు వేస్తున్నామని ఒకపక్క వేస్తూ ఒకపక్క దానికి నాలుగింతలు డబ్బులు లాక్కుంటున్నారని ఎద్దేవా చేశారు అప్పుచేసి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనుడు ఈ ముఖ్యమంత్రి అని అన్నారు. మద్యపానం నిషేధం చేస్తానని అదే మద్యాన్ని ప్రజలకు నాసిరకం అందిస్తున్నారని అన్నారు నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చాక మహిళలకు ఉచిత బస్సు సంవత్సరానికి సిలిండర్లో ఉచితం 50 సంవత్సరాల వయస్సు గల వారికి పెన్షన్ 3000 ఉన్న పింఛన్‌ని 4000 పెంచుట ఇంకా అనేక సంక్షేమ పథకాలు అందిస్తారని అన్నారు. కార్యక్రమంలో బండి జయరాజు మండల అధ్యక్షుడు రవీంద్రారెడ్డి, హరినాథ్ రెడ్డి ,రాయపాటి, గోవిందు ,తిమ్మారెడ్డి ,మధు కృష్ణ, మద్దిలేటి,లింగస్వామి,నాభిస, కరీం భాషా, సురేష్, శంకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న టీడీపీ,జనసేన.బీజేపీ నాయకులు

# శిరివెల్ల మండలంలో ఎమ్మెల్యే గంగుల నాని రోడ్ షో



ఆత్మీయంగా అభిమానులు స్వాగతం పలుకుతున్న దృశ్యం

**శిరివెల్ల ,మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని శాసనసభ్యులు వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల నాని ఓటర్లను కోరారు. శుక్రవారం సిరివెళ్ల మండలంలో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల నాని మాట్లాడుతూ మే 13వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకి రెండు ఓటు వేసి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని మరోమారు ఆశీర్వదించాలని ఓటర్లను అభ్యర్థించారు. నియోజకవర్గంలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని గ్రామాలలో సచివాలయాలు,రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ క్లినిక్స్ ద్వారా ప్రజలకు పాలనను చేరువచేసింది ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఫ్యాన్ ప్రభంజనానికి సైకిల్ బంగాళాఖాతంలో కలిసిపోతుందన్నారు. వనికిందిన్నె, గాంధీ నగరం, జినేపల్లి, రాజానగరం, గుంప్రమాందిన్నె గ్రామాలలో ఆయన రోడ్ షో నిర్వహించారు.

# పట్టణంలో ఎస్వీ జగన్, గంగుల ప్రచారం..



ప్రచారం నిర్వహిస్తున్న ఎస్వి జగన్, గంగుల సుదర్శన్ రెడ్డి

**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణంలోని పాతబస్టాండ్, ఎస్సీ కాలనీ, కందుకూరు రోడ్డు, ఆచారి కాలనీలలో శుక్రవారం వైసిపి సీనియర్ నాయకులు గంగుల సుదర్శన్ రెడ్డి, నంద్యాల విజయ డైరీ చైర్మన్ ఎస్ వి జగన్మోహన్ రెడ్డిలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వైకాపాతోనే ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాయన్నారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల నాని, ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో కౌన్సిలర్ గొట్లూరు సుధాకర్ రెడ్డి, కూలూరు నరసింహారెడ్డి, సిద్ధం రెడ్డి భాస్కర్ రెడ్డి, ప్రతాపరెడ్డి, రామచంద్ర రెడ్డి, సింగం వెంకటేశ్వర రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, యాదవాడ నరసింహారెడ్డి, ఎద్దుల డానియల్ తదితరులు పాల్గొన్నారు.

# సుసంపన్నమైన లైఫ్ స్టైల్ పికప్ మోడల్స్ విడుదల

**ఎమ్మిగనూరు టౌన్,మేజర్న్యూస్ :** దేశవ్యాప్తంగా తాము మార్గ దర్శకత్వం వహిస్తున్న విభాగంలో దాని సుసంపన్నమైన లైఫ్ స్టైల్ పికప్ మోడల్స్ కు సంబంధించిన వాహనాలను ఇసుజు విడుదల చేసిందని ఆ సంస్థ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ టోరు కిషి మోటో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికుల వాహనాల శ్రేణి పికప్ లను అందించడంలో బెంచ్ మార్క్ సెట్ చేసినందుకు తమకేంతో గర్వంగా ఉందన్నారు. సరి కొత్త వీ-క్రాస్ 4బి4 టాప్ వేరియంట్లు ఎక్స టేరియర్ల పరంగా సొగసై నప్పటికీ ఇంకా క్లాస్సీ ఎలి మెంట్లను కలిగి ఉండి, ఆకర్షణీ యతను పెంచుతాయని తెలిపారు. ముదురు బూడిద రంగులో స్టైలింగ్ అంశాలు ఫినిషింగ్ కలిగి ఉండడంతో కాలాతీత ఆకర్షణ సాధించ బడిందన్నారు. వాహన పరిధిలోని 4 నుండి 30 కి.మీ./గం.గా నిర్వహించే హిల్ డీసెంట్ కంట్రోల్, వాలు వైపు డ్రైవింగ్ చేసేటప్పుడు , ఆ సమయంలో వెనుక ఢీకొనే అవకాశాలను తగ్గించేందుకు తోడ్పడతాయన్నారు. రియల్ సీట్ ఆక్యుమెంట్ డిటెక్షన్ సెన్సార్ లు, వెనుక సీటులోని ప్రతి ముగ్గురికి 3-పాయింట్ సీటు బెల్ట్ ని ప్రామాణికంగా కలిగి ఉన్నాయి. అదనంగా డాష్ బోర్డు ఇన్స్ట్రుమెంటేషన్ క్లస్టర్ లో ఐకాన్ గా వెనుక సీటులో ఉన్న వారి కోసం సీట్ బెల్ట్ హెచ్చరిక సూచిక ఉందన్నారు. ట్రాక్షన్ కంట్రోల్ సిస్టం, ఎలక్ట్రానిక్ స్టేబిలిటీ కంట్రోల్, హిల్ డీసెంట్ కంట్రోల్, హిల్ స్టార్ట్ అసిస్ట్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని శ్రీ టోరు కిషి మోటో వెల్లడించారు. మరింత సమాచారం కోసం 1800 4199 188 టోల్ ఫ్రీ నెంబర్ సంప్రదించాలని ఆయన సూచించారు.

**ఈనెల 5న సున్నిపెంటలో**

# ముస్లీం మైనార్టీల ఆత్మీయ సమ్మేళనం

**-మైనార్టీ పరిరక్షణ హక్కుల సమితి అధ్యక్షులు యస్.నజీర్ భాష**

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యములో సున్నిపెంట రెడ్ల కళ్యాణ మండపం నందు ఈనెల 5న ముస్లిం మైనార్టీల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం శ్రీశైల మండల అధ్యక్షులు యస్.నజీర్ భాష తెలిపారు.ఈ ఆత్మీయ సమ్మేళనమునకు రాష్ట్ర స్థాయి నాయకులు,మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి స్థాపకులు యం.ఫారుఖ్ షిబ్లి,ముఖ్య అతిధులుగా రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ నజీర్ అహ్మద్, అబ్దుల్ రజాక్ తదితరులు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు.శ్రీశైల మండలం ముస్లిల సోదరులు, సోదరిమణులు విరివిగా పాల్గొని ఆత్మీయ సమ్మేళనమును జయప్రదం చేయాలని ఆయన కోరారు.మండల కమిటీ సెక్రటరీ ఖాదర్ వలీ,కాంట్రాక్టర్ సుభాన్ తదితరులు ఉన్నారు.

# వాసు ఇంటింటి ప్రచారం..


ప్రచారం నిర్వహిస్తున్న దృశం

**ఆళ్లగడ్డ,మేజర్‌న్యూస్ :** కేంద్ర కాటన్ బోర్డు మాజీ డైరెక్టర్ చింతకుంట్ల శ్రీనివాసరెడ్డి అలియాస్ వాసు శుక్రవారం సాయంత్రం ఆచారి కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఉమ్మడి మేనిఫెస్టో లోని సూపర్ సిక్స్ పథకాల గురించి ఓటర్లకు వివరించారు. మే 13 వ తారీఖున జరిగే సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై రెండు ఓట్లు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి భూమా అఖిలప్రియను,ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరిలను గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ రామాచారి,బూత్ కమిటీ మెంబర్స్ కృష్ణమాచారి, గోపాలచారి, వేణుగోపాల్, పృద్వి, ప్రసాద్ ఆచారి, మనోహర్ ఆచారి, తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** పట్టణంలోని రామలక్ష్మి కొట్టాల, పాలసాగరం, మంగలి కాలనీలోశుక్రవారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ అల్లగడ్డ అభ్యర్థి బరగొడ్ల హుస్సేన్ భాష ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ మేనిఫెస్టో కరపత్రాలను ఓటర్లను అందజేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే 9 గ్యారెంటీలను తప్పకుండా అమలు చేస్తుందని ఆయన ఓటర్లకు వివరించారు. కక్ష రాజకీయాలకు స్వస్తి చెప్పి స్వేచ్ఛ రాజకీయాలను రూపుదిద్దుతామన్నారు. ఈ ప్రచారకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వెస్లీ, సిరివెళ్ల మండల అధ్యక్షులు లక్ష్మీ నరసింహుడు, రుద్రవరం మండల అధ్యక్షులు శ్రీనివాసులు, డిసిసి కార్యదర్శి మహబూబ్ బాషా, పట్టణ అధ్యక్షులు చాంద్ భాషా, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.


ప్రచారం చేస్తున్న దృశ్యం

# అభివృద్ధిని చూసి ఓటెయ్యండి


ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీటీసీ పత్తి నారాయణ సర్పంచ్ చీపాటి సంజీవ రాయుడు

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** గోడిగనూరు గ్రామ అభివృద్ధి చూసి వైయస్సార్సీపి ఆళ్లగడ్డ నియోజకవర్గం అభ్యర్థి శాసన సభ్యులు గంగుల బీజేంద్రారెడ్డి, పార్లమెంటు సభ్యులు పోచా బ్రహ్మానంద రెడ్డి లు చేసిన అభివృద్ధిని చూసి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని గ్రామ ఎంపీటీసీ పత్తి నారాయణ, సర్పంచ్ చీపాటి సంజీవరాయులు వైఎస్ఆర్సిపి నాయకులు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలను, నవరత్నాలు, అమ్మ ఒడి తోపాటు, రైతు భరోసా, పొదుపు రుణాలు లాంటి ఎన్నో సంక్షేమ పథకాల వల్ల కోట్ల రూపాయలతో గ్రామానికి అభివృద్ధి జరిగిందని ఈ అభివృద్ధి పనులను చూసి ఈ సార్వత్రిక ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. ప్రచారంలో నానుబాలసంజీవ రాయుడు, కృష్ణయ్య, నరసింహారెడ్డి, చిపాటి యోహాను, సువార్తయ్య లక్ష్మయ్య గంగయ్య పాల్గొన్నారు.

# టీడీపీలో ప్రతి ఒక్కరికీ సముచిత న్యాయం

**బనగానపల్లె,మేజర్ న్యూస్:** బనగానపల్లె నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీసీ జనార్దన్ రెడ్డికి మద్దతుగా టంగుటూరు గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు గద్దలపాటినాగేష్,బాలా సుబ్బారాయుడు,శివన్న,వెంకట శివుడు,వెంకట సుబ్బారా యుడు, సుదర్శన్,సురేష్,వెంకటసుబ్బయ్య, పరమేశ్,మహేష్ రెడ్డి,రామ్మోహన్ రెడ్డి,కుమ్మ రి మద్దిలేటి,పురుషోత్తం, నాగేంద్ర, తిరుపాలు,పవన్ కుమార్ తదితర 20కుటుంబాలు నంద్యాల జిల్లా తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి కాటసాని చంద్ర శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ పార్టీలో చేరారు. ఈసందర్భంగా కాటసాని చంద్ర శేఖర్ రెడ్డినీ పూల మాలతో సత్కరించి అనంతరం సంప్రదింపులు జరిపారు. జరగనున్న స్థానిక ఎన్నికల్లో టీడీపీ పార్టీ గెలుపే లక్ష్యంగా అలాగే బీసీ జనార్ధన్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించడానికి కృషి చేస్తామని అన్నారు.



# సూపర్ సిక్స్ పథకాలతో చక్కని భవిష్యత్తు

**బీవీ గెలుపు కోసం ఇంటింటా ప్రచారం**


ప్రచారం చేస్తున్న టీడీపీ నాయకులు

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలకు మంచి భవిష్యత్తు ఉంటుందని టీడీపీ మాజీ కౌన్సిలర్ దాదాసాహెబ్, టీడీపీ మహిళా నాయకురాలుఅన్నపూర్ణమ్మలు పేర్కొన్నారు. శుక్రవారం 156వ బూత్ పరిధిలో వారు ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం చేపట్టారు. టీడీపీ అభ్యర్థి బీవీ. జయనాగేశ్వరరెడ్డి గెలుపుకు సైకిల్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. వారు మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి రాగానే నెలకు 4000 పెన్షన్ తో పాటు 18 ఏళ్లు దాటిన ప్రతి మహిళకు 1500 రూపాయల తో పాటు ఉచిత బస్సు ప్రయాణం, గ్యాస్ సిలిండర్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే వాటితో పాటు ఇతర సంక్షేమ పథకాలు అమలు చేస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో సోమల గూడూరు బాషా, చాయ, మాధురి, ప్రియాంక, రూప, దివ్య, సుమలత, రాఘవేంద్ర, రఘు, జిలాన్ తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్సీపీదే విజయం

- ఎన్నికల కోసమే బాబు అబద్ధాల హామీలు
- సీఎం జగన్ హామీ ఇస్తే నేరవేరుస్తారు..
- జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మెన్ సుభాష్ చంద్రబోస్.

**గోనెగండ్లలో పార్టీ కార్యాలయంలో మాట్లాడుతున్న సుభాష్ చంద్రబోస్**



**గోనెగండ్ల,మేజర్ న్యూస్:** మే 13న జరిగే ఎన్నికల్లో వైఎస్సార్సీపీ పార్టీనే మళ్లీ అధికారంలోకి వస్తుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్దూరు సుభాష్ చంద్రబోస్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రం గోనెగండ్లలోని వైఎస్సార్సీపీ పార్టీ కార్యాలయంలో వైఎస్సార్సీపీ నాయకుడు మురళి నాయుడు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని పాలన మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేశారన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాల ద్వారా ఆర్థిక చేయూతనందించి ఆదుకోవడం జరిగిందన్నారు. బడుగు బలహీన వర్గాల వారి అభ్యున్నతికై కృషి ఎ చేసున్నందుకు బడుగు బలహీన వర్గాల వారు వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. అధికారం కోసమే చంద్రబాబు మోసపూరిత హామీలను ప్రకటించారని పేర్కొన్నారు. చంద్రబాబు పాలన గూర్చి రాష్ట్ర ప్రజలకు తెలుసునని, చంద్రబాబును నమ్మోస్థితిలో ప్రజలు లేరని చెప్పారు. గతంలో ఇచ్చిన హామీలను చంద్రబాబు నేరవేర్చలేదు. ఇప్పుడు మళ్లీ అధికారం కోసం అనేక హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెడుతున్నాడని మండిపడ్డారు. సీఎం జగన్ మోహన్‌రెడ్డి హామీ ఇస్తే ఖచ్చితంగా నేరవేరుస్తారని ప్రజలకు నమ్మకం కలిగింది. కాబట్టే మళ్లీ వైఎస్సార్సీపీ పార్టీనే అధికారంలోకి వస్తుందని స్పష్టం చేశారు. అలాగే అన్ని సామాజిక వర్గాల వారికీ కూడా సామాజిక న్యాయం చేసింది కూడా సీఎం జగనే అన్నారు. ఎమ్మిగనూరు నియోజకవర్గంలో బీసీ మహిళ బుట్టా రేణుక ఎమ్మెల్యేగా ఉన్నారని ఆమెను కూడా ప్రజలు భారీ మేజార్టీతో గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. అలాగే జిల్లాలో ఏడు అసెంబ్లీ స్థానాలు, ఒక పార్లమెంట్ స్థానంలో కూడా వైఎస్సార్సీపీదే గెలుపు ఖాయమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో బీసీ విభాగం రాష్ట్ర కార్యదర్శి దేవపూజ ధనుంజయ్య, జిల్లా కార్యదర్శి బత్తుల లక్ష్మీకాంతయ్య, వైఎస్సార్సీపీ నాయకులు కృష్ణమూర్తి నాయుడు, నదిముల్లా తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే వైఎస్సార్సీపీ లక్ష్యం - బుట్టా ప్రతుల్





**గోనెగండ్ల, మేజర్ న్యూస్:** గోనెగండ్ల మండలంలోని నేరుడుప్పల, పిల్లగుండ్ల గ్రామాలలో ఎమ్మిగనూరు వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి బుట్టారేణుక తనయుడు బుట్టా ప్రతుల్ శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో పేదలకు సంక్షేమం,విద్య,వైద్యం అందించటడమే వైఎస్సార్సీపీ లక్ష్యమని ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా నేరుడుప్పల, పిల్లగుండ్ల గ్రామాల్లో గ్రామంలో స్థానికులు ఘన స్వాగతం పలికారు. బుట్టా ప్రతుల్ మాట్లాడుతూ.. గతంలో పేదలు అనారోగ్యం పాలైతే అప్పులు చేసి కుటుంబ సభ్యలను కాపాడుకోవాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో ఆ పరిస్థితులు పూర్తిగా మారిపోయాయని తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకం పరిమితిని రూ.5 లక్షల ఉంచి రూ.25 లక్షల వరకు పెంచామని చెప్పారు. మనబడి నాడు-నేడు పథకం కింద ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చి కార్పొరేట్ పాఠశాల స్థాయిలో తీర్చిదిద్దామని తెలిపారు. మే 13న జరగనున్న సార్వత్రి ఎన్నికల్లో ఎమ్మిగనూరు ఎమ్మెల్యేగా బుట్టా రేణుక గారిని,కర్నూలు ఎంపీ అభ్యర్థి బి.వై.రామయ్యని అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. పార్టీ ముఖ్య నేతలు,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ నుంచి టీడీపీ లోకి మాజీ కౌన్సిలర్

**డోన్ ,మేజర్ న్యూస్ :** డోన్ పట్టణంలోని 18 వ వార్డు మాజీ కౌన్సిలర్ వైసిపి నాయకురాలు శోభారాణి తెలుగుదేశం పార్టీ పథకాలకు ఆకర్షితు రాలై డోన్ టిడిపి బిజెపి జనసేన ఉమ్మడి పార్టీ ల అభ్యర్థి అయిన శ్రీ కోట్ల జయసూర్య ప్రకాశ్ రెడ్డి గారి ఆధ్వర్యంలో వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీ లో చేరారు. ఆమెతో పాటు దాదాపు 50 కుటుంబాలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. తెలుగుదేశం పార్టీ లో చేరిన వారిలో శ్రీమతి శోభారాణి భర్త ఏం జాన్సన్ , పర్వీన్ , రాములమ్మ , లక్ష్మి తదితరులు చేరారు. ఈ సమావేశమునకు ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు మర్రి రమణ , కమలాపురం సర్పంచ్ అర్జున్ రెడ్డి, లాయర్ భాస్కర్ నాయుడు తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.


కోట్ల సూర్య ప్రకాష్‌రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

సూర్య




ఆకాశదీపం

## ప్రకృతి అందాల ఆధ్యాత్మిక క్షేత్రం

# యాగంటి

- నానాటికి పెరుగుతున్న నంది
- కాకులు కానరాని క్షేత్రం
- ఏకశిలలో ఉమామహేశ్వరులు


యాగంటి ఉమామహేశ్వరులు

**బనగానపల్లె, మేజర్‌న్యూస్ :** బనగానపల్లె పట్టణానికి అతి సమీపంలో వెలిసిన ప్రసిద్ధ ప్రముఖ పుణ్యక్షేత్రం యాగంటి క్షేత్రం ఎర్రమల్ల కొండల్లో వెలిసిన ఈ క్షేత్రం ప్రకృతి సౌందర్యం, అందచెందాలతో భక్తులను ఎంతో ఉల్లాసాన్ని అందిస్తుందనడంలో ఎలాంటి సందేహాలు లేవు జిల్లాలో ప్రాముఖ్యత సంతరించుకున్న శైవ క్షేత్రంగా బాసిల్లుతుంది. ఎత్తైన పర్వత సానువులు మధ్య చుట్టూ పచ్చని చెట్లు, ఆహ్లాదకరమైన వాతావరణం , సెలయేటి గలగలమధ్య ముక్కంటి పరమేశ్వరుడు విగ్రహ రూపం వెలిసి శైవ క్షేత్రంగా ఈ యాగంటి నిత్యం వందలాదిమంది భక్తులు క్షేత్రాన్ని దర్శించుకుంటారు. ఆధునికత పొందుతున్న క్షేత్రాలమాదిరి కాకుండా ఎంతో ప్రశాంతత ఆహ్లాదకరమైన వాతావరణానికి మారుపేరుగా నిలిచింది యాగంటి క్షేత్రం శ్రీ ఉమామహేశ్వరులు లింగం ఆకృతిలో కాకుండా విగ్రహ రూపంలో ఉండటం ఇక్కడ యొక్క ప్రత్యేకత చరిత్రకందని కాలంలో ఎవరో యోగికి దైవ సాక్షాత్కారం అయినప్పుడు నేను గంటిని అని పలుకగా అంటే నేను చూచితిని అనగా కాలక్రమేనా యేగంటి మారి ఇప్పుడు యాగంటిగా స్థిరపడి ఉంది అని పురాణాలు చెబుతున్నారు. నిర్మల జలధార ఎక్కడ ప్రవహిస్తూ నిరంతరం ఇక్కడ ఉన్న రెండు కోనేరులు నిండుగా ఉండును. యాగంటి నందు వెంకటేశ్వర, ఈశ్వర, కుమారస్వామి గవిలో ఉండటం ముఖ్య విశేషం వెంకటేశ్వర స్వామి గవిలో భూమార్గం ఉందని పెద్దలు చెబుతారు. యాత్రికులు ఈ భూమార్గం ద్వార ప్రయాణించాలని చూసినా చీకటిగా ఉండటం వల్ల వెల్లలేక వెనక్కి తిరిగి వస్తుంటారు. యాగంటి ప్రాముఖ్యత గురించి తెలుసుకొనేందుకు ఇక్కడ ఉన్న శాసనాల ప్రకారం విజయనగర రాజులు నిర్మించిన ట్లు తెలుస్తుంది.


ఆలయగోపురం

**స్థల ప్రాశస్యం:** ఎర్రమల్ల పర్వత శ్రేణుల కొందరు బోయలు కుందేళ్లను వేటాడుతుండగా ఒక్కపొదలో దూరిన కుందేలు అదృశ్యమైందని పొదలు తొలగించి చూడగా అక్కడ ఉమామహేశ్వరుని ప్రతిమ కనిపించడంతో అక్కడే బోయలు ఆలయ నిర్మాణం చేసినట్లు స్థల పురాణాల్లో ఉంది. ఈ ప్రాంతంలో అగశ్య మహాముని యాగంటిస్వామిని సేవించినట్లు పురాణాలలో ఉంది. కాలజ్ఞాన తత్తవేత్త శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వారు కూడా ఈ క్షేత్రం ఉమామహేశ్వరులను సేవిస్తూ శంకర గృహాలలో కాలజ్ఞానాన్ని లిఖించినట్లు ఆధారలు ఉన్నారు. యాగంటి


కోనేరు( పెద్ద పుష్కరిణి)

పుష్కరిణిలోకి నందినోటి నుండి నీరు ఎల్లవేళల ప్రవహించడం ఇక్కడి విషేసం ఈ పుష్కరిణిలో స్నానం ఆచరిస్తే పాపాలు హరించి పుణ్యం కలుగుతుందిని నమ్మకం,

యాగంలో క్షేత్రంలో ప్రతి ఏటా శివరాత్రి, కార్తీకమాస ఉత్సవాలకు కర్నూలు జిల్లానుండే గాక ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు వేలాదిగా తరలివస్తుంటారు. స్వామికి ఎదురుగా ఆలయ ప్రాంగణంలో ఉన్న బసవన్న పెరుగుతున్నట్లు చెబుతారు. ఆలయ నిర్మాణం శిల్పికళా నైపుణ్యం పలు ఆశ్చర్యాలకు గురి చేస్తూ కోనేటి స్నానం భక్తులను ఆనందసాగరంలో ముంచెత్తుతాయి. యాగంటి పుణ్యక్షేత్రం సమీపంలోని కొండగుహలు సహజసిద్ధంగా ఏర్పడ్డాయి. ఇంతటి పరమ పవిత్రమైన క్షేత్రం నందు సుమారు 350అడుగుల ఎత్తులో గల ఆకాశదీపాన్ని వెలిగించడం భక్తిపూర్వక సహజ కృత్యం యాగంటి శిఖర జ్వాల పరమపవిత్రం మాటల్లో చెప్పని అనుభూతి ఉమామహేశ్వర స్వామి సన్నిధిలో అర్చకులుగా ఉన్న చెన్నయ్య ఎత్తైన శిఖరంపై ఉన్న ఆకాశదీపాన్ని వెలిగించి సాహకృత్యం అర్చకులదే శివరాత్రి, కార్తీకమాసాలలో తమ కోరికలను తీర్చుకునేందుకు జ్యోతి రూపంలో దీపాలను వెలిగించడం పరిపాటి, దీపం జ్యోతి పరబ్రహ్మ అనడం ఆనవాయితీగా జరిగిందని ఆకాశదీప విశిష్టతను అర్చకులు తెలిపారు. అదే విధంగా పూర్వం అగశ్యముని యాగంటి క్షేత్రం నందు తపస్సు చేసుకుంటు ఉండగా రాకాసుడు అనే రాక్షేసుడు వచ్చి (కాకి) కావుకావు అని అరవడం వలన అగశ్య మహాముని తపస్సుకు భంగం వాటిల్లడంతో కోపోద్రుకుడైన కాకాసురిడికి శాపం వశిగను ఆనాటి శాపంచేతనే నేటి వరకు యాగంటి క్షేత్ర పరిసర ప్రాంతాలలో కాకి (శనీశ్వరుడికి ప్రవేశం లేదని) అర్చకులు తెలిపారు. ఆకాశదీపాన్ని వెలిగిస్తే సకల శనిదోషాలు తొలగిపోయి సకల శుభాలు కలుగుతాయని అర్చకులు తెలిపారు. యాగంటి క్షేత్రం తరలివచ్చే భక్తుల కోసం శ్రీ ఉమామహేశ్వర నిత్యాన్నదాన సత్రం, ఆర్యవైశ్య అన్న సత్రం, రెడ్ల సత్రం, బ్రాహ్మణ సత్రాలలో భక్తులకు నిత్యం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తుంటారు.


అంతకంతకు పెరుగుతున్న నందివిగ్రహం

---

# నాడు పుణీతను... నేడు కలుషితను

- –ఒకప్పుడు నానీట స్నానం చేస్తే రుగ్మతలు తొలగేవి
- –నేడు స్నానం చేస్తే చర్మవ్యాధులు సంక్రమిస్తాయి
- –మానవ తప్పిదాలు కాక నాలో లోపం లేదే...
- –పావన తుంగభద్ర నది మూగ నివేధన

**మంత్రాలయం మేజరున్యూస్ :** నాడు పుణ్యభూమిలో పుణీతను... మరి నేడు కర్మభూమిలో కలుషితనౌతున్నాను. మానవ విచక్షణారహిత తప్పిదాలతో కలుషితనౌతున్నాను... నాలో కలుస్తున్న కాలుష్యాలతో పవిత్రను కోల్పోయి నిర్జీవమౌతున్నానంటున్న తుంగభద్రమ్మ మూగ నివేధన వినే నాథడేడీ..? తుంగమ్మ మూగవేధనకు అక్షరరూపమే ఈ కథనం.

శ్రీమహావిష్ణువు అవతారమైన నారసింహ్మస్వామి కోరలనుంచి కర్నాటక రాష్ట్రంలోని సహ్యాద్రి కొండల్లో జాలువారి తుంగ, భద్ర అనే రెండు నదుల సంగమమే తుంగభద్రనది. ఈ నది సహ్యాద్రి కొండ, కోనల్లో ఔషదగుణాలు కలిగిన మొక్కలను పెనవేస్తూ ఔషదాల సమ్మితమై ముందుకు సాగి వస్తోంది. అలా విశేషమైన వన మూలికల సారాన్ని సొంతం చేసుకొన్న తుంగభద్ర నది జలాల్లో పుణ్య స్నానాలు చేస్తే జీవకోటి శారీరక రుగ్మతలు తొలగిపోతా యన్న విషయం పురాణాల్లోనూ కనిపిస్తోంది. ఇంతటి విశిష్టతను సొంతం చేసుకొన్న తుంగభద్రనది పుణ్యనదిగా పిలువబడుతోంది. ఈ కారణంగా ఈ నదీ తీరంలో అనేక పుణ్యక్షేత్రాలు వెలిశాయి. ఈ కారణంగా తుంగభద్ర నది మహిమాన్వితమైన పుణ్యనదిగా వాసిగాంచింది.





### తుంగాతీరం చతుర్యుగ చారిత్రక విజయకేతనం

తుంగభద్ర నదీ తీరంలో వెలసి విరాజిల్లిన విజయనగర సామ్రాజ్యాన్ని పరిపాలించిన చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయల శౌర్యపరాక్రమాలకు, ఆయన ప్రజారంజక పాలనకు అద్దం పడుతూ, నవరత్నాలు అనే మహాకవులకు వేదికైనది తుంగభద్రనదీ తీరం. కారణజన్ములు, జగద్గురువులు శ్రీరాఘవేంద్రస్వామి సజీవంగా కొలువైన పుణ్యభూమి. కృతయుగంలో రాక్షసరాజు హిరణ్యకశిపుని కుమారుడిగా ప్రహ్లాదరాయలు యజ్ఞమొనర్చిన యాగభూమి తుంగాతీరం. త్రేతాయుగంలో సీతాన్వేషణలో అలసిన శ్రీరామచందుడిని సేదతీర్చేందుకు వేదికైన తుంగభద్ర నది పునీతం. ద్వాపర యుగంలో అనుసాల్వుడను రాజు పాండవుల అశ్వమేధ యాగాన్ని బంధించి మహావీరుడైన అర్జునుడితో చేసిన యుద్ధం కారణంగా రణభూమిగా మారిన కర్మభూమి తుంగా తీరం. ఇలా చతుర్యుగాలకు సజీవ సాక్ష్యంగా నిలిచిన పుణ్య నది తుంగభద్ర. ఇంతటి విలక్షణమైన తుంగభద్రనది నేడు మానవ తప్పిదాలతో కాలుష్యాల కలయికతో కలుషితమౌతోంది.

### మానవ తప్పిదాలే నది కాలుష్యకారకాలు

తుంగాతీరంలో వెలసిన గ్రామాల మానవ తప్పిదాలతో తుంగభద్ర నదిలాంటి మరెన్నో జీవనదులు కాలుష్యకారకాల కోరల్లోచిక్కి కలుషితమై ఔషదగుణాలకు బదులు వ్యాదికారకాలతో దీనంగా మారుతున్నాయి. తీరగ్రామాల ప్రజలు మురుగునీటిని నదిలోకి వదలటం వల్ల ఔషదగుణాలు పోయి విషతుల్యమైన వ్యాధుల కారకాలుగా నదిజలాలు మిగిలిపోతున్నాయి. అదే విధంగా తీరంలో వెలసిన పుణ్యక్షేత్రాల నిర్వాహకుల అనాలోచిత చర్యల వల్ల కల్మషాలు నదుల్లో చేరడంవల్ల ఔషదగుణాలు పంతరించుకొన్న పావనజలాలు విషతుల్యమౌతోంది. వర్షాభావంతో పుష్కలమైన జలాలతో జీవ నదిలా కదలివచ్చిన తుంగభద్ర నేడు జలకలను కోల్పోయి మురుగునీటి కుంటలతో దయనీయంగా మారింది. ఒకప్పుడు జీవరాసి శారీరక రుగ్మతలను రూపు మాపిన నదీ జలాలు విషతుల్యమై వ్యాదికారక మౌతోంది. ఈ కారణంగా భక్తులు ఈ జలాలలో పుణ్యస్నానాలు చేయడానికి భయపడుతున్నారు.

### ప్రక్షాళన చేసే నాథుడే కరువైనాడు

తరతరాలుగా తుంగభద్రనది భక్తుల వారసత్వ సంపదగా మానవాళికి మేలు చేస్తున్న తుంగభద్రనది కాలుష్యాలతో కుంగిపోతున్నా పట్టించుకున్న నాథుడే కరువైనాడని చెప్పవచ్చు. నాడు దేశ ప్రధాని మోది గంగానది ప్రక్షాళ నకు పూనుకొన్నట్లు నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కూడా తుంగభద్ర నది దయనీయతపై దృష్టిసారించి నదిని ప్రక్షాళన చేయగలిగితే బాగుంటుందని శ్రీరాఘవేంద్రస్వామి భక్తులు అభిప్రాయ పడుతున్నారు. వేదభూమిగా పిలువబడే పుణ్యక్షేత్రం మంత్రాలయంలోని శ్రీరాఘ వేంద్రస్వామి మఠం పీఠాధిపతులు శ్రీసుభు దేంద్రతీర్థులైనా తుంగభద్ర నది దయనీయ తపై దృష్టి సారించి స్వచ్ఛ మంత్రాలయంలో భాగంగా ఈ నది ప్రక్షాళనకు శ్రీకారంచుడితే ఇటు స్థానిక ప్రజలకు, అటు శ్రీరాఘవేంద్ర స్వామిని దర్శించుకొనేందుకు వచ్చే భక్తులకు తుంగభద్ర నది కాలుష్య కష్టాలు తప్పుతాయని చెప్పవచ్చు. నది ప్రక్షాళనతో తుంగభద్ర నదిలో మళ్ళీ ఔషద గుణాలు కల్గిన జలాల ప్రవాహం కొనసాగే అవకాశాలు ఉంటాయని పలువురు అభిప్రాయపడుతున్నారు.

### నివురుగప్పిన నిప్పులా నది సరిహద్దు వివాదం

తుంగభద్ర నది ఆంధ్ర, కర్నాటక రాష్ట్రాల సరిహద్దులో ప్రవహిస్తోంది. ఇటు మంత్రాలయం అధికారులు, మంత్రాలయం గ్రామానికి చెందిన వయోవృద్దులు నదిలో రెండు రాష్ట్రాలకు చెరి సగభాగం హక్కు ఉందని పేర్కొంటున్నారు. అయితే కర్నాటక పోలీసులు మాత్రం గతంలో మంత్రాలయం వైపున తుంగభద్ర నది తీరంలో ఇసుకను తరలించే ట్రాక్టర్లను పట్టుకొని కర్నాటకకు తీసుకెళ్ళడంలో ఆంతర్యం ఏమిటన్నది ఇట్టే అర్థమైతుంది. తుంగభద్రనది తమ ప్రాంతంలోనే ప్రవహిస్తోందన్న వాదన భవిష్యత్తులో కర్నాటక నుంచి వ్యక్తమయ్యే అవకాశాలు లేకపోలేదని కూడా చెప్పవచ్చు.

---


ఉపాధి పనులను పరిశీలిస్తున్న దృశ్యం

## గ్రామాల్లోనే ఉపాధి పనులను కల్పిస్తాం

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** గ్రామాల్లోనే కూలీలకు ఉపాధి పనులు కల్పిస్తామని, కూలీలు ఎవరూ ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లవద్దని డ్వామా అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ పక్కీరప్ప అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని సూర్యతాండలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించారు. అనంతరం కూలీలతో మాట్లాడారు. ఉపాధి పనులు వచ్చే కూలీలకు రూ.300లు వేతనం వస్తుందన్నారు. జాబ్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి వందరోజులు పనులు కల్పిస్తామన్నారు. ఉపాధి పనులకు వచ్చే కూలీలకు అన్ని రకాల సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీవో రామక్రిష్ణ, జూనియర్ ఇంజనీర్ ప్రదీప్, టెక్నికల్ అసిస్టెంట్ ఎంకప్ప, ఫీల్డ్ అసిస్టెంట్ రాజునాయక్, వెన్నెల వికలాంగుల సంఘం అధ్యక్షుడు లక్ష్మణ్‌నాయక్ పాల్గొన్నారు.

# విత్ సెల్... విత్‌ఔట్ సెల్...!


సెల్‌ఫోన్‌లో గేమ్స్ ఆడుతున్న చిన్నారులు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** గతంలో సెల్‌ఫోన్లు లేని సమయంలో వేసవి సెలవుల్లో చిన్నారులు వీధుల్లో బారకట్ట, క్రికెట్ వంటి ఆటలు ఆడుతూ సరదగా గడిపేవారు. అయితే ప్రస్తుతం సెల్‌ఫోన్ రాజ్యమేలుతున్నా సమయంలో చిన్నారులు సెల్‌ఫోన్‌కు బానిసలై పోయారు. అయితే శుక్రవారం కొందరు చిన్నారులు సరదగా బారకట్ట ఆడుతూ కనిపించగా.. మరికొందరు సెల్‌ఫోన్‌లో గేమ్స్ ఆడుతూ కనిపించారు. దీన్ని బట్టి చూస్తే ఆనాటి రోజులే బాగుండేవని అనిపించింది.

**(ఫోటోస్ బై ఫోటోగ్రాఫర్ ఆంజనేయులు)**


ఆరుబయట బారకట్ట ఆడుతున్న చిన్నారులు

### వైసీపీని వీడి టీడీపీలో చేరిన
## కమ్మవారిపల్లె వైసీపీ నాయకులు, కార్యకర్తలు


పార్టీలోకి ఆహ్వానిస్తున్న బీసీ జనార్థన్ రెడ్డి

**కొలిమిగుండ్ల, మేజర్‌న్యూస్ :** కొలిమిగుండ్ల మండలం కమ్మవారిపల్లె గ్రామానికి చెందిన ధర్మ రాయుడు, రామ్ మోహన్, తలారి శివ కృష్ణ, రవి, గోవర్ధన్, సురేష్, కొండయ్య, సూరి, పెద్ద పూజారి తదితరులు వైసీపీ నాయకులు, కార్యకర్తలు కత్తి రామదాసు, వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో వైసీపీని వీడి టీడీపీలో చేరారు. వారికి బీసీ జనార్ధన్ రెడ్డి టీడీపీ కండువాకప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అలాగే ఉమ్మయపల్లె గ్రామానికి చెందిన బీసీ క్షీరారెడ్డి సమక్షంలో శంకరయ్య నాయక్, వెంకట రాముడు నాయక్ టీడీపీ కండువా కప్పుకున్నారు.

## వ్యక్తి మృతి



**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** వ్యక్తి మృతి చెందిన సంఘటనచోటుచేసుకుందని ఓర్వకల్లు ఎస్ఐ రాజారెడ్డి శుక్రవారం విలేకరులకు ప్రకటనలో తెలిపారు . ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు మండల పరిధిలోని గుట్టపాడు గ్రామానికి చెందిన వడ్డే గుంజల దర్గయ్య వయస్సు 55 సంవత్సరాలు మద్యం తాగి భార్య కొడుకుతో గొడవ పడుతూ మద్యం మత్తులో క్రిందపడి అపస్మారక స్థితిలోకి వెళ్ళినాడని హాస్పిటల్ కి తీసుకొని వెళ్లగా డాక్టర్లు పరీక్షించి చనిపోయాడని నిర్ధారించారని మృతుడి భార్య శేషమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై రాజారెడ్డి తెలిపారు.

## జూన్ 21న ఆర్‌యూ 4వ స్నాతకోత్సవం


సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాయలసీమ విశ్వవిద్యాలయం 4వ స్నాతకోత్సవం జూన్ 21న నిర్వహిస్తున్నట్లు విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య బి.సుధీర్‌ప్రేమ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం యూనివర్సిటీ అధికారులతో వైస్‌ఛాన్సలర్స్ సమీక్ష సమావేశం నిర్వహించారు. స్నాతకోత్సవంకు సంబంధించి ఏర్పాట్లను చేపట్టాలన్నారు. స్నాతకోత్సవం నిర్వహణకు అవసరమైన వివిధ కమిటీలను ఏర్పాటు చేస్తూ సీనియర్ అధ్యాపకుల మార్గదర్శనంలో ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. రాజభవన్ వర్గాలతోపాటు జిల్లా అధికారులతో సమన్వయం చేసుకుంటూ స్నాతకోత్సవ ఏర్పాట్లను ఎప్పటికప్పుడు సమీక్షింకోవాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో యూనివర్సిటీ రెక్టార్ డాక్టర్ ఎన్‌టిక.నాయక్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎస్.అంకన్న, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సుందరానందపుచ్చ, రీసెర్చ్ డైరెక్టర్ ఆచార్య సి.విశ్వనాథ్‌రెడ్డి, అకాడమిక్ అఫైర్స్ డీన్ ఆచార్య ఆర్.భరత్‌కుమార్ పాల్గొన్నారు.

## ముగిసిన ఈవీఎం కమిషనింగ్


మాట్లాడుతున్న రిటర్నింగ్ అధికారి భార్గవతేజ

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** నగరంలోని ఔట్‌డోర్ స్టేడియంలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న ఈవీఎం కమిషనింగ్ ప్రక్రియ శుక్రవారం ముగిసినట్లు 137 కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి భార్గవతేజ అన్నారు. ఈ కమిషనింగ్ ప్రక్రియలో భాగంగా 5శాతం ఈవీఎంలలో మాక్ పోలింగ్ నిర్వహించి వెయ్యి ఓట్లు వేసి ఈవీఎంల పారదర్శకతను నిర్ధారించడం జరిగిందని తెలిపారు. కర్నూలు పార్లమెంటు నియోజకవర్గ కమిషనింగ్ ప్రక్రియ శనివారం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, కర్నూలు అర్బన్ తహసీల్దార్ మోహన్‌కుమార్, నగరపాలక అదనపు కమిషనర్ రామలింగేశ్వర్ పాల్గొన్నారు.

### కర్నూలు పార్లమెంటరీ స్థానానికి
## అదనపు బ్యాలెట్ యూనిట్లు కేటాయింపు


మాట్లాడుతున్న కలెక్టర్ జి.సృజన

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** కర్నూలు పార్లమెంటరీ స్థానానికి సప్లిమెంటరీ రాండమైజేషన్ ద్వారా అదనపు బ్యాలెట్ యూనిట్ కేటాయింపు ప్రక్రియను రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో జిల్లా ఎన్నికల అధికారి/జిల్లా కలెక్టర్ జి.సృజన నిర్వహించారు. శుక్రవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో కర్నూలు పార్లమెంటరీ స్థానానికి సంబంధించి సప్లిమెంటరీ ఈవీఎం రాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 16కంటే(నోటాతో కలిపి) ఎక్కువమంది అభ్యర్థులు కర్నూలు పార్లమెంటు స్థానాలకు పోటీలో ఉండటం వల్ల అదనపు(రెండవ) బ్యాలెట్‌యూనిట్లు జిల్లాకు రావడం జరిగిందని, వచ్చిన బ్యాలెట్ యూనిట్లు బెల్ ఇంజనీర్లు ఫస్ట్ లెవల్ చెక్ పూర్తి చేయడం జరిగిందన్నారు. కర్నూలు పార్లమెంటు స్థానానికి 19మంది అభ్యర్థులు, నోటా ఉండటం వల్ల రెండవ బ్యాలెట్ యూనిట్ ఏర్పాటు చేయడానికి సప్లమెంటరీ ఈవీఎం రాండమైజేషన్ ప్రక్రియను నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి, డీపీవో నాగరాజుయినాయుడు, మున్సిపల్ సిబ్బంది, ఆయా పార్టీ ప్రతినిధులు మహమ్మద్‌అక్బర్, సాయిప్రపదీ, ఎల్‌వి.ప్రసాద్, కె.పుల్లారెడ్డి పాల్గొన్నారు.

## వైసిపి నాయకులపై రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు





**కోడుమూరు, మెజర్‌న్యూస్:** కోడుమూరుకు చెందిన వైసిపి నేతలు ఎన్నికల నియమావళికి విరుద్ధంగా నడుచుకుంటున్నారని తెలుగుదేశం పార్టీ నేతలు ఎల్లప్ప నాయుడు ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్నికల రిటర్నింగ్ అధికారికి మరియు ఎస్ఐ నరసింహులు కు ఫిర్యాదు చేశారు. వైసిపి నాయకులు మాజి ఉపసర్పంచ్ ప్రవీణ్, రాజా రమేష్, మాసం భాష, రమేష్ నాయుడు జాకీర్ భాష జంవారం వీరన్న, జగదీష్ మరికొందరు కలిసి పట్టణంలోని బూతుల వారిగా ఇంటింటికి తిరుగుతూ ఓటర్ స్లిప్పులపై టి ఆర్ కే నంబర్లను రాసుకొని ఫోన్ నెంబర్లను తీసుకోవడం జరుగుతుందని టిడిపి నాయకులు ఆరోపించారు. ఓటర్ల నుండి పేర్లు బూత్ నంబర్లను ఓటర్ ఐడి నెంబర్లతోపాటు ఫోన్ నెంబర్లను సేకరిస్తూ ఓటింగ్ తేదీ నాటికి ఫోన్ పే ద్వారా డబ్బులను పంపిస్తామని, ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తున్నట్లు వారు విమర్శించారు. ఎన్నికల నీవనిబంధనలకు విరుద్ధంగా స్లిప్పులను పంచుతూ, ప్రలోభాలకు గురి చేసిన వారిపై వెంటనే తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా వారు కోరారు.

### ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో
## గ్రైండర్ విరాళం



**బేతంచెర్ల, మేజర్‌న్యూస్ :** బేతంచెర్ల పట్టణంలోని ఆర్యవైశ్య సంఘము ప్రథమ అధ్యక్షుడు భవనాశి నాగ మహేష్ నంద్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘము ఉపాధ్యక్షుడు మట్టా రాజేష్ ల ఆర్థిక సహకారంతో మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గ్రైండర్ విరాళం అందజేసినట్లు వారు తెలిపారు.ఆర్యవైశ్య లకు చేసే సేవ కార్యక్రమంలో భాగంగా పట్టణానికి చెందిన చిన్ని లావణ్య ఆర్థికంగా ఇబ్బందులు ఉండడంతో గ్రైండర్ అందజేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘము కందగడ్డల జనార్ధన్, కార్యదర్శి మారం విష్ణుమోహన్, కోశాధికారి అనుముల సుధీర్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మైక్రో అబ్జర్వ్యలు విధులను బాధ్యతతో నిర్వర్తించండి
### – జనరల్ అబ్జర్వర్ జాఫర్



అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి:** మైక్రో అబ్జర్వర్లకు అందజేసిన మెటీరియల్ ను క్షుణ్ణంగా చదివి వారు నిర్వహించాల్సిన విధులను గురించి తెలుసుకొని బాధ్యతతో విధులు నిర్వహించాలని జనరల్ అబ్జర్వర్ జాఫర్ అన్నారు. శుక్రవారం స్థానిక పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలోని ఆడిటోరియంలో అబ్జర్వర్ల సమక్షంలో మైక్రో అబ్జర్వలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలలో వివిధ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది ఎన్నికల కమిషనర్ మార్గదర్శకాల ప్రకారం నిర్వహిస్తున్నారో లేదో అనే విషయాలను గమనించి ఎక్కడైనా పొరపాట్లు జరుగుతున్నట్లు అనిపిస్తే వెంటనే తమ దృష్టికి తీసుకరావాల్సిన బాధ్యత మైక్రో అబ్జర్వర్లపై ఉందన్నారు. జనరల్ అబ్జర్వర్ మీర్‌తారీఖ్‌అలీ మాట్లాడుతూ మైక్రో అబ్జర్వ్యలు వారికి కేటాయించిన విధులను బాధ్యతతో నిర్వహించారు. జిల్లా కలెక్టర్ జి.సృజన మాట్లాడుతూ ఎవరికి కేటాయించిన ఎన్నికల విధులు వారు బాధ్యతతో నిర్వర్తిస్తేనే ఎన్నికలు విజయవంతంగా నిర్వహించగలమని పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల్లో మైక్రో అబ్జర్వర్లు ఎన్నికల కమిషన్‌కు కళ్లు లాంటివారన్నారు. అనంతరం ఈవీఎం మెషిన్ డెమోన్‌స్ట్రషన్, మాక్ పోల్, మైక్రో అబ్జర్వర్లు నిర్వహించాల్సిన విధుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి పాల్గొన్నారు.

# నందికొట్కూరులో తెదేపా విజయం తథ్యం : రమేష్‌రెడ్డి

- వైకాపా పాలన అరాచకం... బన్నూరు శ్రీనివాసరెడ్డి
- ఆదరించండి అభివృద్ధి చేస్తాం
- సైనికులవలే పని చేయాలి
- టీడీపీ మ్యానిఫెస్టోను చూసి ఓటు వేయండి



ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తున్న కాతా రమేష్‌రెడ్డి

**మిద్దూరు, మేజర్‌న్యూస్ :** మిద్దూరు మండల కేంద్రంలో బ్రాహ్మణ వీధి, చాకలిపేట, నాయిబ్రాహ్మణుల కాలనీ మరియు పింజరిపేటలో ఇంటింటికి తిరుగుతూ విస్తృత ప్రచారం మండల కన్వీనర్ కాతా రమేష్‌రెడ్డి, బన్నూరు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహిస్తూ ఇంటింటికి తిరుగుతూ సూపర్‌సిక్స్ పథకాలను వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో తెదెపా అధికారంలోకి వస్తుందని ప్రజలు సైకో జగన్‌ను తరిమి కొట్టాలని కాతా రమేష్‌రెడ్డి అన్నారు. ఐదు సంవత్సరాల వైకాపా పాలనలో అరాచకాలు, దాడులు అవినీతిని ప్రజలు చూశారని ఈసారి ఎన్నికల్లో నందికోట్కూరు నియోజకవర్గ తెదేపా అభ్యర్థి గిత్తా జయసూర్యను గెలిపిస్తే అభివృద్ధి అంటే ఎంటో చేసి చూపిస్తామని ఆయన అన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో అభివృద్ధి తప్ప గుంతలు పడిన రోడ్లకు కూడా ఐదేండ్ల పాలనలో వైకాపా వచ్చినాక ఏమి చేయలేదని విమర్శించారు. జగన్ వస్తే నిరుద్యోగులకు ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని పాదయాత్రలో 26000ల టీచర్ పోస్టులు విడుదల చేస్తామని నిరుద్యోగులకు మోసం చేశాడు. బాబు వస్తే జాబ్ వస్తుందని మొదటి సంతకం మెగా డీఎస్సి పైనే ఉంటుందని, నిరుద్యోగ యువకులకు ఉద్యోగాలు కల్పిస్తామని అన్నారు. వైకాపా పాలనలో ఇసుకను దోచుకొని ప్రాజెక్టులు కట్టకుండా ప్యాలెస్‌లు కట్టుకున్నారు. జగన్ పాలన చూసి ప్రజలు విసుగుచెందారు. ఇప్పటికైనా తెదేపాకు ఓటు వేసి ఎంపీగా బైరెడ్డి శబరమ్మకు ఒక ఓటు, ఎమ్మెల్యే అభ్యర్థి అయిన గిత్తా జయసూర్యకు మరొక ఓటు వేసి ప్రతి కార్యకర్త సైనికుల వలే పనిచేయాలని కార్యకర్తలకు మాండ్ర శివానందరెడ్డి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. తెలుగుదేశం పార్టిని ఆదరించండి గ్రామాలలో అభివృద్ధి చేసి చూపిస్తామని ఇంటింటికి తిరుగుతూ విస్తృత ప్రచారాన్ని కాతా రమేష్‌రెడ్డి ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కాతా రమేష్‌రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకుడు బన్నూరు శ్రీనివాస్‌రెడ్డి, యరబం హరిసర్వోత్తమరెడ్డి, యువజన విభాగం మండల నాయకుడు యరబం ప్రమోద్‌రెడ్డి, మైనారిటి నాయకుడు సుభాన్‌బాషా, రఫి, బీసీ నాయకులు గట్టు రవి, మల్లెపూల జయరాముడు, నాగశేషులు, ప్రహ్లాద, రాము తదితర టీడీపీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# జగనన్న పాలనలో ఇంటింటికి సంక్షేమ పథకాలు

## – వైసీపీ అసెంబ్లీ అభ్యర్థి శ్రీదేవమ్మ కోడలు రమ్యారెడ్డి



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న రమ్యారెడ్డి

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** జగనన్న పాలనలో ఇంటింటికి సంక్షేమ పథకాలు అందాయని పత్తికొండ నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కంగాటి శ్రీదేవమ్మ కోడలు రమ్యారెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పగిడిరాయి, బొల్లవానిపల్లె గ్రామాల్లో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రమ్యారెడ్డి మాట్లాడుతూ సంక్షేమ సారధి సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. మరోసారి జగన్‌ను ప్రజలు ఆశ్వీరించాలన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేశారన్నారు. ప్రతి నెలా 1వతేదీ పింఛన్‌దారులకు ఇంటి వద్దకే వచ్చి పింఛన్లు అందించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. నాడు నేడు కింద ప్రభుత్వ పాఠశాల రూపురేఖలు మార్చి కార్పొరేటర్ పాఠశాలలకు ధీటుగా విద్యను అందిస్తున్నారన్నారు. 13న జరిగే ఎన్నికల్లో ఓటర్లు తమ రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుకు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పులికొండనాయక్, వైసీపీ నాయకులు పెండేకల్లు భాస్కర్‌రెడ్డి, తుగ్గలి శ్రీనివాసరెడ్డి, రాతన మోహన్‌రెడ్డి, జగన్నాథ్‌రెడ్డి, తుగ్గలి మోహన్‌రెడ్డి, తుగ్గలి చంద్రశేఖర్‌రెడ్డి, జిట్టా నగేష్‌యాదవ్, హనుమంతు, చాంద్‌బాష, నాగభూషణ్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, అమర్నాథ్‌రెడ్డి, రాంకొండ చంద్రశేఖర్‌రెడ్డి, గిరిగేట్ల విష్ణువర్ధన్‌రెడ్డి, రఘురామిరెడ్డి, గంతల పక్కీరప్ప, అమీనాబాదు హనుమంతు, బొందిమడుగుల ఈశ్వర్‌రెడ్డి, బొల్లవానిపలెల శేఖర్‌రెడ్డి, లాల్‌రెడ్డి, బోడబండ హనుమంతు, రామాంజని పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా : బీసీ



ప్రజలకు నమస్కారం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే బీసీ

**అవుకు, మేజర్‌న్యూస్ :** అవుకు మండలం చెన్నంపల్లి, శివవరం గ్రామాలలో ప్రజాగళం కార్యక్రమంలో భాగంగా గూడాల మురళీధర్ రెడ్డి, గూడాల ప్రతాప్ రెడ్డిలతో కలిసి చెన్నంపల్లి, శివవరం గ్రామాల్లో ఆయా గ్రామ నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి బీసీ జనార్ధన్ రెడ్డి టీడీపీ పార్టీని ఆదరించి నన్ను ఆశీర్వదించిన సైకిల్ గుర్తుపై ఓటు వేసి వేయించి ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలను కోరారు. గ్రామాల ప్రజలు తమ మద్దతు టీడీపీకేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాట్రెడ్డి వెంకట శివారెడ్డి, బాలి రెడ్డి, మారం భాస్కర్ రెడ్డి, సిజి రామచంద్రా రెడ్డి, వెంకటేశ్వర రెడ్డిలతో గ్రామాల నాయకులతో సమావేశం నిర్వహించారు.

# టీడీపీలో చేరిన జమీలాబేగం



టీడీపీలో చేరిన దృశ్యం

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి:** వైసీపీ రాష్ట్ర మహిళా కార్యదర్శి జమీలాబేగం తెలుగుదేశం పార్టీలో చేరారు. శుక్రవారం నగరంలో మౌర్య ఇన్‌లో టీజీ భరత్ కార్యాలయంలో ఆమె టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఆమెతోపాటు 22వార్డుకు చెందిన మహిళలు, యువకులకు టీజీ భరత్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జమీలాబేగం మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. టీజీ భరత్ లాంటి విజన్‌తో ఉన్న నాయకుడితోనే కర్నూలు ప్రజలకు సరైన సంక్షేమం, అభివృద్ధి ఉంటుందన్నారు. కర్నూలులోని యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు టీజీ భరత్ కృషి చేస్తారన్న నమ్మకం తనకుందన్నారు. నిస్థార్వంగా ప్రజాసేవ చేసే నాయకుడు టీజీ భరత్ అని ఆమ కోరారు. భగత్, అపర్ణ, తహేరా, రాణి, చిన్న పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నగర అధ్యక్షుడు నాగరాజుయాదవ్ సీనియర్ నాయకులు రామాంజనేయులు, మోయిన్‌బాష పాల్గొన్నారు.

## తెదేపాలో సామాజిక వర్గాలకు

# సముచిత స్థానం

- 20 ఏళ్లుగా బలిజ, ఆర్యవైశ్యులకు తీవ్ర అన్యాయం
- మాజీ మంత్రి ఫరూక్
- బలిజలను విస్మరించిన వైసీపీ
- ఫరూక్ గెలుపు కోసం కృషి చేస్తాం
- ఎన్నికల్లో వైసీపీకి తగిన గుణపాఠం చెబుతాం
- బలిజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చని శిల్పా
- ఐఎంఎ మాజీ అధ్యక్షులు డా. రవికృష్ణ
- బలిజలకు రిజర్వేషన్లు కల్పించలేమన్న జగనన్న
- కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వెదుర్ల రామచంద్రరావు



మాట్లాడుతున్న ఫరూక్, రవికృష్ణ

**నంద్యాలటౌన్/ నంద్యాల, మేజర్‌న్యూస్‌బ్యూరో:** తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి బలిజలకు సముచిత స్థానం కల్పించిందని నంద్యాల టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్‌ఎండి ఫరూక్ అన్నారు. తెలుగుదేశం అధికారంలోకి వచ్చిన తర్వాత సామాజిక వర్గాలకు న్యాయం చేస్తామన్నారు. 20 ఏళ్ళుగా రాష్ట్రంలో బలిజ, ఆర్యవైశ్యులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. శుక్రవారం తెలుగుదేశం కార్యాలయంలో తెదేపాలో చేరిన ఐఎంఎ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డా. రవికృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఫరూక్‌తోపాటు రాష్ట్ర కార్యదర్శులు రామచంద్రరావు, ఏవిఆర్ ప్రసాద్‌లు పాల్గొన్నారు. ఫరూక్ మాట్లాడుతూ సీమలో మైనార్టీల తర్వాత బలిజలు రెండవ స్థానంలో ఉన్నారన్నారు. 20 ఏళ్ళుగా ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మెన్ పదవులు దక్కలేదన్నారు. ఉన్నత విద్యకు బలిజలను జగన్ దూరం చేశారన్నారు. సాక్ష్యాత్తు బహిరంగ సభలో ముఖ్యమంత్రి జగన్ బలిజలకు రిజర్వేషన్లు ఎందుకు ఇవ్వాలని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. నంద్యాలలో బలిజలకు మున్సిపల్ వైస్ చైర్మెన్ పదవి ఇస్తానని హామీ ఇచ్చి విస్మరించారన్నారు. తెలుగుదేశంపై నమ్మకంతో ప్రముఖులు, విద్యా వంతులు, మేధవులు పార్టీలో చేరుతున్నారన్నారు. డా. రవికృష్ణ మాట్లాడుతూ రెండు దశాబ్దాలుగా దివ్యాంగులకు సేవ చేస్తున్నానన్నారు. దివ్యాంగులకు జులై నుంచి 6 వేలు పింఛన్ ఇవ్వడం ఆకర్షణ కలిగించిందన్నారు. పూర్తి వికలాంగులకు రూ.10 వేలు పింఛన్ ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అందరికి ఇబ్బంది కలిగించే విధంగా వైసీపీ చేయడం బాధ కలిగిస్తుందన్నారు. టీడీపీ ప్రభుత్వం ల్యాండ్ టైటిలింగ్ రద్దు చేస్తామని చెప్పడంతో టీడీపీలో చేరానన్నారు. వైసీపీలో అసంతృప్తిగా ఉన్నానని, బలిజ కళ్యాణ మండపానికి శిల్పా మోహన్‌రెడ్డి హామీ ఇచ్చి నిధులు ఇవ్వలేకపోయారన్నారు. అలాగే మున్సిపల్, మార్కెట్ యార్డు చైర్మెన్ పదవులు ఇవ్వలేదన్నారు. చివరకు వైస్ చైర్మెన్ అవకాశం ఇవ్వలేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బలిజ సామాజిక వర్గాల్లో నాయకులకు సీట్లు కేటాయించలేదన్నారు. కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ఆరు జిల్లాల్లో ఒక డైరెక్టర్ పోస్టు ఇవ్వలేదన్నారు. నంద్యాలలో ఎన్టీర్ కాంప్లెక్స్, పార్కు, సమ్మర్ స్టోరేజ్, అదే విధంగా సొంత స్థలాలు ప్రజలకు ఇచ్చిన ఘనత ఫరూక్‌కే దక్కుతుందన్నారు. వ్యక్తిగత ప్రయోజనాలు, పదవులు ఆశించి రాలేదన్నారు. ఫరూక్ గెలుపు కోసం కృషి చేస్తానన్నారు. ఎన్నికల్లో వైసీపీకి బలిజల సత్తా చూపిస్తామన్నారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రామచంద్రరావు మాట్లాడుతూ బలిజలకు రిజర్వేషన్లు కల్పించలేమని జగన్ ప్రస్థావించడాన్ని తప్పు పట్టారు. వైసీపీ నుంచి వలసల్లా టీడీపీలో చేరుతున్నారన్నారు. టీడీపీ బలానికి డా. రవికృష్ణ చేరిక మరింత బల చేకూరుస్తుందని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక విదేశీ విద్య విద్యార్థులకు దూరమైందన్నారు. టీడీపీలో ఉన్న ఆదరణ వైసీపీలో లేదన్నారు. బలిజలను పూర్తిగా విస్మరించిన పార్టీ వైసీపీ పార్టీ అన్నారు. నంద్యాలలో బలిజలను విస్మరించి చేతులు కాలాకా ఆకులు పట్టుకున్న చందంగా ఒకరికి పదవులు ఇచ్చారన్నారు. ప్రముఖ పారిశ్రామికవేత్త వర్ధంశెట్టి రాజారాం మాట్లాడుతూ నంద్యాలలో మైనార్టీల తర్వాత బలిజలు అధికంగా ఉన్నా సామాజికంగా దెబ్బతిన్నారన్నారు. బలిజలకు అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. నంద్యాలలో 80 శాతం బలిజలు టీడీపీకి మద్దతు ఇస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల బలిజ సంఘం మాజీ అధ్యక్షులు రంగయ్య, మాజీ ఎంపిపి జ్వాలా తిరుమలేష్, పాణ్యం వెంకటేష్ , వెంకట సుబ్బయ్య, ప్రసాద్, శేఖర్ తదితరులు పాల్గొన్నరు.

### సంక్షేమం కావాలి అంటే..

# మళ్లీ జగన్ రావాలి



★ చంద్రబాబు కూటమి హామీలు నమ్మకండి
★ అవకాశం ఇస్తే ప్రతి పల్లె సమస్యలు తీరుస్తా
★ ఫ్యాన్ గుర్తుకు ఓటు.. చక్కటి పాలనకు మెట్టు
★ ఐదేళ్లు మంచి జరుగుంటేనే ఓటు వేయమన్న గుండె ఉన్న నేత
★ పొత్తులతో మీ ముందుకు రాలేదు
★ వైకాపా అభ్యర్థి బుట్టా, ఎర్రకోట, బిఆర్

**ఎమ్మిగనూరు , మేజర్‌న్యూస్ ప్రతినిధి :** రాష్ట్రంలో పేద ప్రజలను ఆర్థికంగా ఆదుకునే జగనన్న సంక్షేమ పథకాలు మళ్లి కావాలంటే జగనన్న ముఖ్యమంత్రిగా రావాలి ద్యేమంగా ప్రతి ఒక్కరూ మన ముందున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు రెండు సార్లు బటన్ నొక్కండి మరో ఐదేళ్లు ప్రజలకు సంక్షేమం కోసం సగనన్న నేరుగా వారి ఖాతాల్లో బటన్‌నొక్కి పథకాలు అందిస్తారని ఎమ్మిగనూరు వైకాపా అభ్యర్థి బుట్టా రేణుక , సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్మోహన్‌రెడ్డి, వీరశైవ లింగాయత్ చైర్మన్ వై. రుద్రగౌడు, బిఆర్ బసిరెడ్డిలు లు పేర్కొన్నారు. శుక్రవారం ఎమ్మిగనూరు మండలం బనవాసి, మల్కాపురం గ్రామాలతో పాటు గోనెగండ్ల మండలం అగ్రహారం, బైలుప్పల, గంజిళ్ల గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో బాగంగా రోడ్డుషోలు చేపట్టారు.. ఇందుకు ఆయా గ్రామాల్లో వారికి అపూర్వ స్వాగతం అందివచ్చింది.. భారీ ఎత్తున జనం రోడ్డుషోలో పాల్గొన్నారు. మహిలలు పెద్దెత్తున హారతులు పట్టారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు ఎన్నికల్లో సిగిల్ గా పోటీ పడేందుకు దైర్యం చాలక కేంద్రపార్టీ బిజేపితో పాటు జనసేనతో పొత్తులు పెట్టుకుని



అమలుకు నోచుకోని హామీలను అందిస్తానంటూ కపట ప్రేమలతో మీ ముందుకు వస్తున్నారు 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉంటూ రాష్ట్ర ప్రజలకు ఏమిచేశారన్నది గుర్తుంచుకుని ఓటు వెయ్యండి అన్నారు. పేదరిక నిర్మూలన దిశగా ముందుకు పోతున్న మన వైకాపా ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు .ఎమ్మిగనూరు ఎమ్మెల్యే ఎర్రకోట సహాయ సహకారాలతో ఎన్నికల బరిలో ఉన్న రేణుకమ్మ గెలుపు మనందరి సంక్షేమంతో పాటు మన ఊర్లు, మన వీధులు బాగుపడతాయన్నారు. చంద్రబాబుది స్కాంలతో దోచుకునే కూటమి అవ్వగా ప్రజలకు మంచి చెయ్యడం తన ప్రదాన ఎజెండా పెట్టుకున్న సంక్షేమాభివద్ధి నేత జగనన్నకు పట్టం కట్టడంతో మరోమారు అదే పాటు అభివృద్ధి, ఉద్యోగ అవకాశాలు అందివస్తాయన్నారు. మూడుప్రాంతాల అభివృద్ధి అంటూ విశాఖ నుండి పాలన రాజధాని, అమరావతి శాసన రాజధాని, కర్నూలు న్యాయ రాజధానిగా ఏర్పాటుకు సిద్ధం అని చెప్పిన జగనన్నకు వెన్నంటి నిలబడి కర్నూలు జిల్లా అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ బాగస్వాములు కావాలన్నారు. 2014 నుండి 2019 వరకు అమరావతి రాజధాని అంటూ పేదల భూములను పెత్తందారులకు దోచిపెట్టే పనిలో చంద్రబాబు మునిగేరే కాని అమరావాతి అనే గ్రాఫిక్‌ల రాజదాని ఎక్కడ ఏర్పాటు చేవారన్నారు. ఈ ఎన్నికల్లో కూటమి అభ్యర్థిని గెలిపించుకుంటే ఇప్పటివరకు ఎలా ప్రజలను . ఏ ప్రభుత్వం వల్ల మంచి జరిగిందో గుర్తించి పెత్తులతో కాకుండా మిమ్ములను నమ్ముకుని ఒంటరిపోరుకు వచ్చిన జగన్‌కోసం ఈ నెల 13 వతేదిన రెండు ఓట్లు ఫ్యానప్ గుర్తుకు వెయ్యాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ బసిరెడ్డి, సోగనూరు బీమిరెడ్డి జానకిరామిరెడ్డి, ఎంపిపి కేవన్న, సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## నియోజకవర్గం అభివృద్ధి కాటసానితోనే సాధ్యం



**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** పాణ్యం నియోజకవర్గం అభివృద్ధి అభివృద్ధి కాటసాని తోనే సాధ్యమని కాటసాని మాధవి లత అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నన్నూరు గ్రామంలోని బైరెడ్డి కాలనీలో ప్రతి ఇంటికి తిరుగుతూ వాలంటీర్ల ద్వారా కరోనా సమయంలో కూడా సంక్షేమ పథకాలు ఇంటికి అందించిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డి అని ప్రతి గ్రామంలో సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి అభివృద్ధికి పెద్దపీఠం వేసి ప్రతి ఇంటికి ప్రతి ఒక్కరికి నేరుగా లబ్ధి చేకూరేలా సంక్షేమ పథకాలు అందించడం జరిగిందని 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తు పై రెండు ఓట్లు వేసి కాటసాని రాంభూపాల్ రెడ్డి ఎమ్మెల్యేగా ఎంపీగా పోచ బ్రహ్మానంద రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శ్రీ రెడ్డి చెన్నారెడ్డి ఎంపీపీ తిప్పన్న సర్పంచ్ బ్రహ్మయ్య ఎంపీటీసీలు వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### సైకిల్ గుర్తుకు ఓటు వేసి

## తెదేపాను బలపర్చండి : బీసీ క్షీరారెడ్డి

**అవుకు, మేజర్‌న్యూస్ :** సైకిల్ గుర్తుకు ఓటు వేసి తెలుగుదేశం పార్టీని బలపర్చాలని బనగానపల్లె అసెంబ్లీ అభ్యర్థి బీసీ జనార్ధన్ రెడ్డి కుమార్తెలు బీసీ క్షీరారెడ్డి , మనోహరమ్మలు ప్రజలను కోరారు. వారు శనివారం సాయంత్రం అవుకు చేరుకొని కార్యకర్తల స్వాగతాల మధ్య శ్రీ లక్ష్మి చెన్నకేశవస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కోటా చుట్టుప్రక్కల ప్రాంతాల్లో ప్రజలను కలిసి తెలుగుదేశం పార్టీకి సంబంధించిన సూపర్ సిక్స్ పథకాలను మ్యానిఫెస్టోలోని పథకాలను ప్రజలకు వివరించి తమ తండ్రి జనార్ధన్ రెడ్డికి నంద్యాల పార్లమెంట్ అభ్యర్థి బైరెడ్డి శబరికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అఖండమైన మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. వైకాపా ప్రభుత్వం కేవలం మోసపూరితమైన దుశ్చర్యలతో కూడుకున్నటువంటి ప్రభుత్వమని ఈ ఎన్నికల్లో ఆ ప్రభుత్వాన్ని సాగనంపడానికి ప్రతి ఒక్కరూ తేదేపాకు మద్దతు ఇవ్వాలని వారు కోరారు. ఫించన్ల వ్యవహారంలో ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు ఎంతో అమానుషంగా ఉందని అవ్వా తాతలు బ్యాంకుల చుట్టూ తిరగలేక ఎండలకు తీవ్ర ఇబ్బందులు పడి ఎక్కడికక్కడ సొమ్మసిల్లి పడిపోతున్నారని ఈ రకంగా వారిపై వైకాపా ప్రభుత్వం కక్ష తీర్చుకుంటోందని నెపాన్ని తేదేపాపై నెట్టివేస్తుందని అన్నారు. తేదేపా వృద్ధుల ఫించన్‌లను ఇంటిదగ్గరే ఇవ్వాలని ప్రభుత్వంతో ఎంతో పోరాడుతోందని అన్నారు. స్త్రీ శక్తి పథకం ద్వార మహిళలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అలాగే వృద్ధాప్య ఫించన్ 4వేలకు పెంచడం జరిగిందని అన్నారు. ఇంకా అనేక సంక్షేమ కార్యక్రమాలు, రైతులకు, ప్రజలకు అందించడానికై తెలుగుదేశం పార్టీ కంకనం కట్టుకుందని ఇవన్నీ గుర్తించి ప్రజలు తేదేపాను బలపర్చాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట స్థానిక తేదేపా కార్యకర్తలు , అభిమానులు పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న క్షీరారెడ్డి

### చిన్నా, పెద్ద తేడా లేకుండా

# అందరి నోట జగనన్న మాట...

### వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి



ప్రజలకు అభివాదం చేస్తున్న విరుపాక్షి

**ఆలూరు, ఆస్పరి, మేజర్ న్యూస్.** రాష్ట్రంలో చిన్నా, పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరినోట జగనన్న మాట వస్తుందని ఆలూరు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బుసినే విరుపాక్షి అన్నారు. శుక్రవారం ఆస్పరి మండలంలోని చిగలి,ముత్తుకూరు, బిల్లేకల్,అట్టేకల్ గ్రామాలలో వారు మాజీ ఎమ్మెల్సీ మసాల పద్మజ,జేసిఎస్ కన్వీనర్ తెర్నెకల్ సురేంద్ర రెడ్డి,కురువ సంఘం నాయకురాలు శశికళ కృష్ణ మోహన్ తో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పేదవారికోసం 132 సార్లు బటన్ నొక్కారని వైసిపి ఎమ్మెల్యే, ఎంపి అభ్యర్థుల కోసం రెండు సార్లు ఈ వివిఎం పై బటన్ నొక్కాలని వారు కోరారు.అమ్మ ఒడి,చేయూత, ఆసరా,విద్యా,వసతి దీవెన వంటి పథకాలుకు అధిక మొత్తం కేటాయించారని అన్నారు. రైతులకు భరోసా కింద ఎరువులు, విత్తనాలు అందించామని అన్నారు. జగనన్న చెప్పిన మాటలను అమలు చేసి తీరుస్తాడు అని చెబితే చేసే దమ్మున్న నాయకుడు జగనన్న అని అన్నారు.బిల్లేకల్ మార్కెట్ ను మరింత అభివృద్ధి పరుస్తామని చిగలి,ముత్తుకూరు గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పిస్తామని



★ జగనన్న కోసం రెండుసార్లు బటన్ నొక్కాలి
★ చిగలి, ముత్తుకూరు, బిల్లేకల్ గ్రామాలలో వైసీపీ అభ్యర్థి విరుపాక్షి విస్తృత ప్రచారం

అన్నారు.ఇప్పటికే ఇల్లు లేని వారికి 3లక్షల ఇల్లు అందించామని మిగిలిన వారికి కూడా వచ్చే ఎన్నికల తర్వాత అందరికి స్థలాలు అందిస్తామని అన్నారు.ఆయా గ్రామాల్లో ప్రతి ఇంటికి వెళ్లి వైఎస్సార్ పార్టీని ఆదరించాలని ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యాలని





ప్రజలతో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి

అన్నారు. వైసిపి అధికారంలోకి వస్తేనే సంక్షేమ పథకాలు అందుతాయని పెన్షన్ లు ఇచ్చే వాలంటీర్లను తీసివేసి చంద్రబాబు అవ్వ,తాత లను కష్టపెట్టారని అన్నారు. కార్యక్రమంలో కన్వీనర్ పెద్దయ్య, మారయ్య,జానార్ధన్ నాయుడు, ధనుంజయ, మల్లికార్జున, ఎంపిపి రామాంజి నేయులు, జడ్పిటిసి దొరబాబు, సర్పంచ్, తోయ జాక్షప్ప, వేణుగోపాల్, కేశవరెడ్డి, మోహన్‌రెడ్డి, నాయుడు, కట్టెల గోవర్ధన్, ఎంపిటిసి రాధాకృష్ణ, సంజప్పలు పాల్గొన్నారు.

# సొంత నిధులతో మంచినీటి సరఫరా....

ఏపిఐఐసి డైరెక్టర్ బోరెడ్డి పుల్లారెడ్డి



ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేస్తున్న బోరెడ్డి పుల్లారెడ్డి

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ః**

పట్టణంలోని బీసి కాలనీ నందు కొద్ది రోజులుగా ప్రజలు మంచినీటి సమస్యతో ఇబ్బందులు పడుతుండటంతో ఏపిఐఐసి డైరెక్టర్ బోరెడ్డి పుల్లారెడ్డి తన సొంత నిధులతో ట్యాంకర్ ద్వారా కాలనీ వాసులకు మంచినీటిని సరఫరా చేశారు. బీసి కాలనీ ప్రజలకు మంచినీటి సమస్య తీరే వరకు ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేస్తానని ఆయన తెలిపారు. అనంతరం నీటి సమస్యను తెలుసుకొని సొంత నిధులతో ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేయిస్తున్న బోరెడ్డి పుల్లారెడ్డికి కాలనీ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకుల ఎర్రగుంట్లపల్లె వెంకటేశ్వరరెడ్డి, భూశెట్టి చిన్నసుంకయ్య, బోరా సంజీవరెడ్డి, ముక్కెళ్ళ వెంకటరాముడు, ప్రతాప్, నాగరాజు, బావిపల్లె సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# అర్చక, పురోహిత వృత్తుల బ్రాహ్మణులను ఆదుకోండి

డోన్ అర్చకులు



కోట్లకు వినతిపత్రం సమర్పిస్తున్న బ్రాహ్మణులు

**డోన్, మేజర్‌న్యూస్ః**

మండల నందు సుమారు 150 మంది అర్చక, పురోహిత వృత్తుల యందు బ్రాహ్మణులు నిరుపేదలుగా ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని, వారిని ఆదుకోవాలని డోన్ అర్చకులు కూటమి అభ్యర్థి కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా స్థానిక కోట్ల స్వగృహం నందు పురోహితులు కోట్లను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదలైన బ్రాహ్మణులకు ప్రభుత్వ పథకాలు, వృద్ధాప్య పించన్లు, అర్చకుల వేతనాలు, రెండు సెంట్ల ఇళ్ళ పట్టాలు, ఒక బ్రాహ్మణ భవనం నిర్మించి ఆదుకోవాలన్నారు. అలాగే ప్రైవేటు దేవాలయాల్లో విధులు నిర్వహించే అర్చకులకు తగు వేతనాలు ఏర్పాటు చేసేందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేదమాత గాయత్రీ బ్రాహ్మణ సంఘం నాయకులు, బ్రాహ్మణులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఆసుపత్రుల తనిఖీ

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :**

నంద్యాల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పట్టణంలోని వివిధ ప్రైవేట్ ఆసుపత్రులను తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా కేవీఆర్ ప్రైవేట్ ఆసుపత్రి, దుర్గ ఆసుపత్రి, మూర్తి ఆర్థో ఆసుపత్రులను తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆసుపత్రి నిర్వాహకులు తగు సూచనలు చేశారు. రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, రిజిష్టర్‌లను తనిఖీ చేసి సంబంధిత సిబ్బందికి తగు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రులలో సిబ్బందికి అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ఎలా జాగ్రత్తలు తీసుకుంటారో సిబ్బందిని అడిగి తెలుసుకుని ప్రతి ఆసుపత్రిలో పనిచేస్తున్న సిబ్బందికి అగ్ని ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రతి ఆసుపత్రిలో బయో మెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ద్వారా వారి ప్రామాణికాలు పాటిస్తూ ఎప్పటికప్పుడు రెన్యువల్ చేసుకోవాలన్నారు. అలాగే పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సర్టిఫికెట్ కలిగి ఉండాలన్నారు. శానిటేషన్ ప్రామాణికాలు పాటించాలి ప్రతి ఆసుపత్రిలో మంచినీరు అందుబాటులో ఉంచాలన్నారు.



ప్రైవేట్ ఆసుపత్రిని తనిఖీ చేస్తున్న ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఆర్.వెంకటరమణ

# వైసీపీకి భారీ షాక్

కోట్ల సమక్షంలో టిడిపిలో
కొనసాగుతున్న వలసల పర్వం
ఒక్కొక్కరుగా వైసీపీని
వీడుతున్న పార్టీ సీనియర్ నేతలు



కోట్ల సమక్షంలో టిడిపిలో చేరిన చనుగొండ్ల గ్రామ వైకాపా నాయకులు, కార్యకర్తలు

**డోన్, మేజర్‌న్యూస్ః**

నియోజకవర్గ కూటమి అభ్యర్థి కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి సమక్షంలో వైకాపా నుండి టిడిపిలోకి వలసల పర్వం రోజురోజుకు ఊపదంకుంటుంది. శుక్రవారం పట్టణంలోని టిడిపి కార్యాలయం నందు మండల పరిధిలోని చనుగొండ్ల గ్రామానికి చెందిన వెంకోబరావు ఆధ్వర్యంలో బెలగంటి నాయుడు, గుండ్లకొండ రంగయ్య, పెద్దరంగయ్య, వెంకటేష్, పెద్దయ్య, కోతికొండ బీమన్న, శ్యామ్‌సుందర్‌లతోపాటు 150 కుటుంబాలు, ప్యాపిలి మండల పరిధిలోని ఎర్రగుంట్లపల్లె గ్రామానికి చెందిన బత్తుల రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో 50 కటుటుంబాలు వైకాపా నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అదే విధంగా మండల పరిధిలోని ఎద్దుపెంట గ్రామానికి చెందిన సిపిఐ నాయకులు ఓబులాపురం గ్రామ టిడిపి నాయకుడు నారాయణ ఆధ్వర్యంలో 50 కుటుంబాలు టిడిపిలో చేరాయి. టిడిపిలో చేరిన వారిలో ఎర్రగుంట్లపల్లె గ్రామానికి చెందిన ఎండ రాజేంద్ర, రమేష్, రూకల నాగార్జున అండ్ బ్రదర్స్, కాటినేటి చిరంజీవి, గుంతకంటి రంగస్వామి, పరదేశి రమేష్, సందోలి రామాంజి, చలమయ్య, రంగన్న, రాము, రామాంజి, వెంకటేష్, రామదాసులు చేరారు. అనంతరం టిడిపి నాయకుడు ఎర్రగుంట్లపల్లె బత్తుల రమేష్‌రెడ్డి మాట్లాడుతూ డోన్ నియోజకవకర్గ ఉమ్మడి అభ్యర్థి కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి గెలుపుకోసం అహర్నిషలు కష్టపడుతున్నామని, మచ్చలేని మహానేత కోట్లను ప్యాపిలి మండలంలో అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. ఇప్పటికే ప్యాపిలి మండలంలోని కలచట్ల, ఎర్రగుంట్లపల్లె తదితర గ్రామాల నుండి వైకాపాను వీడి కోట్ల సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నట్లు ఆయన తెలిపారు. వైకాపాప్రభుత్వాన్ని ప్రజలు అంతమొందించేందుకు సిద్దంగా ఉండాలని, కోట్లను భారీ విజయంతో గెలిపించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు లక్కసాగరం లక్ష్మిరెడ్డి, మాజీ జడ్పిచైర్మన్ బత్తిన వెంకటరాముడు, రాష్ట్ర కార్యదర్శి వై.నాగేశ్వరరావుయాదవ్, ఓబులాపురం శేషిరెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ రాజా నారాయణమూర్తి, మాజీ ఎంపిపి శేషఫణిగౌడ్, టిడిపి మండల అధ్యక్షులు శ్రీనివాసులుయాదవ్, వలసల రామకృష్ణ, వడ్డె మహరాజ్, టిడిపి ఎస్సి సెల్ రాష్ట్ర కార్యదర్శి గంధం శీను, ఎద్దుపెంట మాజీ సర్పంచ్ ఈశ్వరయ్య, మల్లేశ్వరయ్య, తాడూరు వెంకటరమణయ్య, అనుంపల్లె రంగనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



# పాణ్యంలో ఎగిరేది.. వైకాపా జెండానే...!

- నిత్యం ప్రజల్లో ఉండే నాయకులకు ఓటెయ్యండి
- టీడీపీ నాయకులకు ఎన్నికలు వస్తేనే ప్రజలు గుర్తుకొస్తారు
- 95 శాతం హామీలను నెరవేర్చిన ఘనత మాదే
- పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

**గడివేముల, మేజర్‌న్యూస్ :**

నిత్యం ప్రజల్లో ఉండే నాయకులకు ఓటు అడిగే అర్హత ఉందని, కేవలం ప్రజలంటే ఓటర్లుగా భావించి ఎన్నికల సమయంలో మాత్రమే మీ వద్దకు వచ్చే నాయకులను నమ్మకంటి అని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన గడివేముల మండలంలోని బూజునూరు, గ్రంధివేముల, చిందుకూరు, తిరుపాడు, కొరటమద్ది గ్రామాలలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. వైసీపీ నాయకులు అభిమానులు ఎమ్మెల్యేకు గజమాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా గత ఐదు సంవత్సరాలు పాలనందించారన్నారు. గత ఎన్నికలకు ముందు మేనిఫెస్టోలో పొందుపరచిన హామీలను 95 శాతం నెరవేర్చిన ఘనత వైసీపీ ప్రభుత్వానికి దక్కిందన్నారు. నవరత్నాల అమలుతోపాటు ప్రతి ఇంటికి నేరుగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడం గతంలో ఏ ముఖ్యమంత్రి చేయలేదన్నారు. వాలంటరీ, సచివాలయ వ్యవస్థలను తీసుకువచ్చి ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులుగా వారిని పెట్టి ప్రజలకు ఏ ఇబ్బందులు రాకుండా చూసుకున్న నిజమైన నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడిడ అన్నారు. తమ దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించామని, పాణ్యం నియోజకవర్గంలో తన పరిధిలో ఉన్నంతవరకు పూర్తిస్థాయిలో ప్రజలకు అండగా నిలబడడం జరిగిందన్నారు. ఒకటో తేది పింఛన్ ఇంటి వద్దకు రావాలన్న సంక్షేమ పథకాలు మీ గడప వద్దకు చేరాలన్న, వాలంటరీ సచివాలయ వ్యవస్థల సేవలు మఖు చేరాలన్న మళ్లీ ప్యాన్‌గుర్తుకే ఓటు వేస్తే అవి సాధ్యపడతాయని లేదంటే తెలుగుదేశం పార్టి నాయకులు వ్యవస్థను సర్వనాశనం చేస్తారన్నారు. గతంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టి పాణ్యం నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో నిర్లక్ష్యం చేసిందని, ప్రజల బాగోగులను ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. చుట్టపు చూపుగా వచ్చే నాయకులను ప్రజలు నమ్మకూడదని మరోసారి ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గంలో ఉన సమస్యలన్నిటిని పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. బూజునూరు గ్రామంలో ఎస్ఆర్‌బీసీ కాలువపై ఎలక్షన్ తర్వాత బ్రిడ్జి నిర్మాణం చేపడతామని, జిందాల్ యాజమాన్యంతో మాట్లాడి సీఎస్ఆర్ నిధుల కింద గ్రామాల అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఆర్బి చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీపీ నాగమద్దమ్మ, మండల వైసీపీ అధ్యక్షుడు శివరామిరెడ్డి, వైసీపీ నాయకులు రఘుమాధవరెడ్డి, చిందుకూరు వెంకటకృష్ణారెడ్డి, గని ఆనందరెడ్డి, మేఘునాథ్‌రెడ్డి, అనిల్ కుమార్‌రెడ్డి, ఎల్లారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, పుల్లయ్య డాలుస్వామి, దుర్వేసి కృష్ణారెడ్డి, కొరటమద్ది సర్పంచ్ నాగేశ్వరరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, బాలచెన్ని తదితరులు పాల్గొన్నారు.



ప్రచారంలో మాట్లాడుతున కాటసాని రాంభూపాల్‌రెడ్డి

# జులపల్లి చెక్‌పోస్టులో భారీగా మద్యం స్వాధీనం



గాజులపల్లి చెక్‌పోస్ట్ వద్ద స్వాధీనం చేసుకున్న మద్యం కేసులు

**మహానంది, మేజర్‌న్యూస్ :**
మహానంది మండల పరిధిలోని గాజులపల్లి వద్ద ఉన్న జిల్లా చెక్‌పోస్ట్‌లో భారీగా మద్యంను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న తనిఖీలలో భాగంగా నంద్యాల నుంచి గిద్దలూరు వైపు వెళ్తున్న లారీని తనిఖీలు చేశారు. లారీ నిండా దాదాపు 800 కేసుల గోవాకు చెందిన మద్యం తరలిపోతుండటంతో లారీని సీజ్ చేశారు.
మద్యం కేసులను స్వాధీనం చేసుకున్నారు. నంద్యాల డిఎస్పీ రవీంద్రనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ తనిఖీల్లో

## – లారీ సీజ్

రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన లారీలో తరలిపోతున్న మద్యం పట్టుబడినట్లు పోలీసులు తెలిపారు. ఓటర్లను ప్రలోబ పెట్టేందుకు ఈ మద్యంను తరలిస్తున్నట్లు ప్రాథమిక అంచనా వేశారు. ఈ తనిఖీలలో సిఐలు శివకుమార్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రావు, సూర్యమౌళి, మహానంది ఎస్సై నాగేంద్ర ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. దీని పై జిల్లా స్థాయి ఉన్నతాధికారులకు సమాచారం అందించి కేసును పరిశీలిస్తున్నారు.




సీజ్ చేసిన రాజస్థాన్‌కు చెందిన లారీ

# ఆర్యవైశ్యులు సేవలో ..విద్యార్థులు చదువులో ముందుంటారు



విద్యార్థినిని సత్కరిస్తున్న ఆర్యవైశ్యులు

**నంద్యాల రూరల్, మేజర్‌న్యూస్ :**
సమాజంలో ఆర్యవైశ్యులు సేవ చేయడంలో అదే విధంగా విద్యార్థులు మంచి ప్రతిభ చూపుతూ చదువులో ముందుంటారని నంద్యాల వాసవి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు భవనాసి వాసు తెలిపారు. శుక్రవారం పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ ఆలయంలో 10వ తరగతి, ఇంటర్మీడియట్‌లో అత్యున్నత ప్రతిభ కనబరిచి మంచి మార్కులు సాధించిన ఆర్యవైశ్య విద్యార్థులకు మెమెంటోతో పాటు ప్రశంసా పత్రాన్ని అందించి సత్కరించారు. ఈ సందర్భంగా భవనాసి వాసు మాట్లాడుతూ ఆర్థిక స్థోమత లేక ఎందరో విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారని అన్నారు. ఆర్యవైశ్యులు సాయం చేస్తారే కానీ సాయం అడగాలంటే ఇబ్బందులు పడుతున్నారనే విషయాన్ని గుర్తించడం జరిగిందన్నారు. అలాంటి విద్యార్థులకు సాయం చేయడానికి ముందుంటామని అన్నారు. కాశీ అన్నపూర్ణ సత్రం వారు విద్యార్థుల చదువుకు సాయం చేస్తున్నట్లు తెలిపారు. ఇది వరకు విద్యార్థుల చదువు కోసం రూ. 27 కోట్లను ఆర్థిక సాయం అందజేయడం జరిగిందన్నారు. ఆపద్బాంధవ సొసైటి, భవనాసి సేవా ట్రస్టు ద్వారా ఆర్యవైశ్య విద్యార్థులకు సాయం అందిస్తున్నామని అన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు నచ్చిన విద్యను చదివించాలని కోరారు. ఎక్కువ మార్కులు వచ్చిన తోటి విద్యార్థులను చూపుతూ చులకనగా మాట్లాడవద్దని తల్లిదండ్రులను కోరారు. 10వ తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాల్లో జయభేరి మోగించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బైసాని రామశేషు, మధుసుధన్‌రావు, నారాయణ, రాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# లారీ కార్మికుల సమస్యలను పరిష్కరిస్తా : మాజీ మంత్రి

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్**
: లారీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తానని మాజీ మంత్రి ఫరూక్ అన్నారు. శుక్రవారం లారీ యూనియన్ అసోసియేషన్ కార్యాలయంలో అధ్యక్షులు ఈ. ఆనంద్‌కుమార్‌రెడ్డి , కార్యదర్శి చాంద్‌బాషల ఆధ్వర్యంలో శుక్రవారం నంద్యాల టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఫరూక్, టీడీపీ రాష్ట్ర యువనాయకులు ఎన్‌ఎండి ఖలీల్‌లు పాల్గొన్నారు. ఫరూక్ మాట్లాడుతూ లారీ యూనియన్ అసోసియేషన్‌లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ట్రాన్స్‌పోర్టు రంగాన్ని అభివృద్ధి చేసి తగిన రాయితీలు, ప్రోత్సాహకాలు ఇస్తామన్నారు. యూనియన్ నాయకులు మాట్లాడుతూ టీడీపీకి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని, రాబోయే ఎన్నికల్లో టీడీపీ విజయానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ట్రెజరర్ మహేశ్వరరెడ్డి, సభ్యులు కలాం బాష, మహబూబ్ బాష, శ్రీనివాసులు, శేఖర్, రమణ, ఖాదర్ బాష , మహబూబ్ బాష , రసూల్, తదితర యూనియన్ నాయకులు పాల్గొన్నారు.



లారీ యూనియన్ అసోసియేషన్‌తో మాట్లాడుతున్న ఎన్‌ఎండి ఫరూక్

ఫరూక్‌కు మద్దతు తెలిపిన లారీ యూనియన్ అసోసియేషన్



టీడీపీలో చేరిన వైసీపీ నాయకులు

## ప్రజా మేనిఫెస్టోకు అనూహ్య స్పందన – ఎన్‌ఎండి ఫిరోజ్
## వైసీపీ నాయకులు టీడీపీలో చేరిక

తెలుగుదేశం ప్రజా మేనిఫెస్టోకు అనూహ్య స్పందన లభిస్తుందని నంద్యాల జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి ఎన్‌ఎండి ఫిరోజ్ అన్నారు. శుక్రవారం నంద్యాల నియోజకవర్గం గోస్పాడు మండలం ఎస్. కూలూరు గ్రామ వైసీపీ నాయకులు రామిరెడ్డి గారి భరత్‌కుమార్‌రెడ్డి, గోపవరం సుబ్బారెడ్డి, ఎద్దుల శశి, పుల్లయ్య తదితరులు తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు విడుదల చేసిన మేనిఫెస్టోలో ఉన్న సూపర్ సిక్స్ పథకాలకు ఆకర్షితులై టీడీపీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌ఎండి ఆధ్వర్యంలో శుక్రవారం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో గోస్పాడు మండల కన్వీనర్ తులసీశ్వరరెడ్డి, గోపాల్‌రెడ్డి, కొట్టాల శివనాగిరెడ్డి, వీరసింహారెడ్డి, భాస్కర్‌రెడ్డి, ఓబుల్‌రెడ్డి, గోపవరం రామేశ్వరరెడ్డి, ఏరాసు ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ల్యాబ్ టెక్నిషియన్లతో సమీక్షా సమావేశం



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ వెంకటరమణ

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :**
నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి ఎంసీహెచ్ సమావేశ భవనంలో శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వెంకటరమణ అధ్యక్షతన జిల్లా మలేరియా అధికారి కామేశ్వరరావు ఆధ్వర్యంలో జిల్లా ల్యాబ్ టెక్నీషియన్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో డాక్టర్ వెంకటరమణ మాట్లాడుతూ మలేరియా ఎలిమినేషన్ స్టేజిలో ఉన్నామని కావున నిర్దేశించిన లక్ష్యంలను ప్రతినెల పూర్తి చేయాలని అంతేకాకుండా ల్యాబ్‌లలో జరపాల్సిన అన్ని పరీక్షలను నిర్వహించి రికార్డులలో నమోదు చేయాలని, వరికి నిర్ధేశించిన సమయపాలన ప్రకారం విధులకు హాజరు కావాలని తెలిపారు. ఈసమావేశంలో జిల్లా మలేరియా అధికారి కామేశ్వరరావు మాట్లాడుతూ ఏప్రిల్ ఎలలో వారికి నిర్ధేశించిన లక్ష్యముల గురించి వెనుకబడి ఉన్న వారు ఏ విధంగా లక్ష్యలను పూర్తి చేయాలో తెలిపారు. డాక్టర్ శారదాబాయి మాట్లాడుతూ క్షయ వ్యాధి పరీక్షల లక్ష్యముల గురించి వెనుకబడి ఉన్న వారు ఏ విధంగా లక్ష్యములను పూర్తి చేయాలో తెలిపారు. ఈసమావేశంలో సహాయ మలేరియా అధికారి వరప్రసాదరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో ఉపాధి కూలీ మృతి

## – బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలి



మృతి చెందిన ఉపాధి కూలీకి నివాళులు అర్పిస్తున్న సిపిఎం నాయకులు

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :**
మండలంలోని శింగరాజుపల్లి గ్రామంలో ఉపాధి కూలీ గుండెపోటుతో శుక్రవారం మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి సమీపంలో ఉపాధి పనులు చేస్తుండగా ఒక్కసారిగా స్పృహ తప్పి పడిపోవడంతో తోటి కూలీలు గమనించి పనులు చేస్తున్న సమయంలోనే అస్వస్థతకు గురైనట్లు వారు తెలిపారు. మృతి చెందిన ఉపాధి కూలీ వెంకటేశ్వర్లు (60) కుటుంబాన్ని ఆదుకోవాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు సంజీవరాయుడు, స్వాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్వగ్రామంలో మృతునికి నివాళులు అర్పించి సానుబూతి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండుతున్న ఎండల్లో ఉపాధి పనులు చేయలేక కూలీలు మృతి చెందుతున్నట్లు ఆరోపించారు. బాధిత కుటుంబానికి రూ. 5 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. పని ప్రదేశంలో సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యేసన్న, దేవకుమార్, గోపాల్, శేఖం పాల్గొన్నారు.

# టిడిపి సీనియర్ నాయకులు మృతి

**చాగలమర్రి : మేజర్ న్యూస్**
మండలం లోని ముత్యాలపాడు గ్రామానికి చెందిన సీనియర్ టీడీపీ నాయకులు బాచుపల్లి లింగన్న(80) అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందాడు.విషయం తెలుసుకున్న టిడిపి నాయకులు లింగన్న మృత దేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబీకులకు తమ ప్రగాడ సంతాపం తెలియజేసారు. సంతాపం తెలిపిన వారిలో టిడిపి మండల కన్వీనర్ లాయర్ నరసింహారెడ్డి,మాజీ సర్పంచ్ లక్ష్మిరెడ్డి,నరసింహారెడ్డి,ఇండ్ల రమణా రెడ్డి,బ్రహ్మం, తదితరులు ఉన్నారు.



నివాళులు అర్పిస్తున్న టిడిపి నాయకులు

సూర్య

శనివారం | 04 మే 2024

## పారిశ్రామిక సందర్శన విద్యార్థులకు ఎంతో అవసరం

– ప్రిన్సిపల్ డా.ఎంవి సుబ్రమణ్యం



పారిశ్రామిక సందర్శనకు వెళ్తున్న విద్యార్థులు

**నంద్యాల రూరల్, మేజర్‌న్యూస్ :**
విద్యార్థులకు చదువుతో పాటు పారిశ్రామిక సందర్శన ఎంతో అవసరమని శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డా.ఎంవి సుబ్రమణ్యం పేర్కొన్నారు. నంద్యాల పట్టణ శివారులో ఉన్న శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాల ఎంబిఏ విభాగం ఆధ్వర్యంలో మొదటి సంవత్సరం విద్యార్థులు కర్నూలు పట్టణంలో దామోదర్ ఆయిల్ మిల్‌లో పారిశ్రామిక సందర్శన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ పారిశ్రామిక సందర్శన వల్ల విద్యార్థులు ఆచరణాత్మక జ్ఞానాన్ని తెలుసుకుంటారని అన్నారు. కంపెనీలు ఎలాంటి విధి విధానాలు ఎలా కలిగి ఉన్నాయి, వాటి రూపకల్పన, కంపెనీలు ఎలా ఉద్యోగాల భర్తీ నిర్వహిస్తున్నారు, మార్కెటింగ్, తదితర వాటి గురించి తెలుసుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## టీడీపీలో చేరిన వెంకటాపురం వైసీపీ నాయకులు



పార్టీ కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న బీసీ ఇందిరమ్మ

**బనగానపల్లెమేజర్,న్యూస్ః**
బనగానపల్లె మండల పరిధిలోని వెంకటాపురం గ్రామానికి చెందిన చాకలి కులస్థులు మాజీ వార్డు మెంబర్ చాకలి తిరుపతయ్య , చాకలి రమణ, చాకలి వెంకట రాముడు, చాకలి పెద్ద వెంకట రాముడు, చాకలి మధు శేఖర్, చాకలి రవి కుమార్, సుబ్బరాయుడు, శేఖర్, రమణయ్య, రవి కుమార్, సుబ్బలక్ష్మి, తిరుపతమ్మ, పూజిత తదితరులు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. వారికి బీసీ ఇందిరమ్మ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. 20రోజులు కష్టపడి తెలుగుదేశం పార్టీని గెలిపించుకుంటే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని బీసీ ఇందిరమ్మ అన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నా రెడ్డి, రామకృష్ణ, రామ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీలో చేరిన జంబులదిన్నె వైసీపీ నాయకులు

**బనగానపల్లెమేజర్,న్యూస్ః**
తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కాటసాని చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో బీసీ జనార్ధన్ రెడ్డికి మద్దతుగా తమ్మడపల్లె , జంబులదిన్నె గ్రామాలకు చెందిన వైకాపా నాయకులు నాగమద్దిలేటి, శ్రీకాంత్, మహేంద్ర, చంద్ర, శేషు, సుధాకర్, మద్దిలేటి, గోపాల్, రామకృష్ణ, సూరి, మధు, కుమార్, మనోహర్ రెడ్డి, కోడి రామకృష్ణ తదితర 50 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరారు.



పార్టీలో చేరిన కార్యకర్తలతో కాటసాని చంద్రశేఖర్ రెడ్డి

### నాపరాయి పరిశ్రమను దగా చేసిన

# అసమర్థ వైసీపీ ప్రభుత్వం

– రాయల్టీ చెక్‌పోస్టు ఎత్తివేస్తామని హామి ఇచ్చి మాట తప్పారు

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్ః**
కొలిమిగుండ్ల మండలం బెలుం , బెలుం సింగవరం, మీర్జాపురం గ్రామాలలో నిర్వహించిన ప్రజాగం కార్యక్రమంలో బీసీ ఇందిరా రెడ్డి పాల్గొన్నారు. ప్రజాగళం కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన బీసీ ఇందిరారెడ్డి స్థానిక టీడీపీ, జనసేన, బిజేపి, ఎం.ఆర్.పి.ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా బీసీ ప్రసంగిస్తూ నవరత్నాలలో నవ మోసాలు చేశారని, కరెంటు చార్జీలు పెంచారు, ఆర్టీసీ చార్జీలు పెంచారు ప్రతిదీ పెంచి సామాన్యుల నడ్డి విరుస్తుంది వైసీపీ ప్రభుత్వం ఎన్నికల ముందు మద్యపాన నిషేధం అని చెప్పి ఎన్నికల అయ్యాక నాసిరకం మద్యం అమ్ముతూ ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడింది వైసీపీ ప్రభుత్వం వైసీపీ నాయకులు రాయల్టీ చెక్‌పోస్టు ఎత్తివేస్తామని హామి ఇచ్చి మాట తప్పారు, యువతకు స్థానిక సిమెంట్ ఫ్యాక్టరీలో ఉపాధి కల్పిస్తామని మాట తప్పారు, బెలుం గ్రామంలో వైసీపీ నాయకులు గొప్పగా చెప్పుకొని సచివాలయం, రైతు భరోసా, హెల్త్ సెంటర్ నిర్మించలేకపోయారు,

బెలుం శింగవరం గ్రామంలో ఐదేళ్లు అధికారంలో ఉండి ఏమీ చేయకుండా 2024లో బ్రిడ్జి కట్టిస్తా, ధోభీఘాట్ కట్టిస్తానని మోసపూరిత హామీలిస్తున్నారు. మీర్జాపురం, పేరుసోమలకు కనెక్టింగ్ రోడ్డు వేస్తానని మాట తప్పారు వైసీపీ నాయకులు, మీర్జాపురం గ్రామంలో ఇంటింటికి కొలాయి అని ట్యాంకు కట్టినా పూర్తిస్థాయిలో అందించలేకపోయారు వైసీపీ నాయకులు ఇదే కాటసాని రామిరెడ్డి 2009లో కొలిమిగుండ్ల నుండి మీర్జాపురం బీటీ రోడ్డు వేస్తా అని మాట తప్పితే , మీర్జాపురానికి దాదాపు 2కోట్లతో బీటీ రోడ్డు వేసిన ఘనత బీసీ జనార్ధన్ రెడ్డిదేనన్నారు. నాపరాయి పరిశ్రమ యజమానులను గత ఐదేళ్లుగా ఇబ్బందులకు గురి చేస్తూ వారికి గతంలో ఎన్నికల హామీలలో భాగంగా రాయల్టీ చెక్‌పోస్టును ఎత్తివేస్తామని చెప్పి, కొట్టంలాగ ఉన్న చెక్‌పోస్టును బిల్డింగ్ కట్టిన అసమర్థులు ఈ వైసీపీ నాయకులు అని అన్నారు. నాపరాయి పరిశ్రమకు గత టీడీపీ ప్రభుత్వంలో ఒక చదరపు అడుగు



ప్రజలతో మాట్లాడుతున్న బీసీ ఇందిరమ్మ

రాయల్టీని 8 నుండి 5రూపాయలకు అలాగే 30శాతం ఉన్న డిఎఫ్‌ను 10శాతం తగ్గించడం జరిగింది. ప్రస్తుతం ఉన్న వైసీపీ ప్రభుత్వం ఒక చదరపు అడుగుకు 5రూపాయలు ఉన్న రాయల్టీ రేటును 6రూపాయలకు పెంచడం జరిగింది. అలాగే 40వేల రూపాయలు ఉన్న ఒక హెక్టారు డెడ్ రెంట్ (వార్షిక సంవత్సరం) 52వేలకు పెంచడం జరిగింది. అంతేకాకుండా ఏదైతే భారీ పరిశ్రమకు కండీషన్స్ పెడతారో ఆ కండీషన్స్ అన్నింటిని చిన్న పరిశ్రమ అయిన నాపరాయి పరిశ్రమపై కూడా పెట్టడం వలన గనుల యజమానులకు కార్మికులకు చాలా ఇబ్బంది అవుతుందన్నారు. తెలుగుదేశం పార్టీ గెలిచిన తరువాత నాపరాయి పరిశ్రమకు పాత పద్ధతి అమలు చేస్తుందని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వర రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, శంకర్ రెడ్డి, బిజేపి మండల కోఆర్డినేటర్ రామ్మోహన్, అప్పుల అమర్నాథ్, తెలుగుదేశం, జనసేన, బిజేపి, ఎం.ఆర్.ఎస్ నాయకులు, కార్యకర్తలు, బీసీ అభిమానులు పాల్గొన్నారు.

### చంద్రబాబు మానిఫెస్టో ప్రకటించడంతోనే

# టీడీపీ పార్టీ విజయం ఖాయమైంది

– చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం



ఎన్నికల శంఖారావం కార్యక్రమంలో
మాండ్ర, ఉమ్మడి టీడీపీ అభ్యర్థి జయసూర్య

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్:**
తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన మానిఫెస్టో అన్ని వర్గాల ప్రజలకు అనుకూలంగా ఉందని మానిఫెస్టోలో అన్ని కులాల వారికి సమన్యాయం చేసే విధంగా చంద్రబాబు నాయుడు మానిఫెస్టో ప్రకటించారని నంద్యాల పార్లమెంట్ ఇంచార్జి మాండ్ర శివానంద రెడ్డి, ఉమ్మడి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గిత్తా జయసూర్య అన్నారు. మండల పరిధిలోని పారుమంచాల, లింగాపురం గ్రామాలలో టీడీపీ ఎన్నికల శంఖారావం టీడీపీ మండల కన్వీనర్ వెంకటేశ్వర్లు యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎన్నికల శంఖారావంలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని పారుమంచాల , పి.లింగాపురం గ్రామంలో ఎన్నికల ప్రచారం, రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు మానిఫెస్టో ప్రకటించినపుడే తెలుగుదేశం పార్టీ విజయం ఖాయమైందని వారన్నారు.

ఒక్క అవకాశమంటూ అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడని ముఖ్యమంత్రి జగన్‌పై మండిపడ్డారు. చంద్రబాబు మానిఫెస్టో అన్నివర్గాలకు ఆశాజనకంగా ఉండడమే గాక బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు 50 సంవత్సరాలకే రూ.4వేల పించన్, దివ్యాంగులకు రూ.6వేల పించన్ అంతేగాకుండా మైనార్టీ సోదరులకు రూ.5లక్షల వడ్డీలేని రుణం, హజ్‌యాత్రకు రూ.1లక్ష నగదు, ఇమామ్, మౌజాన్లకు రూ.10వేలు, రూ.5వేల జీతభత్యాలు అందిస్తూ అన్ని వర్గాలకు న్యాయం చేస్తూ అందరినీ అభివృద్ధిలోకి తీసుకువచ్చే విధంగా మానిఫెస్టో ఉండడంతో ప్రజలంతా తిరిగి తెలుగుదేశం వైపే చూస్తున్నారని గంప గుర్తుగా సైకిల్ గుర్తుకే ఓట్లు గుమ్మరిస్తారని తెలుగుదేశం పార్టీ విజయాన్ని ఎవరూ అపలేరని వారన్నారు. రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి గిత్తా జయసూర్యను, తెలుగుదేశం పార్టీ ఉమ్మడి ఎపీ అభ్యర్థి అయిన బైరెడ్డి శబరిలను సైకిల్ గుర్తుపై ఓటువేసి గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెంకట రమణారెడ్డి, శివరామిరెడ్డి, లక్ష్మిరెడ్డి, బాల మద్దిలేటి, బండి జయరాజు, గిరీశ్వర్ రెడ్డి, సంపత్, రవికాంత్, లింగాపురం టీడీపీ నాయకుడు వేణుగోపాల్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, గోవింద్ రెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భక్తులను ఆకట్టుకున్న కర్ణాటక సంప్రదాయ నృత్యం

**శ్రీశైలం,మేజర్ న్యూస్:**
శ్రీశైల దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా నాట్యాంజలి నృత్య అకాడమీ, కైవారం, కర్ణాటక వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది. ఈ కార్యక్ర మములో



మహాదేవ శంభో,గజనయుతం,శంకర శ్రీగిరి, అంబాశాంభవి,భో..శంభో తదితర గీతాలకు పరిమళ అరులుమల్లి, చిరంత్ భరద్వాజ్, సి.ఆర్.అశ్విని, పావనికుమార్,వి.ఎస్. సుమిత, బి. నిశ్చిత,కె.జె.దుర్గ,ఎస్.తనుశ్రీ తదితరులు నృత్య ప్రదర్శన చేశారు.

## పార్టీలకతీతంగా సంక్షేమ

# పథకాలు అందించిన ఘనత సీఎం జగనన్నదే

వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్‌:
రాష్ట్రంలో పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందించిన ఘనత సిఎం జగనన్నకే దక్కిందని పత్తికొండ నియోజకవర్గం ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ అన్నారు. మండల పరిధిలోని గుంటుపల్లె, శ్రీరంగాపురం, బింగిదొడ్డి, కలుగొట్ల, పుల్లగుమ్మి, రామళ్ళకోట గ్రామాలలో శుక్రవారం రాష్ట్ర వైకాపా కార్యదర్శి కె.ప్రదీప్‌కుమార్‌రెడ్డి, వైకాపా నియోజకవర్గ యువనేత కంగాటి రామ్మోహన్‌రెడ్డి, జిల్లా వైకాపా అధ్యక్షులు సి్టా సత్యనారాయణమ్మ, కర్నూల్ కార్పోరేటర్ గాజుల శ్వేతారెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడ్డాక కరోనా సమయంలో జగనన్న వాలంటరీ వ్యవస్థ ద్వారా అవ్వతాతలకు, వికలాంగులకు, వితంతువులకు నేరుగా వారి ఇళ్ళ వద్దకే వెళ్ళి వైయస్ఆర్ పింఛన్ కానుకను పంపిణీ చేయడం జరిగిందని అవ్వతాతలకు గుర్తు చేశారు. కులం చూడలే, మతం చూడలే నీవు ఏ పార్టీ అని చూడలే అన్ని ప్రతిపక్ష పార్టీల వారికి కూడా అన్ని సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగనన్నదేనన్నారు.

జగనన్న ప్రభుత్వంలో నవరత్నాల పథకాలతో అర్హులైన ప్రతి ఒక్కరికి మేనిఫెస్టోలో ఇచ్చిన దాని కంటే ఎక్కువగానే అమలు చేయడం జరిగిందన్నారు. నాడు-నేడు కింద పాఠశాలల రూపురేఖలు మారాయని, పేదలకు ఇళ్ళ స్థలాలు, వైయస్ఆర్ చేయూత, జగనన్న తోడు, పక్కా ఇళ్ళ నిర్మాణం, సిసి రోడ్లు, సచివాలయాలు, ఆర్‌బికేలు, హెల్త్ సెంటర్లు తదితర అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందనారు. కావున ఈనెల 13వ తేదిన జరిగే ఎన్నికల్లో సంక్షేమ పథకాలు ఇలాగే కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అధిక మెజార్టీ ఇవ్వాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల కన్వీనర్ బొమ్మన రవీంద్రనాథ్‌రెడ్డి, సచివాలయాలు, గృహసారథుల కన్వీనర్ దేశాయి సమీర్‌కుమార్‌రెడ్డి, జడ్పిటిసి సుంకన్న, నాయకులు గద్దం రామకృష్ణ, సూదేపల్లె సర్పంచ్ బాలకృష్ణ, శ్రీరంగాపురం సర్పంచ్

పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ



ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న కంగాటి శ్రీదేవమ్మ

లావణ్య, ఎస్.పేరేముల సర్పంచ్ రాధాకృష్ణారెడ్డి, బింగిదొడ్డి సర్పంచ్, ఎంపిటిసిలు, శ్రీరంగాపురం గ్రామ నాయకులు బాలకృష్ణ, మాజీ ఎంపిటిసి పుల్లగుమ్మి నాగార్జునరెడ్డి, కలుగొట్ల జనార్ధన్‌రెడ్డి, భరత్‌కుమార్‌రెడ్డి, సుంకిరెడ్డి, వెంకటేశ్వర్లు, మండల వైకాపా నాయకులు కొత్తూరు వెంకటేశ్వరరెడ్డి, అల్లుగుండు శ్రీరామ్‌రెడ్డి, నర్సింగ్ అశోక్‌కుమార్‌రెడ్డి, పట్టణ వైకాపా కన్వీనర్ వెంకట్‌నాయుడు, పత్తికొండ మార్కెట్‌యార్డు డైరెక్టర్ గట్టు ఆరీఫ్, కోఆప్షన్ మెంబర్ మాలిక్‌భాష, బింగిదొడ్డి జగన్‌మోహన్‌రెడ్డి, సూదేపల్లి భాస్కర్‌రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, రమణారెడ్డి, నర్సాపురం కృష్ణారెడ్డి, రామళ్ళకోట మాజీ ఎంపిటిసి కృష్ణారెడ్డి, రాధాకృష్ణారెడ్డి, మండలపాపు శ్రీనివాసులు, శివ, పుల్లగుమ్మి వెంకటేశ్వర్లు, లింగం రామయ్య, ఈర్ల లక్ష్మినారాయణ, బోగోలు వెంకటరామిరెడ్డి, చక్రపాణిరెడ్డి, కలుగొట్ల రామాంజి, కమలాకర్, సీతారామయ్య, శేఖర్, గోవర్ధనగిరి రంగన్న, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైకాపా కండువా కప్పుకున్న కలుగొట్ల గ్రామ టీడీపీ నాయకులు



ఎమ్మెల్యే సమక్షంలో వైకాపా కండువ వేసుకున్న టిడిపి నాయకులు

వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్‌:
మండల పరిధిలోని కలుగొట్ల గ్రామానికి చెందిన పది మంది టిడిపి నాయకులు శుక్రవారం పత్తికొండ నియోజకవర్గం ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ సమక్షంలో గ్రామ వైకాపా నాయకులు గ్రామ వైకాపా నాయకులు జనార్దన్‌రెడ్డి, రామాంజినేయులు, కురవ వెంకటేశ్వర్లు, ఎస్.ఉస్సేన్‌మియ్యాల ఆధ్వర్యంలో వైయస్ఆర్ పార్టీ కండువా కప్పుకున్నారు. పార్టీలో చేరిన వారిలో తలారి పెద్దభీసన్న, తలారి బాలన్న, తుపాకుల గోపాలు, గొంది బలరాముడు, చింతమాను రాముడు, పింజరి మాబు, చాకలి ప్రతాప్, కోటకొండ బజారు, కురువ వెంకటేశ్వర్లు ఉన్నారు.

## వైకాపా ప్రభుత్వం వచ్చిన నాలుగు నెలలకి

# మదాసి, మాదారి కురువలకు ఎస్సీ సర్టిఫికేట్లు అందిస్తాం

వైకాపా కర్నూలు జిల్లా అధ్యక్షురాలు కె.సత్యనారాయణమ్మ

వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్‌:
రాష్ట్రంలో వైయస్ఆర్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాలుగు నెలలకి రాష్ట్రంలోని మాదాసి, మాదారి కురువలకు ఎస్సి సర్టిఫికేట్లు అందిస్తామని వైకాపా కర్నూలు జిల్లా అధ్యక్షురాలు కె.సత్య నారాయణమ్మ అన్నారు. శుక్రవారం ఆమె మాదాసి, మాదారి కురువ సంఘం మండల నాయకులతో మాట్లాడుతూ జగనన్న మన కురువ సామాజిక వర్గాన్ని గుర్తించి, నాకు కర్నూలు వైకాపా జిల్లా అధ్యక్షురాలిగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఎన్నికలు అయిన వెంటనే కర్నూలు మేయర్‌గా నేను ప్రమాణ స్వీకారం చేయబోతున్నానన్నారు. అలాగే టిడిపి ఎంపి అభ్యర్థిగా పోటీలో నిల్చున్న పంచలింగాల నాగరాజు ఆ పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడుకి రూ.30కోట్లు ఇచ్చి మరీ సీటును కొనుగోలు చేయడం జరిగిందన్నారు. కర్నూలు జిల్లాలో ఏడు అసెంబ్లీ, ఒక ఎంపి సీటును వైకాపా ప్రభుత్వం కైవసం చేసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ సంఘం నాయకులు చెరుకులపాడు శ్రీబీరప్పస్వామి గొర్రెలు, మేకల సొసైటీ అధ్యక్షులు కె.పెద్దసాలన్న, వెల్దుర్తి బ్రహ్మగుండేశ్వర గొర్రెలు, మేకల సొసైటీ అధ్యక్షుడు కె.రాజశేఖర్, మాజీ సర్పంచ్ గద్దం సోమన్న, రామదాసు, రామాంజినేయులు, తిరుపాలు, కర్నూలు కురువ సంఘం నాయకులు పాల్గొన్నారు.



కురువ సంఘం నాయకులతో మాట్లాడుతున్న సత్యనారాయణమ్మ

## ఫించన్ డబ్బులు బ్యాంక్ ఖాతాల నుండి కట్ చేశారు

★ లబోదిబోమంటున్న ఫించన్‌ధారులు

హొళగుంద,మేజర్‌న్యూస్‌:
తమకు ఇవ్వాల్సిన ఫించన్ డబ్బులను నేరుగా మా చేతికి ఇవ్వకుండా బ్యాంక్ ఖాతాలో వేయడంతో మా ఖాతాలో పడిన ఫించన్ డబ్బులను బ్యాంక్ అధికారులు కట్ చేశారని ఫించన్‌ధారులు లబోదిబోమంటున్నారు.బ్యాంక్ ఖాతాలో మినిమమ్ బ్యాలెన్స్ పెట్టకపోవడంతో ఫించన్ డబ్బులు పడిన వెంటనే ఖాతాలో ఉన్న డబ్బులను కట్ చేశారని మండల పరిధిలోని హెబ్బటం,హొళగుందలో కొందరు ఫించన్‌ధారులు వాపోయారు.నెలనెల వచ్చే ఫించన్‌తో గడుపుతున్న మాకు డబ్బులను బ్యాంక్ అధికారులు కట్ చేయడం సరైన పద్ధతి కాదన్నారు.ఈ విషయంపై బ్యాంక్ అధికారులను సంప్రదించిన ఫలితంలేక పోవడంతో నిరాశగా బ్యాంక్ నుండి తిట్టుకుంటు వెనదిరిన పరిస్థితి ఫించన్‌ధారులకు ఏర్పడింది.ఈ విషయంపై ఆధికారులు వెంటనే స్పందించాలని ఫించన్‌ధారులు,ప్రజలు కోరుతున్నారు.

## అక్రమ కర్ణాటక మద్యం పట్టివేత

కోసిగి మేజర్ న్యూస్:
మండల కేంద్రమైన కోసిగిలో అక్రమ కర్ణాటక మద్యాన్ని పట్టుకున్నట్లు సిఐ భాష, యస్ఐ రమేష్ తెలిపారు. శుక్రవారం కోసిగి గ్రామానికి చెందిన నాడుగేని వెంకటేష్ అనే వ్యక్తి స్కూటర్‌పై ఆరు వర్జినల్‌ఛాయిస్ విస్కీ టెట్రా బాక్సులను తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో దాడులు చేశామన్నారు. కందుకూరు నుండి కందుకూరు నుండి లక్ష్మినగర్ క్యాంప్ మీదుగా తరలిస్తుండగా వారు పట్టుకున్నామన్నారు. కేసు నమోదుచేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ దాడుల్లో కానిస్టేబుల్ నాగరాజు, ప్రకాష్ పాల్గొన్నారు.



కర్ణాటక మద్యంతో సెబ్ పోలీసులు

## తాగునీటి బోర్ల వైర్లు దొంగతనం

– స్టేషన్‌లో ఫిర్యాదు



దొంగలించబడిన బోర్ల విద్యుత్ వైర్లు

కోసిగి మేజర్ న్యూస్:
మండల కేంద్రమైన కోసిగిలో తాగునీటి బోర్ల వైర్లను గుర్తుతెలియని వ్యక్తులు దొంగలించినట్లు పంచాయితీ కార్యదర్శి తిరుమలేశ్వర్‌రెడ్డి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేశారు. పులికనుమ ప్రాజెక్టు దగ్గర తాగునీటికొరకు బోర్లను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. వాటికి అమర్చిన విద్యుత్ వైర్లను దొంగలించడం జరిగిందని స్టేషన్‌లో ఫిర్యాదుచేయడం జరిగింది. శుక్రవారం తెల్లవారుజామున వాటర్‌మెన్ బోరు దగ్గరకు వెళ్ళి బోర్‌మోటర్‌ను ఆన్ చేయాడానికి వెళితే విద్యుత్ వైర్లు లేకపోవడంతో పంచాయితీ కార్యదర్శికి తెలియజేయడం జరిగిందన్నారు. దొంగతనానికి పాల్పడినవారిపై కఠినచర్యలు తీసుకోవాలని పంచాయితీ కార్యదర్శి తిరుమలేశ్వర్‌రెడ్డి, రాజేష్ కోరారు.

## ముమ్మరంగా వాహనాల తనిఖీలు

కౌతాళం, మేజర్‌న్యూస్:
మండలంలోని బాపురం చెక్‌పోస్టు వద్ద శుక్రవారం ఎంసీసీ టీం, ఎఫ్ఎస్‌టీ టీం, పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీ చేపట్టారు. ఎంపీడీఓ రఘునాథ్‌గుప్తా, ఎస్ఐ నరేంద్రకుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో తనిఖీలు చేశారు. ఎన్నికలు సమీపిస్తున్నవేళ ప్రతి వాహనాన్ని తనికీ చేయడం జరిగిందని వారు చెప్పారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రూ.50 వేలకు మించి నగదు తరలించరాదని, అంతకు మించి తరలిస్తే సరైన ఆధారాలు ఉండాలన్నారు. అక్రమంగా మద్యం తరలించినా కేసులు నమోదు చేసి జైలుకు తరలిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది ఉన్నారు.



వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు, అధికారులు

# ఎకానమి

## APPSC, TSPSC గ్రూప్-1, 2 JL, DL

(గత వారంతరువాయి...)

**మహారత్న కంపెనీలు - అర్హత :**

భారతప్రభుత్వం 2010లో ఉన్నత మహారత్న వర్గాన్ని ఏర్పాటు చేసినది.

అర్హతలు :

1. నవరత్న హోదా ఉండాలి.
2. సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా నిబంధనల ప్రకారం ఇండియన్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో జాబితాలో నమోదు కాబడాలి.
3. పన్ను తర్వాత సగటు వార్షిక నికరలాభం గత మూడేళ్ళలో 5,000 కోట్లు దాటాలి.
4. సగటు వార్షిక టర్నోవర్ మూడు సంవత్సరాలకు 25,000 కోట్లు ఉండాలి.
5. సగటు వార్షిక నికర విలువ మూడు సంవత్సరాలకు 15,000 కోట్లు ఉండడం మొదలైనవి మహారత్న కంపెనీ కావడానికి అర్హతలు. అదేవిధంగా మహారత్న హోదా గల కంపెనీలు 5,000 కోట్ల విలువ వరకు పెట్టుబడి పెట్టే స్వేచ్ఛను కలిగి ఉండాలి.

**8. భారతదేశంలో 2024 నాటికి ఎన్ని నవరత్న కంపెనీలు ఉన్నాయి?**

ఎ. 13 బి. 14 సి. 15 డి. 16

జవాబు : డి

వివరణ : నవరత్న హోదాను 1997లో 9 కంపెనీలకు కల్పించారు. నవరత్న కంపెనీలు కేంద్రప్రభుత్వం నుండి ఎటువంటి ఆమోదం లేకుండా రూ.1000 కోట్లవరకు పెట్టుబడి పెట్టవచ్చు. 2024 జనవరి నాటికి 16 పరిశ్రమలకు నవరత్న హోదా కలదు. వీటి జాబితా క్రింది విధంగా ఉంది.

| వ.సంఖ్య | కంపెనీపేరు | స్థాపించిన సంవత్సరం |
|---|---|---|
| 1. | భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ | 1954 |
| 2. | హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ | 1940 |
| 3. | మహానగర్ టెలిఫోన్ నిగమ్ లిమిటెడ్ | 1986 |
| 4. | ఇంజనీర్స్ ఇండియా లిమిటెడ్ | 1965 |
| 5. | కంటైనర్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ | 1988 |
| 6. | నేషనల్ బిల్డింగ్స్ కన్స్ట్రక్షన్ కార్పోరేషన్ లిమిటెడ్ | 1960 |
| 7. | నేషనల్ అల్యూమినియం కంపెనీ లిమిటెడ్ | 1981 |
| 8. | నైవేలి లిగ్నైట్ కార్పోరేషన్ లిమిటెడ్ | 1956 |
| 9. | ఓఎన్‌జిసి విదేశీ లిమిటెడ్ | 1965 |
| 10. | నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ లిమిటెడ్ | 1958 |
| 11. | రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ | 1971 |
| 12. | షిప్పింగ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ | 1961 |
| 13. | రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్ | 2003 |
| 14. | రాష్ట్రీయ కెమికల్స్ & ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ | 1978 |
| 15. | ఐఆర్‌సిఓఎన్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ | 1976 |
| 16. | ఆర్ఐటిఇఎస్ లిమిటెడ్ | 1974 |

**మినీరత్న :**

2023 నాటికి 74 మినీరత్న కంపెనీలు ఉన్నాయి. వీటిని 62 మినీరత్న కేటగిరి-1 మరియు 12 మినీరత్న కేటగిరి-2 కంపెనీలుగా విభజించారు. వరుసగా మూడు సంవత్సరాల పాటు నిరంతర లాభాలు పొందుతూ సగటున సంవత్సరానికి ఆర్జించిన లాభం తప్పనిసరిగా 30 కోట్ల రూపాయలు ఉండే సంస్థలకు మినీరత్న-1 హోదా ఇస్తారు.

ఆర్థిక స్వయంప్రతిపత్తి పరంగా మినీరత్న-1 ఎంటర్‌ప్రైజెస్ కొన్ని షరతులకు లోబడి ప్రభుత్వ అనుమతి పొందకుండానే ఒక ప్రాజెక్టులో రూ. 100 కోట్ల వరకు పెట్టుబడి పెట్టవచ్చు. మినీరత్న-2 ఎంటర్‌ప్రైజెస్ గరిష్ట పరిమితి రూ.50కోట్లు. ఈ పరిమితులను వరుసగా రూ.500 కోట్లు మరియు రూ. 250 కోట్లకు పెంచారు.

**9. క్రింది జతలలో ఏది తప్పుగా జతచేయబడింది?**

ఎ. భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ – మినీరత్న

బి. ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా – నవరత్న

సి. హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ – నవరత్న

డి. ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్ లిమిటెడ్ – మహారత్న

జవాబు : బి

వివరణ : భారత ప్రభుత్వం ఫిబ్రవరి 2009లో ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) కంపెనీకి మినీరత్న కేటగిరి -1 హోదాను ఇచ్చినది.

# పారిశ్రామిక రంగం

**భారతదేశంలో ఖాయిలా పడ్డ పరిశ్రమలు – నివారణా చర్యలు :**

సిక్ ఇండస్ట్రీస్ కంపెనీ చట్టం -1985 ప్రకారం, ఒక కంపెనీ యొక్క నష్టాలు మరియు అప్పుల మొత్తం దాని ఆస్తుల కంటే ఎక్కువగా ఉంటే దానిని ఖాయిలా పడ్డ పరిశ్రమ అంటారు. సిక్ యూనిట్లు, బ్రేక్-ఈవెన్ పాయింట్ (మొత్తం రాబడి = మొత్తం ఖర్చు) కంటే తక్కువగా పనిచేస్తాయి. వాటి దీర్ఘకాలిక మనుగడ కోసం, నిధుల కోసం బాహ్య వనరులపై ఆధారపడవలసి ఉంటుంది.

నేషనల్ టెక్స్‌టైల్ కార్పోరేషన్ లిమిటెడ్ (ఎన్‌టిసి) ఏప్రిల్ 1968లో ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న ప్రైవేటురంగంలో అనారోగ్య వస్త్ర పరిశ్రమల వ్యవహారాల నిర్వహణ కోసం స్థాపించబడినది.

కంపెనీచట్టం – 1956 ప్రకారం 31 జులై 1970లో కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (సిసిఐ) ను స్థాపించారు. రైతుల నుండి పత్తిని కొనుగోలు చేసి వివిధ నూలు మిల్లులకు సప్లయి చేస్తోంది.

ది ఇండస్ట్రియల్ రీకన్‌స్ట్రక్షన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఐఆర్‌సిఐ), అనారోగ్యంతో ఉన్న పారిశ్రామిక సంస్థల పునరావాసం కోసం 1971లో స్థాపించబడినది. ఖాయిలా పడిన పరిశ్రమలకు విత్త సహాయాన్ని అందించడం దీని ముఖ్య విధి. 1985లో ఇండస్ట్రియల్ రీకన్‌స్ట్రక్షన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఐఆర్‌బిఐ) గా పునర్నిర్మించబడింది.

ఎన్.డి. తివారి కమిటీ సూచనల మేరకు 1985లో సిక్ ఇండస్ట్రీస్ కంపెనీ చట్టాన్ని ఏర్పాటు చేసారు. ఖాయిలా పడ్డ పరిశ్రమల నష్ట నివారణ చర్యలు, మరియు నియమ నిబంధనలను ఈ చట్టంలో రూపొందించారు.

సిక్ ఇండస్ట్రియల్ కంపెనీల చట్టం 1985 ప్రకారం ఏప్రిల్ 1987లో బోర్డ్ ఫర్ ఇండస్ట్రియల్ & ఫైనాన్షియల్ రీకన్‌స్ట్రక్షన్ సంస్థను ఏర్పాటు చేసారు. జబ్బుపడిన పారిశ్రామిక సంస్థల ఆర్థిక మరియు కార్యాచరణ పునర్నిర్మాణాన్ని అందించడం మరియు వాటిని పునరుద్ధరించడం మరియు పునరావాసం కల్పించడం దీని ప్రధాన విధి. ఖాయిలా పడ్డ సంస్థ మూసివేత, విలీనం మరియు కొనసాగింపు నిర్ణయాలను ఈ బోర్డ్ తీసుకుంటుంది.

ఖాయిలా పడ్డ సంస్థకు, భారమైన ఉద్యోగులను తగ్గించడం, ఖర్చులను ఆదా చేయడం మరియు ఉత్పాదకతను మెరుగుపరచడం కోసం స్వచ్ఛంద పదవీ విరమణ పథకం (వాలంటరీ రిటైర్‌మెంట్ స్కీమ్) 1998లో ప్రవేశపెట్టారు.

ఖాయిలా పడిన పరిశ్రమలను పునరుద్ధరించడానికి వీలుకాని పరిస్థితుల్లో 1999లో ఎక్జిట్ పాలసీని ఏర్పాటు చేసారు.

జాతీయ పునరుద్ధరణ నిధిని (నేషనల్ రెన్యువల్ ఫండ్ – ఎన్ఆర్ఎఫ్) ఫిబ్రవరి 1992లో 20 కోట్లతో ఏర్పాటు చేసారు. ఖాయిలా పడిన పరిశ్రమలను ఆదుకోవడానికి ఈ నిధిని ఏర్పరిచారు. ఫిబ్రవరి 2000లో ఎన్ఆర్ఎఫ్ రద్దు చేయబడినది.

భారతదేశంలో అనారోగ్యంతో ఉన్న పారిశ్రామిక సంస్థలకు పునరావాసం కల్పించడానికి ఇండస్ట్రియల్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఐఐబిఐ) ను 1997లో ఏర్పాటు చేసారు. ఖాయిలా పడిన పరిశ్రమల విత్త సహాయాన్ని అందించడం కోసం 1971లో ఏర్పాటు చేసిన ఐఆర్‌సిఐ కి 1985లో చట్టబద్ధత కల్పించి ఐఆర్‌బిఐగా మార్చారు. తర్వాత దీనిని 1997లో ఐఐబిఐగా పేరు మార్చారు.

ఖాయిలా పడ్డ సంస్థల పునర్నిర్మాణం, పునరుజ్జీవనంపై సలహాలివ్వడం కోసం 2004లో బోర్డ్ ఆఫ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ పబ్లిక్ సెక్టర్ ఎంటర్‌ప్రైజెస్ (బిఆర్‌పిఎస్ఇ)ను ఏర్పాటు చేసారు. ఇది పెట్టుబడుల ఉపసంహరణ లేదా సంస్థలను మూసివేయడంలో సూచనలు చేస్తుంది.

**పారిశ్రామిక విత్త సంస్థలు :**

పారిశ్రామిక సంస్థలు వాటి ఉత్పాదక కార్యకలాపాలకు వెచ్చించే విత్తం మొత్తాన్ని పారిశ్రామిక విత్తం అంటారు. వివిధ మూలాల నుండి సేకరించిన విత్తాన్ని పరిశ్రమలలో స్థిర మూలధనం, చర మూలధనంగా ఉపయోగిస్తాయి. పరిశ్రమలు తమకు కావలసిన మూలధనాన్ని క్రింద పేర్కొన్న వివిధ మార్గాల ద్వారా సమకూర్చుకుంటాయి.

1. పారిశ్రామిక కంపెనీలు డిబెంచర్లను, బాండ్ల ను జారీ చేయడం ద్వారా దీర్ఘకాలిక విత్తాన్ని పొందు తాయి.
2. పారిశ్రామిక విత్తానికి మరొక ఆధారం ప్రజల నుండి డిపాజిట్లు స్వీకరించడం
3. పారిశ్రామిక విత్త సంస్థల నుండి స్వల్పకాలిక, దీర్ఘకాలిక ఋణాలు తీసుకుంటాయి.
4. మార్కెట్‌లోకి వాటాలను జారీ చేయడం ద్వారా విత్తాన్ని సమకూర్చుకుంటాయి.
5. కంపెనీ, తనకు వచ్చిన లాభాలను పున:పెట్టుబడుల కోసం ఉపయోగించడం.
6. పరిమాణాత్మకంగా ఎక్కువ ప్రాధాన్యమైన మూలం సంస్థలోనే పొదుపు చేసుకోవడం.

**1. భారతపారిశ్రామిక విత్త కార్పోరేషన్ లిమిటెడ్ (ఇండస్ట్రియల్ ఫైనాన్స్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా-ఐఎఫ్‌సిఐ) :** జులై 1, 1948న భారత ప్రభుత్వంచే స్థాపించబడిన మొట్టమొదటి ఆర్థిక సంస్థ. ఐఎఫ్‌సిఐ అనేది ప్రభుత్వ రంగంలోని నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ. 1 జులై 1993లో పబ్లిక్ కంపెనీగా మార్చబడింది. ప్రస్తుతం దీనిని ఇండస్ట్రియల్ ఫైనాన్స్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్‌గా పిలుస్తున్నారు.

ఐఎఫ్‌సిఐ కొత్త ప్రాజెక్టులను ఏర్పాటు చేయడానికి, పాత ప్రాజెక్టుల విస్తరణకు, ఆధునికీకరణకు అవసరమైన మధ్యకాలిక, దీర్ఘకాలిక పరపతిని సమకూర్చుతుంది. ప్రస్తుతం ఐఎఫ్‌సిఐలో ఐడిబిఐ, సహకార బ్యాంకులు, ఎల్ఐసి,వాణిజ్య బ్యాంకులకు వాటాలున్నాయి.

**విధులు :**

1. పారిశ్రామిక సంస్థలకు 25 సంవత్సరాల కాలపరిమితి ఉన్న ఋణాలు దేశీయ కరెన్సీలో మంజూరు చేస్తుంది. కొన్ని ప్రత్యేక పరిశ్రమలకు విదేశీ కరెన్సీలో కూడా ఋణాలు ఇస్తుంది.
2. ప్రత్యక్షంగా విత్త సహాయం అందించడం ఈ సంస్థ ప్రధాన విధి.
3. పారిశ్రామిక సంస్థలకు మూలధన మార్కెట్‌లో ఋణాలకు హామీ ఇవ్వడం ద్వారా వాటి నిధుల సేకరణకు తోడ్పడుతుంది.
4. పారిశ్రామిక సంస్థలు స్వదేశంలో కాని, విదేశాల నుండి కాని యంత్ర సామాగ్రి కొనుగోలుకు సంబంధించిన వాయిదా చెల్లింపులకు హామీ ఇస్తుంది.
5. నూతనంగా ఏర్పాటు చేసే చిన్న, మధ్యతరహా పరిశ్రమలను గుర్తించడం, నిర్వహించడం మొదలైన అంశాల్లో మార్గదర్శకత్వం వహిస్తుంది.
6. పారిశ్రామిక సంస్థల షేర్లు, డిబెంచర్లను కొనుగోలు చేస్తుంది.
7. వెనుకబడిన ప్రాంతాల్లో ఏర్పాటు చేసే పారిశ్రామిక సంస్థలకు ప్రత్యేక రాయితీ ఇస్తుంది.
8. ఔత్సాహిక ఉద్యమదారులకు ప్రోత్సాహకాలు, సాంకేతిక శిక్షణ ఇస్తుంది.
9. విదేశీ సంస్థల నుండి విదేశీ కరెన్సీలో తీసుకున్న ఋణాలకు హామీ ఇస్తుంది.

**2. భారత పారిశ్రామిక అభివృద్ధి బ్యాంకు (ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా -ఐడిబిఐ) :** ఐడిబిఐ 1964 జులై1న రిజర్వు బ్యాంకుకు అనుబంధ బ్యాంకుగా వెలిసింది. 1976 ఫిబ్రవరి 16న కేంద్ర ప్రభుత్వ యాజమాన్యం కిందకు బదిలీ చేయడం ద్వారా ప్రభుత్వరంగ సంస్థగా రూపొందింది. 2004 అక్టోబరు1న ఐడిబిఐ లిమిటెడ్‌గా మార్పు చెందింది. 2004 అక్టోబరు నుండి షెడ్యూల్డ్ బ్యాంకుగా పనిచేస్తోంది.

ఇతర పారిశ్రామిక విత్త సంస్థలను సమన్వయం చేస్తూ, పారిశ్రామిక సంస్థలకు శిఖరాగ్ర బ్యాంక్‌గా చెలామణి అవుతున్నది.

**విధులు :**

1. ఇది పరిశ్రమలకు ప్రత్యక్ష, పరోక్ష దీర్ఘకాలిక విత్త సహాయాన్ని అందిస్తుంది.
2. వెనుకబడిన ప్రాంతాల్లో స్థాపించే పారిశ్రామిక సంస్థలకు వడ్డీ రాయితీ, సబ్సిడీలతో కూడిన ఋణాలను మంజూరు చేస్తుంది.
3. పారిశ్రామిక సంస్థలకు మూలధన ఉత్పత్తి సంస్థల నుండి యంత్రాలను వాయిదాల పద్ధతిలో కొనడానికి సహాయపడుతుంది.
4. అభివృద్ధి బ్యాంకుల సిబ్బందికి శిక్షణ ఇవ్వడం, ఔత్సాహిక ఉద్యమదారులకు ప్రాజెక్టు ఎంపికలో సాంకేతిక సహాయం చేయడం.
5. నూతన పారిశ్రామిక సంస్థల ఏర్పాటుకు తోడ్పడుతుంది.
6. గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టులు, వాటి ఆధునీకీకరణ, విస్తరణకు కావలసిన దీర్ఘకాలిక విత్త సహాయాన్ని అందిస్తుంది.
7. కార్పోరేట్ క్లయింట్‌ల అవసరాలను తీర్చడానికి ఎక్విప్‌మెంట్ ఫైనాన్స్, ఆస్తుల పరపతి, కార్పోరేట్ ఋణాలు వంటి వివిధ సదుపాయాలను సమకూర్చుతుంది.

**3. భారత పారిశ్రామిక, పరపతి పెట్టుబడి కార్పోరేషన్ లిమిటెడ్ (ఇండస్ట్రియల్ క్రెడిట్ & ఇన్వెస్ట్‌మెంట్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా – ఐసిఐసిఐ) :** ప్రయివేటు రంగంలోని చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధి కోసం విత్త సహాయాన్ని అందించడానికి ఐసిఐసిఐని 1951, జనవరిలో స్థాపించారు. ప్రస్తుతం దేశంలో రెండో అతిపెద్ద బ్యాంక్‌గా ఉంది. ఇది భారత్‌లో తొలి యూనివర్సల్ బ్యాంక్.

2002 మే 3న ఐసిఐసిఐ బ్యాంకు లిమిటెడ్‌ను ఐసిఐసిఐలో విలీనం చేయడం ద్వారా దేశంలో మొదటి యూనివర్సల్ బ్యాంకుగా ఆవిర్భవించింది. భారతదేశంలోని బ్యాంకులు, బీమా సంస్థలు, అమెరికా సంస్థలు, వ్యక్తులు, ఇంగ్లాండుకు చెందిన వినిమయ బ్యాంకులు, భారత్‌లోని సాధారణ ప్రజానీకం ఈ సంస్థలో వాటాదారులుగా ఉన్నారు.



ఎం.అన్నారెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ
హనుమకొండ.

APPSC Group -1 Prelims General Studies

# INDIAN ECONOMY

**77. భారతదేశంలోని బ్యాంకింగ్ యంత్రాంగానికి సంబంధించి క్రింది ప్రకటన /ప్రకటనలలో ఏవి చెల్లుబాటు అవుతాయి?**

1. నగదు నిల్వల నిష్పత్తి (సిఆర్ఆర్)ని పెంచడం వలన క్రెడిట్ సృష్టి పెరుగుతుంది.
2. నగదు నిల్వల నిష్పత్తి (సిఆర్ఆర్) కొత్త డిపాజిట్ బేస్‌కు మాత్రమే వర్తిస్తుంది. అయితే పెరుగుతున్న నగదు నిల్వల నిష్పత్తి (ఇంక్రిమెంటల్ క్యాష్ రిజర్వ్ రేషియో) (ఐసిఆర్ఆర్) ప్రత్యేకంగా కొత్త ఋణగ్రహీత ఋణ స్థావరాన్ని లక్ష్యంగా చేసుకుంటుంది.
3. మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేట్ (ఎమ్‌సిఎల్ఆర్) గణనలో టేనార్ ప్రీమియం ఒక ముఖ్యమైన భాగం.
4. మార్జినల్ స్టాండింగ్ ఫెసిలిటీ (ఎమ్ఎస్ఎఫ్) దీర్ఘ కాలిక పాలసీ రేటుగా ఉపయోగించబడుతుంది, సాధారణంగా బ్యాంక్ రేటు కంటే తక్కువగా ఉంటుంది.

దిగువ ఇవ్వబడిన కోడ్‌లను ఉపయోగించి సరైన సమాధానాన్ని ఎంచుకోండి :

1. 1 మరియు 4  2. 3 మాత్రమే
3. 4 మాత్రమే  4. 1,3 మరియు 4

**78. పేదరికానికి వ్యతిరేకంగా భారతదేశం చేస్తున్న పోరాట సందర్భంలో ఈ క్రింది ప్రకటనలను పరిగణించండి**

1. ప్రాపంచిక బహుమితీయ పేదరిక సూచీ (ఎమ్‌పిఐ) వలె కాకుండా, నీతి ఆయోగ్ అభివృద్ధి చేసిన జాతీయ బహుమితీయ పేదరిక సూచీ (ఎమ్‌పిఐ) ఆల్కైర్ ఫోస్టర్ (ఎఫ్) పద్ధతిని ఉపయోగించదు.
2. గ్రామీణ జనాభాతో పోలిస్తే పట్టణ జనాభాలో పేదరికం పెద్దగా క్షీణించింది.
3.ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ ప్యాకేజీలో (పిఎమ్‌జికెపి) ఆహార ధాన్యాల హక్కుల కవరేజీ ఉంటుంది.
4. బహుమితీయ పేదరిక సూచి (ఎమ్‌పిఐ) ను బహిమితీయ పేదరికం మరియు పేదరికం యొక్క తీవ్రతను జోడించడం ద్వారా గణిస్తారు.

పై ప్రకటన /ప్రకటనలలో ఏది/ఏవి చెల్లుబాటు అవుతాయి?

1. 1 మరియు 4  2. 3 మాత్రమే
3. 1 మరియు 3  4. ఏదీ చెల్లదు.

**79. పట్టణ అవస్థాపన సౌకర్యాల అభివృద్ధి నిధికి (యుఐడిఎఫ్) సంబంధించి క్రింది ప్రకటన /ప్రకటనలో ఏది/ఏవి చెల్లుబాటు అవుతాయి?**

1. జి-సెక్ మార్కెట్ నుండి తీసుకోబడిన రిజర్వు బాండ్ల ద్వారా నిధి స్థాపించబడుతుంది.
2. టైర్ 2 మరియు టైర్ 3 నగరాల్లో పట్టణ అవస్థాపన సౌకర్యాలను రూపొందించడానికి ఈ నిధి ప్రత్యేకంగా ప్రైవేటు ఏజెన్సీల ద్వారా పొందబడు తుంది.
3. యుఐడిఎఫ్ కోసం అర్హత కలిగిన కార్యకలాపాలు గృహనిర్మాణ మరియు పట్టణ వ్యవహారాల మంత్రిత్వశాఖ యొక్క మిషన్లు మరియు కార్యక్రమాలకు అనుసంధానించబడి ఉంటాయి.
4. ఈ నిధి సమిష్టిగా మున్సిపల్ కో ఆపరేటివ్ బ్యాంకుల క్లస్టర్ ద్వారా నిర్వహించబడుతుంది.

దిగువ ఇవ్వబడిన కోడ్‌లను ఉపయోగించి సరైన సమాధానాన్ని ఎంచుకోండి :

1. 3 మాత్రమే  2. 1,2 మరియు 4
3. 2,3 మరియు 4  4. 2 మరియు 3

**80. భారతదేశంలో స్టార్టప్ ఎకోసిస్టమ్‌కు సంబంధించి, క్రింది ప్రకటనలలో ఏది/ఏవి చెల్లుబాటు అవుతాయి?**

1. స్టార్టప్ అగ్రి-బిజినెస్ ఇంక్యుబేషన్ ప్రోగ్రామ్ కింద స్వీకరించబడిన దరఖాస్తుల ఎంపిక ప్రక్రియకు మేనేజ్ (నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ మేనేజ్‌మెంట్) కేంద్రం అధ్యక్షత వహించదు.
2. మార్గదర్శనం, సలహా, సహాయం, స్థితిస్థాపకత మరియు వృద్ధి (మార్గ్) అనేది ఎమర్జింగ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (కృత్రిమ మేధస్సు) (ఏఐ) సెక్టార్‌లో స్టార్టప్‌లకు మార్గనిర్దేశం చేయడానికి ఒక ప్రత్యేకమైన వన్-స్టాప్ ప్లాట్ ఫారమ్.
3. స్టార్టప్ ఇండియా సీడ్ ఫండ్ స్కీమ్ స్టార్టప్‌లకు ప్రూఫ్ ఆఫ్ కాన్సెప్ట్ ట్రయల్స్ నిర్వహించడానికి ఆర్థిక సహాయం అందించడం లక్ష్యంగా పెట్టుకుంది.
4. స్టార్టప్‌ల కోసం ఫండ్ ఆఫ్ ఫండ్స్ స్కీమ్ (ఎఫ్ఎఫ్ఎస్) అనేది సెబీలో రిజిస్టర్ చేయబడిన వివిధ ప్రత్యామ్నాయ పెట్టుబడి నిధులకు (ఏఐఎఫ్‌లు) సహకారం అందించడానికి ఉద్దేశించబడింది.

సరైన సమాధానాన్ని ఎంచుకోండి :

1. 1 మరియు 2  2. 2,3 మరియు 4
3. 3 మరియు 4  4. 1 మాత్రమే

**81. కింది ధృవీకరణ (ఎ) మరియు కారణం (ఆర్) లను పరిగణించండి మరియు సరైన కోడ్‌ను ఎంచుకోండి**

ధృవీకరణ (ఎ) - జాతీయ ఉత్పత్తి అనేది ఆర్థిక కార్యకలాపాల వల్ల ఉత్పన్నమయ్యే అన్ని వస్తువులు సేవలను కొలుస్తుంది, అయితే జాతీయ ఆదాయం అనేది ఆర్థిక కార్యకలాపాల ఫలితంగా వచ్చే అన్ని ఆదాయాల మొత్తం. ఈ రెండూ పర్యాయపదాలు.

కారణం (ఆర్) -
వస్తువులు మరియు సేవల ఉత్పత్తి అనేది ముడిపదార్థాలతో పాటు మూలధనం మరియు శ్రమ వినియోగం ఫలితంగా ఏర్పడుతుంది మరియు ఇది స్వయంచాలకంగా ఆదాయాన్ని ఉత్పత్తి చేస్తుంది.

1. (ఎ) మరియు (ఆర్) రెండూ నిజం మరియు (ఆర్) (ఎ)ని వివరిస్తుంది.
2. (ఎ) మరియు (ఆర్) రెండూ నిజమే, కాని (ఆర్), (ఎ) ని వివరించలేదు.
3. (ఎ) నిజం, అయితే (ఆర్) తప్పు.
4. (ఎ) తప్పు, అయితే (ఆర్) నిజం.

**82. ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటిఓ)కు గల ప్రస్తుతం ఉన్న దృశ్యాలు మరియు సమస్యలకు సంబంధించి క్రింది ప్రకటనలో ఏది /ఏవి చెల్లుబాటు అవుతాయి?**

1. బాలి ఒప్పందంలోని శాంతి నిబంధన, అభివృద్ధి చెందుతున్న దేశాలు పబ్లిక్ స్టాక్ హోల్డింగ్ పథకాల కార్యక్రమాల కోసం 10% సీలింగ్ పరిమితిని మించకూడదని పునరుద్ఘాటిస్తుంది.
2. గ్రీన్ బాక్స్ ఉత్పత్తి నిర్ణయాలతో సంబంధం లేని నిర్మాతలకు నేరుగా చెల్లింపులను ఉపయోగించడాన్ని నిషేధిస్తుంది.
3. తగ్గింపు కట్టుబాట్లు అనేది 'మద్దతు యొక్క మొత్తం కొలత పరంగా వ్యక్తీకరించబడింది. ఇందులో అన్ని ఉత్పత్తి-నిర్దిష్ట మద్దతు మరియు ఉత్పత్తియేతర నిర్దిష్ట మద్దతు ఒకే చిత్రంలో ఉంటుంది.
4. సాధారణంగా కాషాయం పెట్టె (అంబర్ బాక్స్)లో ఉంచే ఏదైనా మద్దతు బ్లూబాక్స్‌లో ఉంచబడదు, ఒకవేళ మద్దతు రైతులకు ఉత్పత్తిని పరిమితం చేయాలని ఆదేశించినప్పటికీ.

సరైన సమాధానాన్ని ఎంచుకోండి :

1. 3 మరియు 4  2. 1,2 మరియు 4
3. 3 మాత్రమే  4. 1 మరియు 2

83. కింది ధృవీకరణ (ఎ) మరియు కారణం (ఆర్)లను పరిగణించండి మరియు సరైన కోడ్‌ను ఎంచుకోండి

ధృవీకరణ (ఎ) - బొగ్గును కడగడం వల్ల ఉత్పత్తి సామర్థ్యం పెరుగుతుంది మరియు పెట్టుబడి ఖర్చులు తగ్గుతాయి. అయినప్పటికీ, భారతదేశంలో కడిగిన బొగ్గు వాడకం ఇప్పటికీ పరిమితం.

కారణం (ఆర్) - బొగ్గు వాషరీల పరిమిత స్థాపనకు విద్యుత్ ఉత్పత్తి వ్యయాన్ని పెంచడం ద్వారా బొగ్గును కడగడం వల్ల మెరిట్ ఆర్డర్ షెడ్యూలింగ్ పరంగా ప్లాంట్‌లపై ప్రతికూల ప్రభావం పడుతుందనే భావన కారణంగా చెప్పవచ్చు.

1. (ఎ) ని మరియు (ఆర్) రెండూ నిజం మరియు (ఆర్), (ఎ) ని వివరిస్తుంది.
2. (ఎ) ని మరియు (ఆర్) రెండూ నిజం మరియు (ఆర్), (ఎ) ని వివరించలేదు.
3. (ఎ) నిజం, అయితే (ఆర్) తప్పు.
4. (ఎ) తప్పు, అయితే (ఆర్) నిజం.

**84. సుస్థిర అభివృద్ధి లక్ష్యాల (యస్‌డిజిలు) కి సంబంధించి క్రింది ప్రకటనలో ఏవి చెల్లుబాటు అవుతాయి?**

1. 10వ లక్ష్యాన్ని సాధించడానికి యువకులకు సమాన వేతనం మరియు మంచి పనిని ప్రోత్సహించే ఆర్థిక వ్యవస్థ యొక్క మొత్తం సంస్కరణ అవసరం.
2. భారతదేశంలో యస్‌డిజిల పర్యవేక్షణను సులభతరం చేయడానికి నీతి ఆయోగ్ నేషనల్ ఇండికేటర్ ఫ్రేమ్‌వర్క్ (ఎన్ఐఎఫ్)ను అభివృద్ధి చేసింది.
3. మిషన్ లైఫ్ స్థిరమైన వినియోగం మరియు ఉత్పత్తి రెండింటికి మద్దతు ఇవ్వడానికి ప్రభుత్వ మరియు పారిశ్రామిక విధానాన్ని ప్రభావితం చేయడమే లక్ష్యంగా పెట్టుకుంది.
4. 4వ సుస్థిర అభివృద్ధి లక్ష్యము యస్‌డిజి4)లో పొందుపరచిన గ్లోబల్ సిటిజన్‌షిప్ భావన అనేది మెరుగైన లేబర్ మార్కెట్‌లను సులభతరం చేసే ఉద్దేశ్యంతో దేశాలలో అనువైన పౌరసత్వ హక్కులను సూచించే సూచన పదం.

సరైన సమాధానాన్ని ఎంచుకోండి :

1. అన్నీ  2. 1,2 మరియు 4
3. 3 మాత్రమే  4. 2 మరియు 4

**85. మానవ అభివృద్ధికి సంబంధించి క్రింది ప్రకటనలో ఏవి చెల్లుబాటు అవుతాయి?**

1. తలసరి స్థూల జాతీయ ఆదాయం (జిఎన్ఐ) ఒకే స్థాయిలో ఉన్న రెండు దేశాలు కానీ వివిధ మానవ అభివృద్ధి ఫలితాలతో ముగియడం అభివృద్ధి కంటే వృద్ధి యొక్క ప్రాముఖ్యతను సూచిస్తుంది.
2. అసమానతపై దేశం యొక్క స్కోర్ సర్దుబాటు చేయబడిన మానవ అభివృద్ధి సూచిక (ఐహెచ్‌డిఐ) ప్రజలలో అసమానత లేనప్పటికీ దాని మానవ అభివృద్ధి సూచిక (హెచ్‌డిఐ) వలె ఉండదు.
3. లింగ అభివృద్ధి సూచిక (జిడిఐ)లో, 1 కంటే తక్కువ విలువలు పురుషుల కంటే మహిళలకు అధిక అభివృద్ధిని సూచిస్తాయి.
4. ప్లానెటరీ ప్రెషర్స్ - అడ్జస్ట్ హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇండెక్స్ (పిహెచ్‌డిఐ) తరాల మధ్య అసమానత (ఇంటర్ జెనరేషన్ అసమానత) పై దృష్టి సారిస్తుంది, అదే విధంగా అసమానత - సర్దుబాటు చేసిన మానవ అభివృది సూచిక (ఐహెచ్‌డిఐ) తరంలోని వివిధ సమూహాల మధ్య అసమానత పై దృష్టి పెడుతుంది.
5. మానవ అభివృద్ధి నివేదిక 2021-22 ప్రకారం, ఒక కొత్త అనిశ్చిత సంక్లిష్టత ఏర్పడుతోంది, ఇందులో మూడు కొత్త ఆందోళనలు ఉన్నాయి. గ్రహాల మార్పులు, విస్తృతమైన సామాజిక పరివర్తనలు మరియు ధ్రువణ సమాజాలు.

సరైన సమాధానాన్ని ఎంచుకోండి :

1. 4 మరియు 5  2. 1,3 మరియు 5
3. 2 మరియు 3  4. 1,2 మరియు 4

**86. ఆరోగ్య పరిరక్షణ విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ జోక్యాలకు సంబంధించి క్రింది ప్రకటనలలో ఏవి చెల్లుబాటు అవుతాయి?**

1. డిస్ట్రిక్ట్ హబ్ ద్వారా స్పెషలిస్ట్ సేవలను పొందేందుకు అన్ని ఆయుష్మాన్ భారత్ హెల్త్ , వెల్నెస్ సెంటర్లలో టెలిమెడిసిన్ సౌకర్యం అందుబాటులో ఉంది.
2. కుటుంబ వైద్యుల పథకాన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో (పిహెచ్‌సి) అనుసంధానించాల్సిన అవసరం లేకుండా ఒక స్టాండ్ ఎలోన్ ప్రాజెక్టుగా అమలు చేయడానికి ప్రణాళిక చేయబడింది.
3. కుటుంబానికి సంవత్సరానికి ఆదాయ పరిమితిని రూ. 2.5 లక్షల నుండి రూ. 5 లక్షలకు పెంచడం ద్వారా డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకం పునరుద్ధరించబడినది.
4. ఆరోగ్య ఆసరా పథకం కొన్ని అర్హత షరతులతో ఆపరేషన్ అనంతరం జీవనోపాధి భత్యాన్ని అందించడానికి ఉద్దేశించబడినది.

సరైన సమాధానాన్ని ఎంచుకోండి :

1. 1. మరియు 4  2. 2,3 మరియు 4
3. 3 మరియు 4  4. 1,3 మరియు 4

**87. ఆంధ్రప్రదేశ్‌లో రవాణా మరియు మౌలిక సదుపాయాలకు సంబంధించి క్రింది ప్రకటన / ప్రకటనలలో ఏది/ఏవి చెల్లుబాటు అవుతాయి?**

1. కృష్ణానదిపై ముక్త్యాల మరియు మద్దిపాడు మధ్య ఆంధ్రప్రదేశ్‌లో మొదటి నదీ ప్రవాహ ప్రాజెక్టు ప్రతిపాదించబడినది.
2. నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ & ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ (ఎన్ఐఐఎఫ్) నుండి సేకరించిన కార్పస్ ఫండ్‌తో భోగాపురం ఇంటర్నేషనల్ గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ ప్రారంభించబడినది.
3. ఆంధ్రప్రదేశ్‌లో మౌలిక సదుపాయాల పెట్టుబడులు ఓడరేవులు మరియు పారిశ్రామిక కారిడార్ల వంటి వ్యూహాత్మక పెట్టుబడులకు సంబంధించి మాత్రమే అమలు చేయబడతాయి, కానీ సమాజ ఆస్తులకు సంబంధించి కాదు.
4. సేతు బంధన్ పథకం కింద ఆంధ్రప్రదేశ్‌లో రైల్ ఓవర్ బ్రిడ్జ్‌లు అభివృద్ధి చేయబడు తున్నాయి.

దిగువ ఇవ్వబడిన కోడ్‌లను ఉపయోగించి సరైన సమాధానాన్ని ఎంచుకోండి :

1. 1,2 మరియు 3  2. 4 మాత్రమే
3. 1 మరియు 4  4. 2 మాత్రమే

**88. ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక విధానం 2023-27కి సంబంధించి క్రింది ప్రకటనలలో ఏది/ఏవి తప్పు?**

1. రాష్ట్ర జిడిపిలో పరిశ్రమల ద్వారా కనీస సహకారం 25% సాధించడానికి
2. 2 వారాల్లో ఎండ్-టు-ఎండ్ ఫెసిలిటేషన్ అందించడానికి
3. సాధనకు సంబంధించిన పది ప్రాధాన్యతలను ఊహించడం
4. పెట్టుబడుల కోసం ప్లగ్ & ప్లే స్టేట్‌గా మారడం పై దృష్టి పెట్టడానికి
5. దరఖాస్తు అందిన తర్వాత 2 వారాల వ్యవధిలో ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్) (ఏపిఐఐసి) ద్వారా భూమి కేటాయింపును నిర్ధారించడం.

దిగువ ఇవ్వబడిన కోడ్‌లను ఉపయోగించి సరైన సమాధానాన్ని ఎంచుకోండి :

1. 2,3 మరియు 5  2. 1, 2, 3 , 5
3. 5 మాత్రమే  4. 3 మరియు 4

**89. ఆంధ్రప్రదేశ్ గ్రీన్ హైడ్రోజన్ మరియు గ్రీన్ అమ్మోనియా పాలసీ 2023 కి సంబంధించి క్రింది ప్రకటనలలో ఏవి చెల్లుబాటు అవుతాయి?**

1. రాబోయే ఐదేళ్లలో 1 ఎమ్‌పిటిఎ (సంవత్సరానికి మిలియన్ టన్నులు) సామర్థ్యం వరకు గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి లేదా 2.0 ఎమ్‌టిపిఎ సామర్థ్యం వరకు గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తిని లక్ష్యంగా చేసుకోవడం లక్ష్యం.
2. న్యూ అండ్ రెన్యువబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్ (ఎన్ఆర్ఇడిసిఎపి) (కొత్త మరియు పునరుత్పాదక ఇంధన అభివృద్ధి సంస్థ, ఎ.పి. లిమిటెడ్) ఈ పాలసీ కింద నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తుంది.
3. రాష్ట్రంలోని అన్ని ఓడరేవుల్లో ద్రవ నత్రజని నిల్వ చేయడానికి మౌలిక సదుపాయాలు ఉన్నాయి. వీటిని ఇతర దేశాలకు ఎగుమతి చేయడానికి గ్రీన్ హైడ్రోజన్ నిల్వ చేయడానికి ఉపయోగించవచ్చు.
4. థర్డ్-పార్టీ / పవర్ ఎక్స్ఛేంజ్ నుండి పునరుత్పాదక శక్తి మరియు/ లేదా బయోమాస్‌ని ఉపయోగించడం ద్వారా గ్రీన్ హైడ్రోజన్ / గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తిని పాలసీ నిషేధిస్తుంది.

దిగువ ఇవ్వబడిన కోడ్‌లను ఉపయోగించి సరైన సమాధానాన్ని ఎంచుకోండి :

1. 2 మరియు 3  2. 1 మరియు 4
3. 1,2 మరియు 3  4. 3 మరియు 4

**90. ఆంధ్రప్రదేశ్ యొక్క సామాజిక - ఆర్థిక స్థితికి సంబంధించి క్రింది ప్రకటన / ప్రకటనలలో ఏది/ఏవి చెల్లుబాటు అవుతాయి?**

1. ఎగుమతి ప్రోత్సాహకాల కోసం ఐకార్ - అరటి జాతీయ పరిశోధన కేంద్రం (ఎన్ఆర్‌సిబి), యొక్క ఉత్తమ రాష్ట్ర అవార్డును ఆంధ్రప్రదేశ్ గెలుచుకుంది.
2. సేవారంగం లోని కొన్ని ఉప రంగాల్లో పదే పదే తక్కువ రాబడుల కారణంగా ఆంధ్రప్రదేశ్ జిఎస్‌డిపి వృద్ధి రేటు ఇటీవలి కాలంలో క్షీణతను నమోదు చేస్తోంది.
3. 2023-24 ఫైనాన్షియల్ ఇయర్ కోసం ఆంధ్రప్రదేశ్ జిఎస్‌డిపి శాతం పరంగా రెవిన్యూ లోటు బడ్జెట్ ద్రవ్య లోటు కంటే ఎక్కువగా ఉంది.
4. భూకమతాలను రీసర్వే చేస్తున్నపుడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉపయోగించే సాంకేతికతను నిరంతరంగా పనిచేసే రిఫరెన్స్ స్టేషన్‌లు సాంకేతికతగా సూచిస్తారు.

దిగువ ఇవ్వబడిన కోడ్‌లను ఉపయోగించి సరైన సమాధానాన్ని ఎంచుకోండి :

1. 1 మరియు 4  2. 2 మరియు 3
3. 2,3 మరియు 4  4. 2 మాత్రమే

**జవాబులు :**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 61)1 | 62)4 | 63)2 | 64)2 | 65)1 | 66)1 |
| 67)2 | 68)3 | 69)3 | 70)1 | 71)3 | 72)1 |
| 73)1 | 74)1 | 75)1 | 76)3 | 77)2 | 78)2 |
| 79)1 | 80)3 | 81)1 | 82)3 | 83)1 | 84)3 |
| 85)1 | 86)4 | 87)3 | 88)2 | 89)1 | 90)1 |


పార్టీలో చేరిన గఫార్

# మైనార్టీలపై వైకాపా దుష్ప్రచారాలను
# తిప్పికొట్టాలి

– కూటమి ప్రభుత్వంలో ముస్లిం మైనార్టీలకు అండగా నిలుస్తాం

– టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్


పార్టీలో చేరిన కడప ముస్లిం నేత

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** సార్వత్రిక ఎన్నికల్లో ముస్లిం మైనార్టీలపై వైకాపా చేపట్టిన దుష్ప్రచారాలను తిప్పి కొట్టాలని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వంలో ముస్లిం మైనార్టీలకు అండగా నిలుస్తామన్నారు. యువగళం ఎన్నికల సమరభేరిలో భాగంగా ఆయన నంద్యాలకు వచ్చారు. గురువారం రాత్రి ప్రొద్దు పోయిన తర్వాత నంద్యాలకు వచ్చిన ఆయన ఎస్ఎన్ పంక్షన్ హాల్‌లో బస చేశారు. శుక్రవారం ఉదయం నారా లోకేష్ సమక్షంలో పలువురు టీడీపీలో చేరారు. టీడీపీ సీనియర్ నేత మాజీ మంత్రి ఫరూక్ ఆధ్వర్యంలో ఎన్ఎండి ఫిరోజ్ ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీకి చెందిన అబ్బాస్, టింబర్ గఫార్, మాజీ కౌన్సిలర్ ముర్తుజావలి, ద్వారం వీరారెడ్డిలు


పార్టీలో చేరిన ఎన్ఎండి జహీర్

తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరందరికి కండువా కప్పి యువనేత పార్టీలోకి ఆహ్వానించారు. లోకేష్ మాట్లాడుతూ మైనార్టీలకు తెలుగుదేశం పార్టీ అండగా నిలిచిందన్నారు. రంజాన్ తోఫాతోపాటు దుల్హాన్ పథకాలను అందించిందన్నారు. మసీదు మరమ్మత్తులకు నిధులు, షాదిఖానాలకు హజ్ యాత్రకు వెళ్ళె వారికి సబ్సీడి అందించిన విషయం గుర్తు చేశారు. ప్రజా ప్రభుత్వం ఏర్పాటుకు ప్రతి ఒక్కరు కలసి రావాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో ముస్లింలకు అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. పార్టీలో చేరిన వారు తెదేపా విజయానికి కృషి చేయాలని కోరారు.

# దివ్యాంగులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నాం

– టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** యువగళం పాదయాత్రలో నంద్యాలకు వచ్చినప్పుడు తనను కలసిన దివ్యాంగులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నానని యువనేత నారా లోకేష్ అన్నారు. నంద్యాలకు వచ్చిన నారా లోకేష్‌కు దివ్యాంగులు ధన్యవాదాలు తెలిపారు. ఎస్ఎన్ పంక్షన్ హాల్ వద్ద నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులు డా. రవికృష్ణ, అధ్యక్షులు సుబ్బారెడ్డిల ఆధ్వర్యంలో దివ్యాంగులు లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. పెన్షన్ రూ. 3 వేల నుంచి రూ. 6 వేలకు పెంచుతూ మేనిఫెస్టోలో పెట్టడంపై ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మస్తాన్‌వలి, మధు, కార్యవర్గ సభ్యులు తదితరులు ఉన్నారు.


నారా లోకేష్‌కు వినతి పత్రం అందజేస్తున్న దివ్యాంగులు

# ఎమ్మిగనూరు టిడిపికి షాక్



- ★ భాజాపా , జన సైనికులు వైకాపాలో చేరికలు
- ★ కూటమి కట్టని నేతలు
- ★ సాదరంగా స్వాగతం పలికిన బుట్టా
- ★ జగనన్న పాలనపై నమ్మకంతోనే ముందుకు వచ్చాం

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** ఎమ్మిగనూరు టిడిపిలో ఎమిజరుగుతుంది.. రాష్ట్రంలో టిడిపి . జనసేన, బాజాపా జతకట్టుకుని ఎలాగైనా వైకాపా అభ్యర్థులను ఓడించి రాష్ట్రంలో అధికారం చేపట్టాని చంద్రబాబు చూస్తుంటే అందుకు బిన్నంగా ఎమ్మిగనూరు తెదేపా రాజకీయాలు చోటు చేసుకుంటున్నాయి.. బాజాపా, జనసైనికులు వైకాపాలో చేరి బెఉట్టా రేణుక గెలుపుకు మద్దతుగా నిలుస్తామంటున్నాయి.. న్ని గోనెగండ్ల మండలం నుండి బాజాపా, జనసేన నేతలు వైకాపాలో చేరిపోగా , నేడు నందవరం , ఎమ్మిగనూరు మండలాల్లో ఉన్న వారుకూడా బుట్టాకు మద్దతుగా నిలిచారు.. ఇందుకు గల ప్రధాన కారణాలు మాత్రం భాజాపా, జనసేన ముఖ్యనేతలను కలుపుకోకుండా పోవడమే అని తెలుస్తుంది.. మురారి రెడ్డి ఎలాగైనా పోటీ ఉండాలని నామినేషన్ వేశారు..ఇండిపెండెంటుగా ఎందుకనే విరమించుకున్నారు. అయినా కూడా కూటమి అభ్యర్థికి తన మద్దతు ఉండదనే సాంకేతాలు అందిస్తూ తన అనుచరులను వైకాపా గూటికి మద్దతుగా నిలుపుతున్నారు. దీంతో బుట్టా చెంతకు రెండురోజుల్లో 2800 మంది చే రి పార్టీ కండువాలు వేసుకున్నారు. జనసైనికులు రేఖాగౌడు అనుచరులను పట్టించుకున్న పాపాన పోలేదు కావున జనసేన నేతలు కూడా చాపకింద నీరులా వైకాపాకు వెళ్లుతున్నారు.. శుక్రవారం ఒక్కటే నాగులదిన్నె భాజాపా మండల కార్యదర్శి బీమన్న సమక్షంలో 300 మంది జనసైనికులు కూడా పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కడివెళ్ల మాజీ సర్పంచ్ కృష్ణ ఆధ్వర్యంలో తలారి గోపాల్, కేశన్న లతో పాటు 100 మంది బాజాపా నుండి వైకాపాలో చేరారు.. మల్కాపురంలో బిఆర్ బసిరెడ్డి ఆద్వర్యంలో బాజాపా నుండి వీరస్వామితో పాటు 30 మంది వైకాపాలో చేరారు. ఇలా టిడిపి, భాజాపా, జనసేన ను వీడి చాలా మంది వైకాపాలో చేరుతున్నారు. జగనన్న సంక్షేమం అందాలన్నదే వారిసంకల్పం అన్నారు. దీంతో టిడిపి కూటమి ఎక్కడ ఉంది .. ముఖ్యనేతలు దూరం పెట్టుకుని బివి రాజకీయాలు ఎలా చేస్తున్నారు.. ఎలా నెగ్గగలను అనుకుంటున్నారనేది రాజకీయ విశ్లేషకులకు ఎదురు అవుతున్న ప్రశ్న..



చంద్రబాబు మేనిఫెస్టోతో

# ఇక జగన్ సర్దుకోవాల్సిందే...

జలదుర్గం ఉపాధి పనుల్లో కోటి నిధులు మింగేసారని స్వయంగా వైకాపా నాయకులే చెప్పిన మాట వాస్తవం కాదా

అధికారంలోకి వచ్చాక నియోజకవర్గాన్ని కర్నూలులో కలుపుతాం

జలదుర్గం గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేస్తాం

కోట్ల, కేఈ


ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కోట్ల, కేఈ, టిడిపి నాయకులు

**ప్యాపిలి, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల పరిధిలోని గోపాల్‌నగరం, జలదుర్గం గ్రామాల్లో శుక్రవారం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి, మాజీ మంత్రి కేఈ.ప్రభాకర్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారిని జలదుర్గంలో ఆర్‌ఈ బ్రదర్స్ ఆర్‌ఈ.రాఘవేంద్ర, ఆర్‌ఈ.నాగరాజు, రమణగౌడ్, తిరుపాల్‌నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కోట్ల, కేఈలు మాట్లాడుతూ కేఈ.కృష్ణమూర్తి హయంలో వచ్చిన మెజార్టీని తిరిగి జలదుర్గం గ్రామంలో టిడిపికి తీసుకురావాలన్నారు. జలదుర్గం చెరువును ఆధునీకరించి రైతుల కళ్లలో ఆనందం నింపుతామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.నాగేశ్వరరావుయాదవ్, టిడిపి సీనియర్ నాయకులు లక్కసాగరం లక్ష్మిరెడ్డి, యువనేతలు కోట్ల రాఘవేంద్రారెడ్డి, కేఈ.రుద్ర, మహిళా నాయకురాలు అరుణకుమారి, మాజీ ఎంపిపి తొప్పెల శ్రీనివాసులు, కేడిసిసి డైరెక్టర్ సీమ సుధాకర్‌రెడ్డి, టిడిపి మండల అధ్యక్షుడు గండికోట రామసుబ్బయ్య, చంద్రపల్లి ఆచారి, అలేబాద్ పరమేష్, మల్లికార్జున, జలదుర్గం విష్ణు, శ్రీకాంత్‌నాయుడు, శివ, సలాం, బావిపల్లి లింగన్న, రాంపురం నాగేశ్వరరావు, మామిళ్ళపల్లి మోహన్, జక్కసానికుంట్ల జయరాముడు, బోయిన్‌చెరువుపల్లి కృష్ణయ్య, రాచర్ల రజనీయదవ్, గోపాలనగరం రామిరెడ్డి, పురుషోత్తం, రవి, బీజేపి నాయకులు, దామోదర్‌నాయుడు, కెసి.మద్దిలేటి, ఘణమద్దయ్య, రాచర్ల శ్రీరాములు, సందీప్, మధుశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# తండ్రి కోసం తనయుడు ఎన్నికల ప్రచారం


ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కాటసాని శివనరసింహారెడ్డి

**కల్లూరు, మేజర్‌న్యూస్:** తండ్రి గెలుపు కోసం తనయుడు ఎన్నికల ప్రచారం నిర్వహించాడు. పాణ్యం నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కాటసాని రాంభూపాల్‌రెడ్డిని ఎన్నికల్లో గెలిపించాలని కోరుతూ ఆయన కుమారుడు యువనేత కాటసాని శివనరసింహారెడ్డి శుక్రవారం కల్లూరు మండల పరిధిలోని గోకులపాడు గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. జగనన్నను మళ్లీ సీఎం చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.